ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్ కార్యకలాపాలు

**ANDHRA PRADESH**
**LEGISLATIVE COUNCIL DEBATES**

అధికార నివేదిక

# OFFICIAL REPORT

సోమవారం, ఫిబ్రవరి 21, 2011

పధ్నాల్గవ సమావేశము, సంపుటము I, నంబరు. 2

వికృతి నామ సం. మాఘ బ. 3-4

**MONDAY, THE 21ST FEBRUARY, 2011**

**FOURTEENTH SESSION, VOLUME I, NO. 2**

**2 PHALGUN, 1932 S.E.**

* * * * *

శాసన పరిషత్తు సచివాలయము,
పబ్లిక్ గార్డెన్స్,
హైదరాబాద్ - 500 004.

**LEGISLATURE SECRETARIAT,**
**PUBLIC GARDENS,**
**HYDERABAD - 500 004.**

# ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| **ఛైర్మన్** | ః | డా. ఎ. చక్రపాణి |
| **డెప్యూటీ  ఛైర్మన్** | ః | శ్రీ మహ మ్మద్ జానీ |
| **ఉపాధ్యక్షుల పేర్ల పట్టిక** | ః | శ్రీ గిడుగు రుద్రరాజు |
| | | శ్రీ ఎస్. జగదీశ్వర్ రెడ్డి |
| | | శ్రీ టి.జి.వి. కృష్ణారెడ్డి |
| | | శ్రీ చుక్కా రామయ్య |
| **కార్యదర్శి** | ః | డా. ఎస్.  రాజ సదారామ్ |
| **అదనపు కార్యదర్శి** | | శ్రీ ఎం.వి.వి. సత్యానందం |
| **ఉప కార్యదర్శులు** | ః | శ్రీ డి. నర్శింహులు |
| | | శ్రీ కె. సుభాష్ చంద్రబోస్ |
| | | శ్రీమతి వి. గిరిజాసుందరి |
| | | శ్రీ కె. సత్యనారాయణరావు |
| **ప్రత్యేక అధికారి** | : | శ్రీ ఎ. రామిరెడ్డి |
| **సహాయ కార్యదర్శులు** | ః | శ్రీ మహమ్మద్ జహీరుద్దీన్ |
| | | శ్రీ జి. వెంకట కృష్ణ |
| | | శ్రీ పి. బాలకృష్ణమాచార్యులు |
| | | శ్రీమతి వై. వెంకట రమణమ్మ |
| | | శ్రీమతి బి. నరసమ్మ |
| | | శ్రీమతి టి. సుశీల |
| | | శ్రీ ఎం.వి.యస్. బాపిరాజు |
| | | శ్రీ జె. రామలింగేశ్వర  రావు |
| | | శ్రీ ఎల్. తిరుమల రావు |
| | | శ్రీ కలవచెర్ల వెంకటేశ్వర రావు |
| | | శ్రీ ఎమ్. విజయరాజు |
| | | శ్రీ హెచ్.ఎ. షఫీ |
| | | శ్రీ వి. రమేష్ కుమార్ |
| **చీఫ్ మార్షల్** | ః | శ్రీ సిహెచ్.వి. చెట్టి |
| **చీఫ్ రిపోర్టర్** | ః | శ్రీమతి పోరంకి  శివదీక్ష |

* * * * *

# ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు కార్యకలాపములు

## అధికార నివేదిక

## సోమవారం, ఫిబ్రవరి 21, 2011

### విషయ సూచిక

1. సభా కార్యక్రమం :

విషయం : వాయిదా తీర్మానాల అనుమతి గురించి.

2. నక్షత్రపు గుర్తు గల ప్రశ్నలు – వాగ్రూప సమాధానాలు.

3. సభా సమక్షంలో ఉంచిన పత్రాలు

4. అర్జీల సమర్పణ.

5. లఘు చర్చ.

విషయం : గవర్నరుగారికి ధన్యవాదాలు తెలిపే తీర్మానం గురించి.

* * * * *

**ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు**

**2011, ఫిబ్రవరి 21వ తేది, సోమవారం**

**పధ్నాల్గవ సమావేశపు రెండవ రోజు**

**(సభ ఉదయం 10.00 గంటలకు 'వందేమాతరం' గీతాలాపనతో ప్రారంభమైనది. గౌరవ ఛైర్మన్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)**

* * * * *

MR. CHAIRMAN: Now, Question Hour.

The first adjournment motion notice given by Sri Cherupally Seetha Ramulu Garu regarding construction of Pucca houses to the poor people who are residing since 30 years in Singareni colony of Saidabad Mandal, Greater Hyderabad is disallowed.

శ్రీ చేరుపల్లి సీతారాములు ( నల్గొండ ) : అధ్యక్షా, నేను ఒక వాయిదా తీర్మానాన్ని ఇచ్చాను. గ్రేటర్ హైదరాబాదు లోని సైదాబాద్ మండలంలోని సింగరేణి కాలనీలో 30 సంవత్సరాల నుండి పేదవాళ్లు గుడిసెలు వేసుకొని నివసిస్తున్నారు. ఈ నెల 14 వ తేదీన, తెల్లవారు జామున వందల మంది పోలీసులను పెట్టి బుల్డోజర్లతో, దౌర్జన్యకరంగా కూల్చి వేశారు. కూల్చివేసే సందర్భంలో..

మిస్టర్ ఛైర్మన్ : 14 వ తేదీన సంఘటన జరిగితే, 21 వ తేదీన వాయిదా తీర్మానాన్ని ఇచ్చారు. Anyway, you come under Rule 311 Seetha Ramulu Garu.

శ్రీ చేరుపల్లి సీతారాములు : అధ్యక్షా, 2005 వ సంవత్సరంలో కూడా ఇదే విధంగా గుడిసెలన్నీ కూల్చి వేసి, పోలీసులు జరిపిన లాఠీ ఛార్జీ సందర్భంగా ఇద్దరు పిల్లలు, ఒక గర్భిణీ కూడా చనిపోవడం జరిగింది. ఆ సందర్భంగా కీర్తిశేషులు డా. రాజశేఖర్ రెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు వాళ్లందరికి పట్టాలు ఇచ్చి, ఇళ్లు కట్టిస్తామని చెప్పి 2000 మందికి ఇళ్లు కట్టించారు.

MR. CHAIRMAN: I am not allowing. Now one thing Seetha Ramulu Garu, you come under Rule 311.

శ్రీ చేరుపల్లి సీతారాములు : అధ్యక్షా, వందల మంది ఇళ్లకు సంబంధించిన సమస్య. 14 వ తేదీన గుడిసెలను కూల్చి వేశారు.

మిస్టర్ ఛైర్మన్ : సంఘటన జరిగింది 14 వ తేదీన జరిగితే, వాయిదా తీర్మానాన్ని 21 వ తేదీన ఇస్తున్నారు.

(సభలో నవ్వులు)

శ్రీ చేరుపల్లి సీతారాములు : అధ్యక్షా, ఇది మరీ అన్యాయం. దీనికి సంవత్సరాల చరిత్ర ఉంది.

MR. CHAIRMAN: I am not allowing.

శ్రీ చేరుపల్లి సీతారాములు : అధ్యక్షా, రాజశేఖర్ రెడ్డి గారు ఇళ్లు కట్టిస్తే, ఈ ప్రభుత్వం గుడిసెలను పీకేస్తునంది. ఇది మరి అన్యాయంగా ఉంది.

మిస్టర్ ఛైర్మన్ : సీతారాములు గారూ, ఒన్ సైడ్‌గా ఉంటుంది కాబట్టి, మీరు కాల్ అటెన్షన్ ఇస్తే, ప్రభుత్వం సమాధానం ఇస్తుంది. సంబంధిత మంత్రి గారు సమాధానం ఇస్తారు. అంతకన్నా ఏమీ లేదు. I know your anxiety.

శ్రీ చేరుపల్లి సీతారాములు : అధ్యక్షా, దాదాపు 2000 మంది బాధ పడుతున్నారు.

శ్రీ బొమ్మిడి నారాణరావు : అధ్యక్షా,

మిస్టర్ ఛైర్మన్ : కాగితం లేదు, ఏమీ లేకుండా మాట్లాడడానికి నిలబడ్డారు.

శ్రీ బొమ్మిడి నారాణరావు (పశ్చిమగోదావరి): అధ్యక్షా, ఈరోజు మాతృ భాషా దినోత్సవం. మాత భాషా దినోత్సవం రోజైనా సరే, మనందరం తెలుగులో మాట్లాడే విధానాన్ని ప్రవేశపెట్టాలని కోరుతున్నాను.

మిస్టర్ ఛైర్మన్ : నారాయణరావు గారూ, నేను బరంపురంలో జరిగిన తెలుగు మహాసభలకు వెళ్లి వచ్చాను. చివరి రోజున తెలుగులో బాగా మాట్లాడారు, అందరూ ఆహ్లాదకరంగా అందరూ స్వాగతం చెప్పారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి హృదయపూర్వకమైన అంజలి ఘటించి, ఆహ్లాదాన్ని వ్యక్తం చేయడం జరిగింది. ఇటువంటి తెలుగు మహా సభలు మరల, మరల జరుపుకోవాలని ఆకాంక్షను వ్యక్తం చేసారు. జరుపుకుందాం.

శ్రీ బొమ్మిడి నారాణరావు : అధ్యక్షా, ఈ రోజైనా సభలో అందరూ తెలుగులో మాట్లాడాలి.

జూపూడి ప్రభాకరరావు : అధ్యక్షా..
(ఆ సందర్భంలో'' డా. వై.యస్. రాజశేఖర రెడ్డి గారి ఆశయాలకు ఈ ప్రభుత్వం తూట్లు పొడుస్తుంది ' అనే బ్యానర్‌ను ప్రదర్శించసాగారు.

MR. CHAIRMAN: Jupudi Garu, I do not allow any posters. You are coming from the ruling bench that too and don't create any precedence.

శ్రీ జూపూడి ప్రభాకరరావు ( హైదరాబాద్ ) : అధ్యక్షా, స్కాలర్ షిప్‌ల విషయం బర్నింగ్ ఇష్యూ.

MR. CHAIRMAN: On Scholarships, you are going on discussion today. You are coming late, the House Session started on 18th February, 2011. సమావేశాలు 18 వ తేదీన ప్రారంభమైతే మీరు ఈ రోజున వచ్చారు. Adjournment Motion coming after 3 days.

శ్రీ జూపూడి ప్రభాకరరావు : అధ్యక్షా, నిన్న, మొన్న సెలవులు కదా.

MR.CHAIRMAN: Anyway, I allow. Discussion will go on today, the Minister is here to answer.

శ్రీ జూపూడి ప్రభాకరరావు( నామినేటెడ్ ) : అధ్యక్షా, రెండవ అంశం, ఎస్సీ, ఎస్టీలకు స్కాలర్‌షిప్‌ల కోసం కేంద్రప్రభుత్వం రూ.650కోట్లు మంజూరు చేస్తే, దానిని లబ్ధిదారులకు చెల్లించకుండా, ఫీజు రీ-ఇంబర్స్‌మెంట్ క్రింద ముడిపెట్టడం వల్ల వరలక్ష్మి అనే పాప చనిపోవడానికి ఈ ప్రభుత్వం కారణమైందని వార్తా పత్రికలలో, ప్రింట్ మీడియాలో వార్తలు వచ్చాయి. దీనిపై సంబంధిత మంత్రి గారి నుండి సమాధానం ఇప్పించాలని కోరుతున్నాను. రెండవది, విద్యార్థుల క్షేమం కోసం మాజీ పార్లమెంట్ సభ్యుడు, రాజశేఖర రెడ్డి గారి కుమారుడు శ్రీ వై.యస్. జగన్మోహన్ రెడ్డి గారు ఫీజు రీ-ఇంబర్స్‌మెంట్ విషయమై చేస్తున్న దీక్షను విరమింపచేసేందుకై ప్రభుత్వం వెంటనే స్పందించి అక్కడకు వెళ్లి సంప్రదింపులు జరపవలసిందిగా మీ ద్వారా కోరుతున్నాను.

MR. CHAIRMAN: Anyhow, We are taking up this subject. I am not allowing this Adjournment Motion. మొదటి రోజునే ఈ సబ్జక్టుపై ఎల్.ఓ.పీ గారు రెయిజ్ చేశారు. I am coming after question hour, your name will go on record.

(సభలో నవ్వులు)

ఉ. 10.10 **<u>చెక్ పోస్టులను పటిష్టపరచుట</u>**

ప్రశ్న నెం .( 5015 )16

శ్రీ జూపూడి ప్రభాకర రావు,

గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) చెక్ పోస్టులు అవినీతి, లంచాలు వసూలు కేంద్రాలుగా మారాయన్న విషయం వాస్తవమేనా;

ఆ) ప్రతి సంవత్సరం రూ. 1000 కోట్ల రూపాయల విలువ గల రాష్ట్ర సంపద చట్ట విరుద్ధంగా ఇతర రాష్ట్రాలకు రవాణా అవుతున్నదన్న విషయం కూడా వాస్తవమేనా;

ఇ) అయితే, చెక్ పోస్టులన్నిటిని వికేంద్రీకరించి అవినీతి, అవకతవకలను నివారించడానికి ప్రత్యేక శ్రద్ధను చూపాలని ప్రభుత్వం యోచిస్తున్నదా ?

గౌరవనీయులైన రోడ్లు, భవనాల శాఖామాత్యులుః (శ్రీ ధర్మాన ప్రసాదరావు)
(గౌరవనీయులైన ముఖ్యమంత్రి గారి తరఫున)

అ) లేదండీ.

ఆ) లేదండీ.

ఇ) అవునండీ.

శ్రీ జూపూడి ప్రభాకరరావు : అధ్యక్షా, బోర్డర్స్‌లో ఉన్న చెక్‌పోస్టులు, స్మగ్లింగ్ గూడ్స్ మరియు ప్రధానమైనటువంటి అటవీ సహజ సంపద తరలిపోతుంటే అధికారుల లంచాలు తీసుకొని చూసీ చూడనట్లు వదిలివేస్తున్నారు. ఈ విషయాన్నే నేను మంత్రిగారిని అడిగినప్పుడు లేదని సమాధానమిచ్చారు. కానీ ఇది వాస్తవంగా అక్కడ జరుగుతున్నది. దీనిపై సరైన వివరణ ఇవ్వవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ధర్మాన ప్రసాదరావు (శ్రీకాకుళం) : అధ్యక్షా, గౌరవ సభ్యులు అవినీతి చెక్‌పోస్టులని, అవినీతి వసూలు కేంద్రాలుగా మారాయన్న విషయం వాస్తవమేనా అంటే లేదని చెప్పాను. అవినీతి ఈ రాష్ట్రంలోనూ, దేశంలోనూ, ప్రపంచంలోనూ లేదని చెప్పినా ఇప్పుడు నమ్మే పరిస్థితి లేదు. ప్రతి విషయంలోనూ అవినీతి యొక్క స్థాయి ఏమిటి? దానిని నిరోధించడానికి ఏ మేరకు చర్యలు తీసుకోవాలనే ప్రత్యేక అంశంపై సమాధానం చెబుతాము తప్ప, అవినీతిని నిరోధించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పరిధిలో ఉన్నాయి. దీనికి సంబంధించి ఏసిబి ఫ్రీక్వెంట్‌గా చెకింగ్ నిర్వహించి రెయిడ్స్ చేయడం జరుగుతోంది. ఈ సంవత్సరం కూడా అటువంటి రెయిడ్స్ నిర్వహించి దాదాపు 11మందిపై కేసులు పెట్టడం జరిగింది. అందులో విజిలెన్స్ డిపార్ట్‌మెంట్ కూడా సర్‌ప్రైజ్ చెకింగ్స్ నిర్వహిస్తున్నది. అయినప్పటికీ ఇంకా ఒకటో, రెండో ఉండి లూప్ హోల్స్ ఉండి ఉంటాయి, దానిని అంగీకరిస్తున్నాము. అందుకే ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం మోడ్రన్ చెక్‌పోస్టులను పెట్టాలని యోచిస్తున్నది. ఇతర రాష్ట్రాలలో ముఖ్యంగా మహారాష్ట్రలో ఇటువంటి ప్రయత్నం జరుగుతోంది. మన రాష్ట్రంలో కూడా ఇంటిగ్రేటెడ్ మోడ్రన్ చెక్‌పోస్టులను పెట్టాలనే నిర్ణయం తీసుకోవడం జరిగింది. మొట్టమొదటగా ఒకటి, రెండు ప్రాంతాలను గుర్తించి 5వ నంబరు నేషనల్ హైవేలో శ్రీకాకుళం వద్ద, అలాగే నెల్లూరు దగ్గరలో బోర్డర్ చెక్‌పోస్టులను పెట్టడానికి ఏర్పాట్లు జరుగుతున్నాయి. అందుకు సంబంధించి లాండ్ అక్విజిషన్ జరిగింది. మిగతా ఏర్పాట్లు కూడా జరుగుతున్నాయి. సభ్యులు అటవీ ఉత్పత్తులు తరలిపోతున్న విషయం అడిగారు, అయితే, ఇంటిగ్రేటెడ్ చెక్‌పోస్టులు 7 శాఖలకు సంబంధించి ఉన్నాయి, కాబట్టి గౌరవ సభ్యులు అడిగిన విషయాన్ని నేను సంబంధిత శాఖకు రిఫర్ చేసి, వారు ఏమి చర్యలు తీసుకున్నారో సభ్యులకు ఇన్‌ఫామ్ చేయమని చెప్పడం జరుగుతుందని మనవి చేస్తున్నాను.

మిస్టర్ ఛైర్మన్ : ప్రభాకర్ గారు, మీరు ఇష్యూని జనరలైజ్ చేశారు. స్పెసిఫిక్‌గా అడిగి ఉంటే బాగుంటుంది.

శ్రీ జూపూడి ప్రభాకర రావు : సార్, అటవీ సంపద, ఉత్పత్తుల విషయాన్ని ఉదాహరణగా చెప్పాను, బియ్యము, బెల్లం, పంచదార వంటి నిత్యావసర వస్తువులు బోర్డర్‌నుండి వెళ్లిపోతున్నాయి. రెండవ విషయం నేను చెప్పదల్చుకుందేమంటే – చెక్‌పోస్టులవద్ద ఉన్నటువంటి ఎస్సీ, ఎస్టీ క్లర్క్‌లమీద, ఇతర కింద తరగతి ఉద్యోగస్థుల మీద కావాలని వాళ్ల వద్ద ఉన్న రూ. 30లు డెస్క్‌లో వంద రూపాయలు చూసి దీనికి లెక్క చెప్పండి అంటున్నారు. ఇటువంటివి అనేటువంటి కేసులు ఉన్నాయి. వేల కోట్ల రూపాయలు తరలిపోతున్నా ఆపలేకపోగా ఏసిబి కేసుల పేరుతో దళితులపై, బిసిలపై అక్రమంగా కేసులు పెడుతున్నారు. ఇవన్నీ ప్రాక్టికల్ కేసులు. గతంలో డా. వై.యస్. రాజశేఖర రెడ్డి గారు ఉన్నప్పుడు కూడా దాదాపు ముప్పై ఏసిబి కేసులకు మళ్లీ reinstatement ఇవ్వడం జరిగింది. కావలంటే రికార్డ్ తెప్పించగలిగితే 30% of the ACB cases are SCs, BCs and STs. వీటిల్లో ప్రధానమైనటువంటివి అక్రమంగా తరలిపోతున్న వాటిని ఆపడంలో విఫలమవడం ఒకటి, రెండవది ఏసిబి వారు నెలాఖరుకు కేసులు బుక్ చెయ్యాలి కాబట్టి ఇటువంటి వారి మీద కేసులు బనాయిస్తున్నారు. ఇందువల్ల వారి కుటుంబాలు అన్యాయమవుతున్నాయి. Only for example, I have coated.

శ్రీ ధర్మాన ప్రసాద రావు : ఇంటిగ్రేటెడ్ చెక్‌పోస్టులకు సంబంధించి వాణిజ్య పన్నుల శాఖ, రవాణా శాఖ, మద్యపాన నిషేధం మరియు ఆబ్కారీ శాఖ, పౌర సరఫరాల శాఖ భూగర్భ వనరుల శాఖ, మార్కెటింగ్ శాఖ, అటవీ శాఖ వంటి 7 శాఖలు వారి వారి సిబ్బంది చెక్ చేసే సాంప్రదాయం జరుగుతోంది. ఏసిబి కేసులు ఎన్ని పెట్టారు అనే దానికి సంబంధించిన సమాచారం ప్రస్తుతం మా వద్ద లేదు. ప్రత్యేకంగా ఇండివిడ్యువల్‌గా అడిగితే మేము సమాచారం తెప్పించగలము. కాబట్టి సభ్యులు స్పెసిఫిక్‌గా అడిగినట్లయితే మేము దర్యాప్తు చేయించి చెప్పగలము. విజిలెన్స్, ఏసిబి లాంటి వాటిని అన్ని స్థాయిలలో మరొకసారి వెరిఫై చేయించే అవకాశముంటుంది. ప్రస్తుతం సభ్యులడిగిన వాటిని దృష్టిలో పెట్టుకుంటామని మనవి చేస్తున్నాను.

## నేత కార్మికుల రుణమాఫీ

ప్రశ్న నెం .( 5212)11

సర్వశ్రీ/శ్రీమతి పాగాకు యాదగిరి,
మల్లుల లక్ష్మీనారాయణ,
నన్నపనేని రాజకుమారి,

అ) గత 6 సంవత్సరాలలో అనేకమంది చేనేత కార్మికులు ఆత్మహత్యలు చేసుకున్న విషయం వాస్తవమేనా?

ఆ) రుణాల మాఫీ కోసం కేటాయించిన నిధులను విడుదల చేసి, రుణాలను మాఫీచేయడం జరిగిందా?

ఇ) రాజీవ్ విద్యా మిషన్ స్కూల్ డ్రెస్ కార్యక్రమాన్ని ఆప్కోకు అప్పగించడం జరిగిందా?

ఈ) చేనేత కార్మికులకు ప్రోత్సహించి, వారికి జీవనోపాధి కల్పించడం కోసం తీసుకున్న చర్యలేమిటి?

**గౌరవనీయులైన చేనేత, జౌళి శాఖ మంత్రి : (శ్రీ పి. శంకర రావు ) (సికింద్రాబాద్ )**

అ) గత ఆరు సంవత్సరాలలో రాష్ట్రంలో 441 మంది చేనేత కార్మికులు ఆత్మహత్యలు చేసుకున్నారు. ఇది చాలా బాధాకరమైన సంఘటన.

ఆ) అవునండీ. రూ. 109.77 కోట్ల మొత్తాన్ని విడుదల చేస్తూ ప్రభుత్వం ఉత్తరువులు జారీ చేసింది. సహకార కేంద్రబ్యాంకులు, వాణిజ్య బ్యాంకులకు పంపిణీ చేయడం కోసం ఈ నిధులను డ్రా చేయడమవుతున్నది.

ఇ) అవునండీ.

ఈ) ప్రభుత్వం, (అ) చేనేత కార్మికుల గ్రూపులు, క్లస్టర్లకు, చేతి వృత్తుల పరపతి కార్డుదారులకు బ్యాంకుల నుండి నిర్వహణ మూలధనాన్ని పావలా వడ్డీ పథకాన్ని సమకూర్చడం ; ప్రాథమిక చేనేత కార్మికుల సహకార సంఘాలకు జాతీయ సహకార అభివృద్ధి సంస్థ (ఎన్‌సిడిసి) నుండి మార్జిన్ సైకం సహాయాన్ని

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకార బ్యాంకు లిమిటెడ్ (ఆప్కాబ్) ద్వారా నగదు పరపతి ఋణాలను కల్పించడం, (ఆ) మిల్లు గేట్ ధర పథకం, నూలు సబ్సిడీ పథకం ద్వారా తక్కువ రేట్లకు నూలును సమకూర్చడం (ఇ) ప్రదర్శనల ద్వారా వ్యక్తిగత చేనేత కార్మికుల, ఆప్కోవంటి అపెక్స్ సొసైటీ ద్వారా ప్రాథమిక చేనేత కార్మికుల సహకార సంఘాల చేనేత ఉత్పత్తులను మార్కెటింగు చేయడంలో సహాయపడడం వంటి ముఖ్యమైన పథకాలను అమలు చేస్తున్నది.

2005వ సంవత్సరంలో 75 మంది, 2006లో 112, 2007లో 77, 2008లో 83, 2009లో 45, 2010లో 46 మంది చనిపోయారు. చేనేత రైతుల ఆత్మహత్యలు 1999లో మొదలయ్యాయి. అప్పటి ప్రభుత్వం చర్యలు తీసుకోకున్నా, ముఖ్యమంత్రి శ్రీ ఎన్. కిరణ్ కుమార్ రెడ్డి గారు తీసుకున్న చర్యల గురించి చెబుతాను. తరువాత ఏదైనా అడగాలంటే సభ్యులు అడగవచ్చు. ఏ రాష్ట్రంలో తీసుకోని విధంగా మన రాష్ట్రంలో లోన్ వీవర్ కొరకు రూ. 312 కోట్లు ఇవ్వడం జరిగింది. అదే విధంగా యార్న్ సబ్సిడీ గతంలో పది శాతం ఉంటే దానిని ఇరవై శాతం పెంచడం జరిగింది. ఇంత పెద్ద ఎత్తున గతంలో ఉన్నదానికంటే ఇప్పుడు రెట్టింపు అయింది. యార్న్ విషయంలో ప్రపంచంలో చైనా మోనోపలీ అనే విషయం అందరకూ తెలిసినదే. 80 శాతం చైనా నుండి ఉత్పత్తి అయితే, మిగతా ఇరవై శాతం ప్రపంచంలోని ఇతర దేశాలు ఉత్పత్తి చేస్తున్నాయి, అందులో భారత దేశం ఒకటి. గ్లోబల్ టెండర్లు పార్టిసిపేట్ చెయ్యకపోవడం వల్ల ఈ విధంగా జరిగింది. అందుకని ప్రభుత్వం ఈ విషయంలో చొరవ తీసుకొని ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్ గారు 27, డిసెంబరు రోజున చీఫ్ సెక్రటరీ, ఇతర సంఘాల వారితో సమావేశమై ఈ విషయమై చేనేత కార్మికులను ఆదుకోవడానికి తగిన చర్యలు తీసుకోవడం జరిగింది. గతంలో పది శాతం నుండి ఇరవై శాతం ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవడమైనది. అదే విధంగా కేంద్ర ప్రభుత్వం యొక్క థ్రిఫ్ట్ స్కీమును 2007-08 లో విత్‌డ్రా చేయడం జరిగింది. మన రాష్ట్రంలో కూడా విత్‌డ్రా చేయడం జరిగింది. సోనియా గాంధీ గారి ఆదేశాల మేరకు ముఖ్యమంత్రి గారు కేంద్ర ప్రభుత్వం ఇచ్చే 4 శాతం, కేంద్ర ప్రభుత్వం ఇచ్చే 4 శాతం కలిపి మొత్తం 8 శాతం మన రాష్ట్రమే భరిస్తున్నది. ఇది మిగతా ఏ రాష్ట్రంలోనైనా ఇస్తున్నదా అని నేను గౌరవ సభ్యులను ప్రశ్నిస్తున్నాను.

ఉ. 10.20

అదేవిధంగా, పౌర సబ్సిడీకి సంబంధించిన అంశంలో మన రాష్ట్ర ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్ రెడ్డిగారు ప్రత్యేకంగా ఏ.ఐ.సి.సి. సమావేశాల సమయంలో సోనియాగాంధీగారిని, ప్రధాన మంత్రిగారిని కలిసినప్పుడు చేనేత కార్మికుల ఆత్మహత్యలు ఎందుకు జరుగుతున్నాయని, వీటి విషయంలో తగిన చర్యలు తీసుకోవాలని వారు ఆదేశాలు ఇవ్వడంతో, వీటిని తిరిగి డిశంబరు 27, 2010 నాడు 50 శాతం సబ్సిడీ వరకు పునరుద్ధరించాము. దీని ఎఫెక్టు క్రొత్త సంవత్సరం జనవరి నుంచి ప్రారంభమైనది. వీటి విషయమై అధికారులు ఎవరినైనా అడుగుతున్నారని గౌరవ సభ్యుల దృష్టికి వచ్చినట్లయితే, దయచేసి మాకు తెలియజేయండి. కార్మికులు ఎవరినీ హెరాస్ చేయకుండా ఇంతకు ముందే అధికారులందరికీ ఆదేశాలు ఇచ్చాము. అంతేగాకుండా, ఇచ్చే బిల్లులలో 50 శాతం సబ్సిడీ డిడక్టు చేసి ఇవ్వాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చాము. అదేవిధంగా సిల్కు వీవర్స్ కుటుంబాలకు సంబంధించి బెనిఫిషరీలకు రూ.800లు సబ్సిడీ ఇస్తున్నాము. మన దేశంలో మరెక్కడా ఇటువంటి విధానం లేదు. అంటే ఒక కుటుంబానికి సుమారుగా నాలుగు కిలోల యార్న్ ఇచ్చి, కిలోకు రెండు వందల సబ్సిడీ రూపాయలు ఇస్తున్నాము. దీనివలన ఒక

కుటుంబానికి రూ.800 సబ్సిడీ లభిస్తోంది. వీటివలన గతంలో కంటే, ఇప్పుడు సుమారు 65 శాతం ధరలు పెరిగాయి. వీటి విషయంలో కూడా మన రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకుని, ఎటువంటి దుర్ఘటనలు జరగకుండా ఉండే విధంగా తగిన చర్యలు తీసుకుంటున్నాము. పాత బిల్లుల రిలీజుకు సంబంధించి ఎవరూ అడగకుండానే తగిన చర్యలు తీసుకోవడం జరుగుతోంది.

మిస్టర్ ఛైర్మన్ ః సప్లిమెంటరీ అడగకుండానే, అన్నీ చెప్పేస్తున్నారు?

శ్రీ పి. శంకర్రావు ః సభ్యులందరూ అడగకుండానే, ప్రభుత్వం ఏం చేస్తోందోనని అందరికీ తెలిసే విధంగా చెపుతున్నాను. అన్ని విషయాలు తెలుసుకున్న తరువాత సప్లిమెంటరీలు అడిగితే వాటికి సమాధానాలు చెపుతాను. అంతేగాకుండా, చేనేత కార్మికులకు సంబంధించి సంవత్సరం పొడుగునా పనికల్పించే విధంగా, వారికి కొనుగోళ్ళను కూడా ప్రభుత్వ పరంగా శాఖల ద్వారా తగిన చర్యలు కూడా తీసుకోవడం జరుగుతోంది. స్కూళ్ళ యూనిఫాంల కోసం సుమారు రూ.105 కోట్ల రూపాయలను ప్రతి జిల్లాకు విడుదల చేయడం జరిగింది. అదే విధదంగా ఎస్.సి., ఎస్.టి., ఇతర కార్పొరేషన్లు, పోలీసు డిపార్టుమెంట్ల ద్వారా 365 రోజులు పని కల్పించే విధంగా "మీ బట్ట, మా అన్నం", తెలంగాణ భాషలో 'మా కూడు' అనే విధంగా వారందరినీ ఆదుకునే నిమిత్తం మా ప్రభుత్వం చర్యలు తీసుకున్నది. గవర్నరుగారి విషయంలోనూ, రాష్ట్ర పతిగారి విషయంలోనూ నా ప్రభుత్వం అనడానికి వీలుంది, మిగిలిన వారందరికీ మా ప్రభుత్వం అంటాము. ఇది కాకుండా, ఇంకా అదనపు సమాచారం కూడా గౌరవ సభ్యులకు అందించదలచాను. 1997-98 సంవత్సరంలో ....

(అంతరాయం)

ప్రభుత్వం ఏం చేసిందో అందరూ ముందు తెలుసుకోవాలి కదా, అది తెలుసుకున్నాక మీరు అడగండి, మేము సమాధానం చెపుతాము.

(అంతరాయం)

శ్రీ పొగాకు యాదగిరిః నేను చెపుతాను అని మీరు చెప్పినవన్నీ అవాస్తవాలు, ఇప్పుడు నేను చెపుతాను.

శ్రీ పి. శంకర్రావు ః నేను కాదు, మీరు అబద్ధాలు మాట్లాడుతున్నారని ప్రజలు వింటున్నారు.

మిస్టర్ ఛైర్మన్ ః సప్లిమెంటరీ అడగకుండానే, అన్నీ సమాధానాలు చెప్పారు, ఇంకా మీరు మాట్లాడేది ఏం ఉంది?

(అంతరాయం)

శ్రీ పొగాకు యాదగిరి (ఆదిలాబాద్ ) ః అధ్యక్షా, నేను మీ ద్వారా సంబంధిత మంత్రిగారిని అడిగేదేమంటే, మేము అడిగిన ప్రశ్న కాకుండా, వేరే వాటికి చెపుతున్నారు. గౌరవ మంత్రిగారు చెప్పిన దానిలో ఎక్కువ అవాస్తవాలు ఉన్నాయి, ప్రభుత్వం దగ్గర సరైన లెక్కలు కూడా లేవు. గత ఆరు సంవత్సరాలలో ఎంతమంది చేనేత కార్మికులు చనిపోయారని మేము ప్రశ్న అడిగితే, ఒకసారి ప్రెస్ కాన్ఫరెన్స్‌లో ఒక సమాధానం,

ఇప్పుడు హౌస్‌లో మరొక సమాధానం. ఇందులో సుమారుగా 441 పై చిలుకు అని చెప్పారు, కానీ అవి అవాస్తవం. అసలు 452 మంది చేనేత కార్మికులు చనిపోయారు, మేము సంవత్సరాల వారీగా లెక్క చెప్పమన్నా చెపుతాము. డిశంబరు 17, 2010న సెక్రటేరియట్‌లో ప్రెస్ కాన్ఫరెన్స్‌లో సుమారు 1,777 మంది చేనేత కార్మికులు ఆత్మహత్య చేసుకున్నట్లుగా గౌరవ మంత్రిగారు చెప్పారు, ఆ అంకెలు వాస్తవమా, అవాస్తవమా? తెలిసి చెప్పారా, తెలియక చెప్పారా, లేక తొందరపడి చెప్పారా, వాటికి సంబంధించిన వివరణ ఇవ్వాలని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. అధ్యక్షా, మన రాష్ట్రంలో సుమారు 5, 6 లక్షల మంది చేనేత కార్మికులు, వారి మీద ఆధారపడిన లక్షలాది కుటుంబ సభ్యులు ఉంటున్నారు. ఈ విధంగా ఆ కార్మికులు ఆత్మహత్యలు చేసుకుంటుంటే, వారి కుటుంబాలకు కావలసిన సదుపాయాలు కల్పించడం లేదు. వీటికి సంబంధించి ఎన్నో పథకాలు ఉన్నాయి, చేనేత కార్మికులకు ఋణ మాఫీ కూడా చేస్తామన్నారు. వీటికి సంబంధించి ఐదు జీవోలు కూడా చేశారు. 300 కోట్ల రూపాయల పై చిలుకు ఋణ మాఫీ చేస్తామని 5 జీవోలు చేసి, చివరకు మూడు జీవోలలో కేవలం రూ.100 కోట్ల వరకు ఋణ మాఫీ చేశారు. ప్రతి సంవత్సరం బడ్జెట్‌లో కూడా మనకు సుమారు 1,000 కోట్లు అయినా అవసరం. కానీ, కేవలం రూ.300 కోట్ల వరకు మాత్రమే బడ్జెట్‌లో కేటాయిస్తున్నారు, అవి కూడా సరైన విధంగా కేటాయించడం లేదు. ఈరకంగా బడ్జెట్‌లో డబ్బులు కేటాయించరు, ఋణమాఫీ చేయరు. వారికి కావలసిన జీవనోపాధి కల్పించడంలో తగిన చర్యలు తీసుకోరు, పై పెచ్చు అన్ని చర్యలు చేస్తున్నామంటున్నారు. ప్రభుత్వంలో చేనేత కార్మికులకు సంబంధించి ఎన్నో పథకాలు ఉన్నాయి, నూలుకు సంబంధించి సబ్సిడీ ధరకు కేంద్ర ప్రభుత్వం సుమారు 65 శాతం మేర ఇస్తుంటే, మన ప్రభుత్వం 35 శాతం వేసుకుని కార్మికులకు ఇవ్వవచ్చు, కానీ అది కూడా చేయడం లేదు. ఋణాలు మాఫీ చేయడం లేదు. ఉదాహరణకు ఆప్కోకు ఇవ్వవలసిన ఆర్డర్సులో 104 ప్రభుత్వ సంస్థలు ఉంటే, అందులో కేవలం 8 సంస్థల వాళ్లే ఆర్డర్సు ఇస్తున్నారు. ఆ రకంగా మనకు సుమారుగా 300 కోట్ల రూపాయలు వాళ్ళకు వస్తాయి, ఆ విధంగా కూడా చేయడం లేదు. కాబట్టి, ఈ రకంగా చేనేత కార్మికుల అవసరాలు తీరడం లేదు కాబట్టి, వారు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా వారి అవసరాలను గమనించి, తగిన చర్యలు తీసుకుంటారని మీ ద్వారా మనవి చేస్తున్నాను.

శ్రీ చేరుపల్లి సీతారాములు ః అధ్యక్షా, ఇది చేనేత కార్మికులకు సంబంధించి చర్చ జరగాల్సిన అంశం.

MR. CHAIRMAN : I am not allowing.

శ్రీ చేరుపల్లి సీతారాములు ః సార్, చర్చకు అవకాశం ఇస్తే బాగుంటుందని అంటున్నాను. నేను ప్రశ్నలు వేస్తున్నాను. మంత్రిగారు 441 మంది చేనేత కార్మికులు చనిపోయారని చెప్పారు, అందులో ఎంతమందికి ఎక్స్‌గ్రేషియా ఇచ్చారు, ఎన్ని పెండింగులో ఉన్నాయని తెలియజేయాలి. అంతేగాకుండా, 312 కోట్ల రూపాయలని బడ్జెట్ సమావేశాలలో పెడుతున్నారు, ప్రస్తుతం ఇది మూడవ బడ్జెట్ సమావేశం. ఇంకా ఎన్ని బడ్జెట్లలో 312 కోట్లు అని పెడతారు, ఈ సంవత్సరం మార్చి 31 లోపు ఈ డబ్బును ఖర్చు చేస్తారా, చేయరా? అదేవిధంగా, ఇప్పుడు రూ.109 కోట్లు మాత్రమే రిలీజు చేశారు, వాటిని ఏ ప్రాతిపదికన చేశారు. గతంలో మంత్రివర్గ ఉపసంఘం వేయడం జరిగింది, ఆ సంఘ సిఫారసులను అమలు చేస్తున్నారా, చేయడం లేదా? అదేవిధంగా జీవో 79 లో రూ.312 కోట్లు ఆప్కో పి.డి. అకౌంట్‌లో పెట్టి, నోడల్ ఏజన్సీ ద్వారా ఖర్చు పెడతామని ఆ జీవోలో ఇచ్చారు, అది ఇంతవరకూ అమలు చేయలేదు, కారణాలు ఏమిటి? అసలు అమలు

చేస్తారా, చేయరా, వీటికి సంబంధించిన సమాచారాన్ని కూడా చెప్పవలసిందిగా మీ ద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ బి. మోహన్ రెడ్డి (మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్ , కరీంనగర్ ) : అధ్యక్షా, రాజీవ్ విద్యా మిషన్‌కు సంబంధించిన ప్రైమరీ స్కూలు పిల్లలకు ఆప్కో ద్వారా ఆర్డర్ ఇచ్చినట్లుగా, పత్రికలలో చూశాము, ప్రభుత్వం కూడా నిర్ణయం తీసుకున్నది. అయితే, వీటికి సంబంధించి మొత్తం ఇచ్చారా, లేక కొంత ఇచ్చారా? వీటిని మొత్తం ఆప్కో సంస్థకు ఆర్డర్ ఇస్తే బాగుంటుంది. అదేవిధంగా, ప్రైమరీ స్కూలు పిల్లలతో పాటు, ఉన్నత పాఠశాల పిల్లలకు కూడా ఈ సౌకర్యం కల్పించవచ్చు కదా, ఎందుకంటే, ఈ పాఠశాలల్లో చదువుతున్న పిల్లలలో కూడా చాలామంది పేదవారు ఉన్నారు, కాబట్టి వారికి కూడా ఈ స్కీము ద్వారా యూనిఫారమ్స్ ఇచ్చేవిధంగా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

ఉ.10.30

శ్రీ మల్లుల లక్ష్మీనారాయణ (వెస్ట్ గోదావరి ) : అధ్యక్షా, ఈ ప్రభుత్వం చాలా పథకాలను చాలా ఆర్భాటంగా ప్రవేశపెడుతుంది తప్ప అమలు శూన్యం . 2009-10 సంవత్సరంలో చేనేత కార్మికుల రుణ మాఫీ కోసం రూ.312 కోట్లు విడుదల చేస్తామని బడ్జెట్‌లో పెట్టడం జరిగింది. కాని కేవలం రూ.109 కోట్లనుమాత్రమే రిలీజ్ చేసారు. ఆ రూ.109 కోట్లతో చేనేత కార్మికుల రుణాలు పూర్తిగా మాఫీ అయ్యాయా ? ఒకవేళ కానట్లయితే మిగిలిన బాధితుల పరిస్థితి ఏమిటి ?

అదే విధంగా జిఒ నెం 79 ద్వారా ఆప్కోను నోడల్ ఏజన్సీగా ఏర్పాటు చేసి పిడి అకౌంట్‌లో నిధులు సమకూర్చి తద్వారా రుణ మాఫీ చేస్తామని ఈ ప్రభుత్వం ఆర్భాటంగా చెప్పింది. అయితే ఇంత వరకూ నోడల్ ఏజన్సీని ఏర్పాటు చేయలేదు, నిధులను ఇవ్వలేదు. కేవలం ప్రజలను మోసగించే ఉద్దేశ్యంతో, చేనేత కార్మికులు ఆత్మహత్యలు మరింత ఎక్కువగా చేసుకునే విధంగా ఈ ప్రభుత్వం పని చేస్తున్నది తప్ప, ప్రవేశపెట్టిన పథకాలను కాని కార్యక్రమాలను కాని అమలు చేసే పరిస్థితి లేదు. రాష్ట్ర వ్యాప్తంగా పావలా వడ్డీ పథకం కాని, ఫీజు రీఎంబర్స్‌మెంట్ కాని లేక మరే పథకమైనా కుంటుపడే పరిస్థితి వుంది. ఇప్పటికైనా మంత్రి గారు చేనేత కార్మికుల రుణాల మాఫీ విషయంలో ఈ ప్రభుత్వం సరియైన చర్యలను చేపట్టాలని, దానిని ఈ సభ ద్వారా తెలియిజేయాలని కోరుతున్నాను.

శ్రీ దాడి వీరభద్రరావు : సర్, ఈ ప్రభుత్వం క్రిందటి బడ్జెట్‌లో సుమారు రూ.312 కోట్లు కేటాయించింది. ఈ బడ్జెట్‌లో రూ.312 కోట్లను తిరిగి కేటాయించింది. కాని అందులో రూ.109 కోట్లను మాత్రమే రిలీజ్ చేస్తున్నట్లుగా ప్రకటించారు. దీంతో మొత్తం బకాయిలను చెల్లించే పరిస్థితి వుంటుందా ? ఇప్పటికే వ్యక్తిగత రుణాలు దగ్గర దగ్గరగా రూ.120 కోట్లు వున్నాయి. అది మా అంచనా. వ్యక్తిగత రుణాలు ప్లస్ సొసైటీ రుణాలు, వీటి అన్నిటి కీ ఏ ప్రాతిపదిక మీద మీరు డబ్బు కేటాయిస్తారు ? దీనికి మీరు ప్రయారిటీ ఇస్తారా ? మీరు మిగిలిన డబ్బును ఈ ఫైనాన్షియల్ ఇయర్‌లో రిలీజ్ చేస్తారా లేదా ?

తరువాత హాస్టల్ విద్యార్థులకు కేంద్ర ప్రభుత్వ స్కీమ్ ప్రకారం ఒక్కొక్క విద్యార్థికి సంవత్సరానికి రెండు జతల చొప్పున బట్టలు ఇవ్వాలి. అందు నిమిత్తం రూ.250 కోట్లు రిలీజ్ అయింది. ఆ పనిని కొంత వరకు మాత్రమే ఆప్కో సంస్థకు ఇచ్చి, మిగిలిన పనిని ఇతర సంస్థలకు ఇస్తున్న మాట వాస్తవమేనా ? సెట్విన్‌కు 15

శాతం, సెర్‌ఫెడ్‌కు, నేషనల్ టెక్స్‌టైల్ కార్పొరేషన్‌కు, జాతీయ చిన్న తరహా పరిశ్రమల సంస్థకు, ఈ వర్క్‌ను ఎన్ ట్రస్ట్ చేసిన విషయం వాస్తవమేనా ? అట్లా అయితే వారు తిరిగి ఎవరికి వర్క్‌ను ఎన్‌ట్రస్ట్ చేసారు ? వారికసలు బట్టలు కుట్టించడం వంటి వ్యవహారాలలో అనుభవం లేదు. మీరు ఆప్కో సంస్థకు ఇచ్చి వున్నట్లయితే వారు సరిగా ఆ పని చేయగలుగుతారు. ఆప్కో కూడా బలపడి వుండేది కదా.

మీరు ఆప్కో సంస్థను నిర్వీర్యం చేసి ఎక్కడో మద్రాసులో వుండే సంస్థలకు ఇచ్చినట్లుగా తెలిసింది. మీరు ఏ పద్ధతిలో ఇచ్చారు, మీ విధానం ఏమిటి, టెండర్లను పిలిచారా, ఏ రకంగా ప్రాసెస్ చేసారనేది సవివరంగా చెప్పాలని తమరి ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను.

డా. పి.శంకర రావు : అధ్యక్షా, లోన్ వేవర్ క్రింద, మొత్తం రూ.312 కోట్లలో రూ.109.27 కోట్లను టెంటేటివ్ అంచనాల ప్రకారం రిలీజ్ చేయడం జరిగింది. మేము విజిలెన్స్ వారికి హాండోవర్ చేద్దామని అనుకున్న తరువాత, కోపరేటివ్ బ్యాంకుల ద్వారా, నేషనలైజ్డ్ బ్యాంకుల ద్వారా, వివిధ బ్యాంకుల ద్వారా వచ్చిన సమాచారం ప్రకారం నిర్ణయం చేసాము. గౌరవ సభ్యుల వద్ద అదనంగా సమాచారం వున్నట్లయితే మాకు పంపించమనండి.

( తెలుగుదేశం సభ్యుల నుంచి తీవ్ర అంతరాయం )

ఇక రెండో విషయం ఏమిటంటే, ఆప్కో వారికే ఇవ్వాలని ప్రభుత్వం ఫర్మ్ డెసిషన్ తీసుకున్నది. మా ప్రభుత్వం ఆప్కో సంస్థను బలపరచాలని, చేనేత కార్మికులకు చేయూతనివ్వాలనే ఉద్దేశ్యంతో పనిచేస్తున్నది. అయితే వారి ఆత్మ స్థయిర్యాన్ని దెబ్బ తీసేలా పదే పదే ఆ మాటను ఉపయోగించడం చాలా బాధాకరం . అటువంటి దుర్ఘటనలు జరగకుండా ప్రభుత్వం సకల చర్యలూ తీసుకుంటున్నది. బోగస్ సంస్థలకు ఇవ్వవద్దని మేము చెప్పడం జరిగింది. అట్లాగే బోగస్ సంస్థలను వాలంటరీగా సరెండర్ చేయాలని, లేనట్లయితే చట్టప్రకారంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని మేము చెప్పడం జరిగింది. సొసైటీ ప్రెసిడెంట్ పేరు మీద రిలీఫ్ పంపడం కాకుండా మిగిలిన మెంబర్లకు కూడా చేరే విధంగా అకౌంట్స్ ఓపెన్ చేసేలా చర్యలు తీసుకోవాలని నిర్ణయం తీసుకున్నాము.

ఆప్కో సంస్థకు కాకుండా మరొక 5 సంస్థలకు ఇచ్చామని గౌరవ సభ్యులు చెప్పారు. 15 రోజుల క్రిందట వారిని అందరినీ పిలిపించి మాట్లాడడం జరిగింది. మీరు బయట కొనడానికి కాదు ఈ ప్యాకేజ్ ఇచ్చిందని చెప్పడం జరిగింది. ఆ దుర్ఘటనల గురించి ఎలక్ట్రానిక్ మీడియాలో కాని ప్రింట్ మీడియాలో కాని రాకూడదని, అటువంటి చర్చలకు ఇది చర్చా వేదికగా వుండకూడదనే ఉద్దేశ్యంతో వారిని పిలిపించి మాట్లాడడం జరిగింది. ఎవరైనా సరే, చేనేత వృత్తి మీద ఆధారపడిన వారికే ఇవ్వాలి, వేరే వారికి ఇవ్వకూడదని చెప్పడం జరిగింది. ఆ విధంగా చెప్పి డబ్బులు రిలీజ్ చేసిన తరువాత వారు రూ.109 కోట్లను డ్రా చేయడం జరిగింది.

అదే విధంగా, మేము చెప్పిన విధంగా రూ.312 కోట్లను ఎక్కడా డైవర్ట్ కాకుండా మా ముఖ్యమంత్రి గారు మేడమ్ సోనియా గాంధీ గారు ఇచ్చిన ఆదేశాల మేరకు ఈ వృత్తి మీద ఆధారపడిన వారికి, చేనేత కార్మికులకు చేరే విధంగా చర్యలు తీసుకోవడం జరిగింది. We are not running away from this Government. ఈ విషయం మీద మెరుగైన చర్యలు తీసుకోవడానికి ఈ సెషన్ పూర్తయ్యే లోపల కౌన్సిల్

యొక్క అసెంబ్లీ యొక్క ఫ్లోర్ లీడర్స్‌తో మీటింగ్ పెట్టి మీ అందరి సలహాలూ తీసుకుని సరియైన దిశలో చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ఇది గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ప్రాజెక్ట్ కాబట్టి రాజీవ్ విద్యా మిషన్ ద్వారా చేయడం జరుగుతున్నది. టెండర్లను ఫైనలైజ్ చేసాము, స్కూల్ ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్ ద్వారా ట్రాన్స్‌పరెంట్‌గా పని చేస్తున్నాము. We are not running away from this House. We are prepared to answer to every question that will be posed by anybody. ఇంకా మేము 40 రోజుల పాటు కౌన్సిల్‌లో వుంటాము. We are committed for the welfare of every section of the society particularly for the weaving community. చేనేత కార్మికులకు అటువంటి దుర్ఘటనలు కలుగకుండా చూడడం మనందరి బాధ్యత. అందువల్ల మన అసెంబ్లీలో కాని లేక కౌన్సిల్‌లో కాని చేనేత కార్మికులకు సంబంధించిన దుర్ఘటనల గురించి చర్చించి బాధతో వున్న కుటుంబాల వారు ఆ గాయాన్ని మరువకముందే మనం .........

శ్రీ మల్లుల లక్ష్మీనారాయణ ః మీరు నోడల్ ఏజన్సీని ఏర్పాటు చేసారా ? చేనేత కార్మికులను మీరు మోసం చేస్తున్నారు. ఇక్కడేమో ఉపన్యాసాలు చేస్తున్నారు.

డా. పి.శంకర రావు ః మేము ఉపన్యాసాలు చెప్పడం కాదు, మీరు వాస్తవాలను, మేము చేసిన మంచి పనులను చూసి జీర్ణించుకోలేకపోతున్నారు. యాజ్ ఆన్ డేట్, రూ.109.23 కోట్లను రిలీజ్ చేస్తూ జిఓ ఇవ్వడం జరిగింది. దాని క్రింద ఇంకా ఎవరైనా కవర్ కానట్లయితే మాకు తెలియజేయండి, వారు జెన్యుయిన్ అయినట్లయితే వారికి న్యాయం జరిగేలా తప్పకుండా చర్యలు తీసుకుంటాము.

( తెలుగుదేశం సభ్యుల నుంచి అంతరాయం )

సూయిసైడల్ డెత్స్ విషయంలో మేము ఏ బేసిస్ మీద నిర్ధారణకు వచ్చామంటే పోలీసు స్టేషనులో ఎఫ్ ఐ ఆర్, పోస్ట్‌మార్టం రిపోర్ట్, వారు వీవింగ్ ప్రొఫెషన్‌కు చెందిన వారా కాదా అనే అంశం, తరువాత డెత్ సర్టిఫికెట్. నేను ఎందుకని చెబుతున్నానంటే, నిర్ధారణ చేయాలంటే the Government has framed certain guidelines for extending the benefits to the deserved people. . మీరు జీర్ణించుకోలేకపోతున్నారు వాస్తవాలను.

( తెలుగుదేశం సభ్యుల నుంచి అంతరాయం )

We are prepared to do justice to the weavers' community.

( తిరిగి అంతరాయం )

దయచేసి గౌరవ సభ్యులతో మనవి చేస్తున్నాను.

10.40am

అధ్యక్షా, రేపో, మాపో బడ్జెట్‌ను ప్రవేశపెట్టబోతున్నాము, గతంలో ఉన్న దానికన్నా రెట్టింపు లేకుంటే నన్ను అడగమనండి. రెట్టింపు అయింది.

(అంతరాయం )

దయచేసి గతంలో ఉన్న ప్రభుత్వానికన్నా మేము ఎక్కువ బడ్జెట్‌ను ఎలొకేషన్ చేయడం జరిగింది. మేము ట్రాన్స్‌పరెంట్‌గా పని చేస్తున్నాము. వారిని చర్చా వేదికగా దీనిని చేయవద్దని చెప్పండి. అంతా రికార్డ్‌లోకి పోతుంది. వారిని తమ ద్వారా అడిగేదేమంటే వారి వద్ద ఏమైనా సమాచారం ఉంటే ఇవ్వమనండి.

(అంతరాయం )

మిస్టర్ ఛైర్మన్‌: 15 నిమిషాలు అయింది. We will have a meeting with the Members.

శ్రీ దాడి వీరభద్రరావు: ప్రభుత్వం మూడు సంవత్సరాలు ఎక్సర్‌సైజ్ చేసి ఒక ఫిగర్ తీసుకువచ్చి రూ.312 కోట్లు ఇస్తేనే క్లియర్‌గా అవుతుందని చెప్పడం జరిగింది. రూ.109 కోట్లు సరిపోతుంది. ఆ విధంగా అంచనా వేసారు. మిగిలినది సెషన్ లోపల రూ.202 కోట్లు విడుదల చేస్తారా? ప్రక్కనే ఆర్థిక శాఖామాత్యులు ఉన్నారు. మంత్రిగారు ఆవేశంతో ఉన్నారు. ఎంతవరకూ నెరవేరుతుందో తెలియదు. ఆప్కోకి మాత్రమే మేము పని చేస్తాము, మిగిలిన సంస్థలతో పని చేయించమని అన్నారు. ఆప్కో కాకుండా మిగిలిన సంస్థలకు పని కేటాయించారా, లేదా? కేటాయించినట్లయితే వాటిని రద్దు చేస్తారా? ఏదైనా స్పెసిఫిక్‌గా చెప్పాలి. రద్దు చేసి ఆప్కోకి కేటాయించారా? ఎందుకంటే సమయం అయిపోయింది. మే నెలకల్లా డ్రెస్ రిలీజు చేయవలసిన అవసరం ఉంది. అందుకుగాను ఏ విధమైన చర్యలు తీసుకున్నారు? ఆప్కో ద్వారా కేటాయించడానికి ఉత్తర్వులు జారీ చేసారా?

మిస్టర్ ఛైర్మన్‌: మంత్రిగారు సమావేశాన్ని ఏర్పాటు చేస్తామని చెప్పారు.

శ్రీ పి. శంకరరావు : ఆల్ ఫ్లోర్ లీడర్స్‌తో, లేనట్లయితే ఫ్లోర్ లీడర్స్ రిప్రజెంటేటివ్స్‌తో లేనట్లయితే వారి పార్టీలకు సంబంధించిన సభ్యులతో సమావేశాన్ని ఏర్పాటు చేస్తాను. రాజీవ్ విద్యా మిషన్ కి రూ.105 కోట్లు కేటాయించారు. నేరుగా విద్యా శాఖా నుండి నాలుగు సంవత్సరాలకు మరొక రూ.50 కోట్ల వరకూ ఇచ్చారు. వారిని పిలిపించాము, మాట్లాడాము. డబ్బు కేవలం చేనేతవారికి తప్ప వేరేవారికి ఇవ్వవద్దని చెప్పారు. సరే. వారికి కాకుండా ఎవరికైనా ఇచ్చి ఉంటే సమాచారం తీసుకురమ్మనండి. మా వద్ద సమాచారం లేదు. గత ప్రభుత్వాలు ఎంత బడ్జెట్ కేటాయించారో, ఈసారి ఎంత కేటాయిస్తున్నామో ఒకసారి పరిశీలించాలని కోరుతున్నాను. అన్నింటికన్నా మేము ఎక్కువగానే కేటాయించాము. ఈ విధంగా మేము దర్జీవారిని, చేనేతవారిని ఆదుకొంటున్నాము. కొందరు సోదరులు ఏదో అంటున్నారు. నాకు కొన్ని పదాలు తెలుగులో చెప్పడం అంటే కష్టంగా ఉంది. అందరికి అన్నీ తెలుసు. అడగాలని కొందరు అడుగుతున్నారు. మా ఛాంబర్స్‌లో వారిని పిలిపించి సమావేశం ఏర్పాటు చేస్తాము. తప్పకుండా ఈ రోజే సమావేశం ఏర్పాటు చేస్తాము. We are taking all measures. You need not bother about it. Definitely, I will call all the floor leaders and also respective political parties, those who are coming to the Legislative Assembly and the Legislative Council. వారికి ఏదైనా అనుమానం ఉంటే వాటన్నింటిని నివృత్తి చేస్తాము. తప్పకుండా అన్నీ అమలు అయ్యేవిధంగా చేస్తాము. ఎనిమిదిన్నర కోట్ల ఆంధ్ర రాష్ట్ర ప్రజలందరికి సంబంధించింది. సమావేశాన్ని ఏర్పాటు చేసి సమస్యను పరిష్కరిస్తాము. గతంలో ఈ విధంగా సమావేశాలు ఏర్పాటు చేసే సంప్రదాయం లేదు. వారందరికి నమ్మకం లేదు. ఇంతకుముందు అటువంటి

సంప్రదాయం లేదు కాబట్టి వారికి నమ్మకం లేదు. మేము చేస్తామో లేదో పరిశీలించమనండి. ఇది చాలా సున్నితమైన ఇష్యూ. చేనేత కార్మికుల కుటుంబాలన్నీ చాలా బాధతో ఉన్నాయి. వారికి మంచి చేయాలని కృషి చేద్దాము. We are not running away. We are for them.

శ్రీ దాడి వీరభద్రరావుః రెండు ప్రశ్నలకు సమాధానం చెబితే ఇంక ఏమీ చెప్పవలసిన అవసరం లేదు. రూ.209 కోట్లు ఈ నెలలో విడుదల చేస్తారా, లేదా చెప్పమనండి. రెండవ విషయం, ఆప్కోకి ఇవ్వవలసిందిగా ఇతర కంపెనీలకు ఆదేశాలు ఇచ్చామని అన్నారు. ఆ విషయాలు స్పష్టంగా చెప్పమనండి.

శ్రీ పి. శంకరరావుః కంపెనీలకు కాదు. మార్క్‌ఫెడ్ వారిని పిలిచి మాట్లాడాము. వారు ఇస్తామన్నారు. మిగతా ఎవరికయినా ఇచ్చి ఉంటే ఆ సమాచారాన్ని మాకు తెలియచేయమనండి. If you want the information then you........

( అంతరాయం )

వేగ్‌గా మాట్లాడవద్దు. నేను ఖచ్చితంగా అడుగుతున్నాను. వారి వద్ద అటువంటి సమాచారం ఉంటే అందించమనండి. వెంటనే చర్య తీసుకుంటాము.

(అంతరాయం )

మనందరం చేనేత కార్మికులకి న్యాయం చేయాలని ఉన్నాము. ఎటువంటి దుస్సంఘటనలు జరగకూడదు, ఆ విధంగా ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాలో కూడా రాకూడదు, వేదికల మీద కూడా మాట్లాడేటప్పుడు అటువంటి మాటలు మాట్లాడకూడదు. మనందరం మానవతా దృక్పథంతో పని చేస్తున్నాము.

(అంతరాయం )

రాజీవ్ విద్యా మిషన్‌కి సంబంధించి టెండర్ల ప్రక్రియ అతి త్వరలో ఫైనలైజ్ చేస్తాము. రూ.105 కోట్లు అలోకేట్ చేయడం జరిగింది. మిగతా అధికారులను పిలిచాము. మధ్యాహ్నం సమావేశానికి వారిని రమ్మనమనండి. వారితో ఇంటర్‌రాక్షన్‌అయి, మీడియా ముందు పెడతాము. ప్రజలకు క్లియర్‌గా తెలుస్తుంది. మానవతా దృ క్పథంతో ప్రభుత్వం పని చేస్తోంది.

శ్రీ దాడి వీరభద్రరావుః సెట్విన్‌కి, సెరిఫెడ్‌కి, ఎన్‌టిసి(నేషనల్ టెక్స్‌టైల్ కార్పొరేషన్)కి ఇచ్చారు. సెరిఫెడ్‌వారు చేసే కార్యక్రమాలు ఏమున్నాయంటే, వారు పట్టు పరిశ్రమలకు సంబంధించిన ఒక సంస్థ. దీనికి సంబంధం లేని సంస్థ. అటువంటి సంస్థలకు ఇవ్వడం ఎందుకు? మనం వారిని బ్రతిమిలాడడం, వారు ఆప్కోకి ఇవ్వడం ఎందుకు? కావున వాటన్నింటిని రద్దు చేసి ఆప్కోవారికే ఇస్తారా అంటే ఇస్తామన్నారు. వారికి ఇచ్చిన అలాట్‌మెంట్‌ని రద్దు చేస్తారా? మీరు వారికి చెప్పి వారి ద్వారా రెకమెండ్ చేయడం, మళ్లీవారు ఆప్కోకి ఇవ్వడం ఇదంతా ఎందుకు? దీని వల్ల వారు కమీషన్ పొందే విధంగా అలౌ చేస్తున్నాము. ఇంతవరకూ నాలుగైదు సంస్థలకు అలాట్‌మెంట్ ఇవ్వడం జరిగింది. అంతా దుర్వినియోగం అయింది. మెకనైజ్డ్ మిషన్స్‌లో మొత్తం రూ.130లు, లేక రూ.140లకు డ్రస్సు వస్తుంది. ఆప్కోకి చాలా ఇబ్బందికరంగా ఉండే పరిస్థితి ఉంది. ఆప్కోవారికే నేరుగా ఇస్తే వారు లబ్ధి పొందే అవకాశం ఉంటుంది.

10.50am

లేదనుకోండి, 'ఆప్కో'కి తిరిగి రూ.50,60 కోట్లు సబ్సిడీ క్రింద ఇవ్వాల్సిన పరిస్థితి వస్తుంది. ఇది క్యాన్సిల్ చేయకపోతే, గవర్నమెంట్‌కి ఉపద్రవం ఏర్పడే పరిస్థితి వస్తుంది. ఈ విషయమైఇ జాగ్రత్తగా ఆలోచించాలని కోరుతున్నాను. అన్ని సంస్థలకు ఇచ్చిన కాంట్రాక్ట్‌లను మీరు రద్దు చేస్తారా? లేదా? రూ.209 కోట్లను ఈ నెలలో చెల్లిస్తారా? లేదా? మాకు మీ మీద నమ్మకం పోయింది. డా. వై.ఎస్.రాజశేఖరరెడ్డి గారు చెపితేనే దిక్కు లేకుండా పోయింది. రోశయ్య గారు బడ్జెటులో పెట్టినా దిక్కులేకుండా పోయింది. ఇక ఇప్పుడు ఆనం రామనారాయణ రెడ్డిగారు బడ్జెట్ పెట్టబోతున్నారు. అందులోఎంత పెడతారో చూద్దాం.

శ్రీ పి. శంకర్‌రావు : నేను చెప్పేది వినండి. I will get back to you. I have got 50 percent, ఆందుకోసం మిగతా వాటికి మేము ఇవ్వలేదు. 'రాజీవ్ విద్యా మిషన్' ద్వారా వారికి వచ్చిన నిధుల నుండి విద్యాశాఖ మంత్రి గారు ఇచ్చారు. మాకు వచ్చిన ఆలకేషన్ నుండి ఒక్క రూపాయి కూడా వేరే వారికి ఇవ్వలేదు. మనందరం ఆప్కో ద్వారానే రూట్ చేయాలని నిర్ణయం చేశాం. వారికి క్లియర్‌గా ఇన్‌స్ట్రక్షన్స్ కూడా ఇచ్చాం. వారు వేరే వారికి ఇచ్చి ఉంటే వాటిని క్యాన్సిల్ చేస్తాం. వారిపైన చర్యలు తీసుకొంటాం. ఆల్ రెడీ మేం మీటింగ్ పెట్టి కన్విన్స్ చేసిన తరువాత, వారు ఒప్పుకొన్న తరువాత, వారు వేరే వారికి ఇస్తే... వేరే వారి గురించి ఈ స్కీమ్ చేయలేదు. ఈ స్కీమ్‌ని హర్ ఎక్సలెన్సీ ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియా వారు కూడా డిసెంబరు 27వ తేదీన ఈ విషయంలో (బహుత్ అచ్చా ........ హిందీ) అని అన్నారు. నేను మీటింగ్ పెడతాను. మీ దగ్గర సమాచారం ఏమైనా ఉంటే ఇవ్వండి. ఈ రోజే మీటింగ్ పెట్టుకొందాం. ఎన్ని గంటలకు మీటింగ్ పెట్టుకొందామో మీరే చెప్పండి.

(అంతరాయం)

ఈ రోజు సాయంత్రం నాలుగు గంటలకు మీటింగ్ పెడతాము. I will call all the Officers. నాలుగు, ఐదు గంటల నుధ్య మీటింగ్ పెట్టుకొందాం.

శ్రీ దాడి వీరభద్రరావు : అధ్యక్షా, మంత్రిగారు ముందుకు వచ్చి సమస్య పరిష్కారం చేస్తామని అన్నారు. మీరు కూడా ఒబిలైజ్ చేయాలని చెప్పారు. ఈ రోజు సాయంత్రం నాలుగు గంటలకు సమావేశం పెడతామని అన్నారు. ఆ సమావేశాని విద్యాశాఖ మంత్రి గార్ని కూడా పిలిపించాలి. ఎందుకంటే, వారికి కూడా 50 శాతం నిధులను అలాట్ చేశారు. కాబట్టి, ఈ రెండు శాఖలు కలిసి సమావేశమైతే బాగుంటుంది.

మిస్టర్ ఛైర్మన్ : ఆ శాఖ మంత్రి గారి గురించి ఈ మంత్రిగారెలా చెపుతారు ?

శ్రీ దాడి వీరభద్రరావు : ఈ రోజు కాకపోతే, రేపు సమావేశాన్ని ఏర్పాటు చేయమనండి.

శ్రీ పి. శంకర్‌రావు: దయచేసి వినండి. నా శాఖకు సంబంధించిన అధికారులను పిలిపిస్తాను. ఈ రోజు ఏ సమయమంటే ఆ సమయానికి మీటింగ్ నా శాఖకు సంబంధించి పెడతాను. విద్యాశాఖకు సపరేట్ మంత్రి గారు ఉన్నారు. ఆయనకు ఉన్న ఎంగేజ్‌మెంట్స్ ఏమిటో నాకు తెలియదు.

(అంతరాయం)

మీ దగ్గర రెండు వందల కోట్లకు సంబంధించిన సమాచారం ఏమైనా ఉంటే, బాధితులెవరైనా ఉంటే, లోన్ తీసుకొన్న వారు ఉంటే, సమాచారం తీసుకురండి దాన్ని అందరికి ఇస్తాను. మిగతా వారు ముందుకు రావడం లేదు.

(అంతరాయం)

MR.CHAIRMAN: You are interested.

శ్రీ కె. జానారెడ్డి ( నాగార్జునసాగర్ ) : మంత్రి గారు మీరు ఎప్పుడు ఆదేశిస్తే అప్పుడు ఫ్లోర్ లీడర్స్‌ని పిలిచి మాట్లాడతారు.

(అంతరాయం)

MR.CHAIRMAN : Please, take your respective seats. సీతారాములు గారు మీరేం మాట్లాడుతున్నారండీ. I am not allowing supplementary.

శ్రీ చేరుపల్లి సీతారాములు : మంత్రి గారి నుండి సమాధానం రాకపోతే ఎట్లా?

MR.CHAIRMAN : Please, take your respective seats. Now we will take up Question No.5255 (12).

**PENSION APPLICATIONS UNDER RACHABANDA PROGRAMME**

## ANDHRA PRADESH LEGISLATIVE COUNCIL
## SESSION - 14

12

L.C.Q.No.5255 (Starred)

Notice given by:
Sri B.Changal Rayudu. M.L.C

Will the Minister for IKP, P, SHGs & WD, CW & DW, JW, be pleased to state:

**QUESTION**

a) Whether it is a fact that several applications have been received during Racha Banda Programme for sanction of pension to widows and the aged and also for physically handicapped; and

b) If so, the District-wise details of applications received for the same in the State; and the action taken thereon?

**PANCHAYAT RAJ & RURAL DEVELOPMENT (RD.I) DEPARTMENT**

**ANSWER**

a) Yes Sir.

b) A total of 12,25,092 applications for sanction of pensions to various categories have been received during Rachabanda programme.

The district-wise details of applications received are as follows:

| S.No. | District | No. of fresh applications recieved for sanction of pension during Rachabanda |
|---|---|---|
| 1 | SRIKAKULAM | 42570 |
| 2 | VIZIANAGARAM | 48070 |
| 3 | VISAKHAPATNAM | 49375 |
| 4 | EAST GODAVARI | 82453 |
| 5 | WEST GODAVARI | 51496 |
| 6 | KRISHNA | 50874 |
| 7 | GUNTUR | 89493 |
| 8 | PRAKASAM | 56850 |
| 9 | SPSR NELLORE | 41550 |
| 10 | CHITTOOR | 77489 |
| 11 | KADAPA | 51201 |
| 12 | ANANTAPUR | 56868 |
| 13 | KURNOOL | 58755 |
| 14 | MAHABUBNAGAR | 48647 |
| 15 | RANGA REDDY | 59127 |
| 16 | HYDERABAD | 20476 |
| 17 | MEDAK | 46022 |
| 18 | NIZAMABAD | 52532 |
| 19 | ADILABAD | 44264 |
| 20 | KARIMNAGAR | 87095 |
| 21 | WARANGAL | 16409 |
| 22 | KHAMMAM | 47481 |
| 23 | NALGONDA | 45995 |
| | Total | 1225092 |

::2::

All the District Collectors were requested to arrange for verification of the eligibility of the applicants by following the prescribed guidelines issued by Government for validation in six stages with sanitized ration card data base. After the validation is completed, necessary action will be taken for issuance of pensions to the eligible persons.

శ్రీ బి. చంగల్‌రాయుడు (కడప ) : అధ్యక్షా, ఇప్పటి వరకు 62 లక్షల పెన్షన్స్ ఇవ్వడమన్నది రాష్ట్ర ప్రభుత్వం యొక్క ఘనతే. ఈ 'రచ్చబండ' కార్యక్రమంలో వివిధ క్యాటగిరీల క్రింద 12.25 లక్షల అప్లికేషన్స్ రావడంతో ప్రజల్లో ఎటువంటి స్పందన ఉందో అర్థమౌతోంది. రచ్చబండ కార్యక్రమానికి కుంటి, గుడ్డి మరియు బదిరులు వచ్చి మాకు నేటికీ రూ.200ల చొప్పునే పెన్షన్ ఇస్తున్నారని, రూ.500లు ఇప్పించాలని ఆ విధంగా కన్‌వర్ట్ చేయాలని కోరారు. దాని గురించి నేను సమాచారాన్ని సేకరించాను. పది లక్షల మందికి పైగా వికలాంగులు రాష్ట్రంలో ఉన్నప్పటికీ, 'సదరన్' ద్వారా Software for Assessment of Disabled for Access Rehabilitation and Empowerment ద్వారా ఏడు లక్షల 57 వేల మందికే అది చేయగలిగారు. మిగిలిన రెండు లక్షల 50 వేల మందికి ఆల్‌రెడీ ఎగ్జిస్టింగ్ పెన్షన్స్‌లో చేయాల్సి ఉంది. ఇంకా రెండు వందల రూపాయలే చాలా మంది పెన్షన్ తీసుకొంటున్నారు. వారిని ఈ 'సదరన్' ద్వారా గుర్తించి రూ.500ల చొప్పున ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. ఆల్‌రెడి ఉన్న వాటిని కన్‌వర్ట్ చేసి రూ.500ల చొప్పున ఈ సదరన్ ద్వారా ఎప్పటి లోపు పెన్షన్స్ ఇస్తారు. కొత్త అప్లికేషన్స్‌పై కూడా ఎప్పటిలోపు చర్యలు తీసుకొంటారు. మంత్రి గారు మంచి సమాచారాన్ని ఇచ్చారు. ఆరు స్టేజస్‌లో పూర్తి చేస్తామని చెప్పారు. నేటికి ఎంత సమయం పడుతుంది. యుద్ధ ప్రాతిపదికపై మూడు మాసాల్లో పూర్తి చేసి అందరికీ పెన్షన్స్ ఇచ్చే అవకాశం కల్పిస్తారా? కొన్ని చోట్ల ఏవిధంగా జరుగుతోందంటే.... 'ఒక ముసలమ్మ నా దగ్గరకు వచ్చి, బాబు మా కోడలు నన్ను బాగా చూసుకొంటోంది, కానీ నా మొగుణ్ణి బాగా చూసుకోవడం లేదు.' ఏమిటని నేను అడిగితే, 'నాకు రెండు వందల రూపాయలు పెన్షన్ వస్తోంది, నేను దాన్ని తీసుకువెళ్లి నా కోడలికి ఇస్తున్నాను, కానీ, మా వారికి పెన్షన్ రావడం లేదు అందుకే సరిగా చూడడం లేదని' చెప్పింది. భార్యా భర్తలకు పెన్షన్ ఇచ్చే అవకాశం ఉందా? రూల్ పొజిషన్ ప్రకారం ఉందని చెపుతున్నారు. కానీ, గ్రౌండ్ లెవల్లో అది జరగడం లేదు. భార్యా భర్తలను చీల్చకుండా, ఒకే రకంగా ఉండేట్లు మనం చూడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. One pension for one ration card అనేది పెట్టుకొని ఆ కుటుంబంలో ఒక వితంతువు ఉంటే, ఆ కార్డ్‌ని not eligible అంటున్నారు. అదే రేషన్ కార్డు వితంతువైన కోడలికో, వితంతువైన బిడ్డలకో అది అప్లికబుల్ కాకపోవడం వల్ల మాకు కూడా అదే రేషన్ కార్డులు ఇవ్వాలని అంటున్నారు. పెన్షన్స్ మరియు రెవెన్యూ శాఖ వారు కూర్చొంటే కానీ ఈ సమస్య తొందరగా పూర్తి కాదు. రేషన్ కార్డు ఉంటేనే పెన్షన్ ఇస్తామన్న నిబంధన పెట్టారు. కాబట్టి, త్వరితగతిన రేషన్ కార్డ్స్ విషయం తేలితే కాని పెన్షన్స్ విషయం తేలదు. ఈ రెండింటిని సంవిధానం చేసుకొని చేస్తే బాగుంటుందని తెలియజేస్తున్నాను.

మిస్టర్ ఛైర్మన్ : యక్ష ప్రశ్నలు వేస్తున్నారు. సింగల్ సప్లిమెంటరీ వేయండి.

శ్రీ బి. చంగల్‌రాయుడు : అధ్యక్షా, ఇంతకు ముందు ప్రశ్నకు ముప్పావు గంట సమయం ఇచ్చారు. పెన్షన్స్ ఒకటవ తేదీ నుండి ఐదవ తేదీలోపు ఇచ్చేస్తుంది. గవర్నమెంట్ ఉద్యోగులకు జీతం వచ్చినా రాకపోయినా, మీకు నాకు జీతం వచ్చినా రాకపోయినా, వారికి మాత్రం డబ్బులు ఇంటికి చేరిపోతున్నాయి. ఈ విషయంలో కొంచెం కాన్‌సన్‌ట్రేషన్ చేద్దాము.

11.00

అధ్యక్షా, ఈ రిగ్యులరైజేషన్‌లో కొందరు అంగడి వాళ్లు అక్కడే పెన్షన్లు ఇచ్చే దగ్గర నిలబడి ఉంటున్నారు. ఎందుకయ్యా అంటే నా రెండు వందలు వస్తే, వాళ్లకు అప్పించాము ఆ అప్పు వసూలు చేసుకునేదానికి వచ్చానంటున్నారు. మంచిది అధ్యక్షా, కొంచెం ఒక్కాకు విషయంలో కూడా ఏదైనా రిస్ట్రిక్షన్ చేసి, పల్లెలో ఈ మొక్కలు వేసుకునే పని ఎక్కువగా ఉన్నది. అది క్యాన్సర్‌కు దారి తీస్తున్నది. కొంచెం రెగ్యులరైజ్ చేసి అలాంటివి రాకుండా ఉండేదానికి, మూడు నెలలు బంద్ చేస్తామని రిస్ట్రిక్ట్ చేయగలిగితే, ఆరోగ్యానికి దగ్గరగా ఉండగలుగుతారని తమరి ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తున్నాను, ధన్యవాదాలు.

శ్రీమతి వి. సునీత లక్ష్మారెడ్డి (నర్సాపూర్ ) ః అధ్యక్షా, పాత డిజేబుల్ పెన్షన్స్ మొత్తం 8 లక్షల 63 వేల 524 ఉన్నాయి. ఇప్పుడు క్రొత్తగా డిజేబుల్ పెన్షన్ల కోసం అప్లై చేసుకున్న వారు 39 వేల 39 మంది ఉన్నారు. ఇంతకుముందే 17,813 మందిని సదరన్ కార్డుల ద్వారా స్క్రీన్ చేయడం జరిగింది, వారికి పెన్షన్లు కూడా రావడం జరుగుతోంది. మరి వాళ్ల ఇబ్బందులను కూడా అర్థం చేసుకుంటున్నాం. ప్రభుత్వం ద్వారా ప్రభుత్వ ఉద్యోగులు ఏ విధంగానైతే నెల నెలా జీతాలు తీసుకోవడం జరుగుతుందో అదే విధంగా రూ.200, రూ.500ల పెన్షన్ల విషయంలో కూడా నెల నెలా లబ్ధిదారులకు పంచడం జరుగుతోంది. అయితే ఇందులో ఆరు దశలలో అప్లికేషన్లను వెరిఫై చేయడం జరుగుతోంది. సభ్యులు శ్రీ బి.చెంగల్రాయుడు గారు అడిగినట్లుగా భార్యకుగానీ భర్తకుగానీ ఇద్దరికీ పెన్షన్ రావాలంటే, ఇందులో నాలుగవ దశలో అటువంటి అవకాశం లేదు. ఎందుకంటే, ఎవరికో ఒక్కరికి మాత్రమే పెన్షన్ ఇవ్వడం జరుగుతుంది. అంటే భార్యకుగానీ, భర్తకు గానీ ఇద్దరిలో ఒక్కరికి మాత్రమే వృద్ధాప్య పెన్షన్‌ను ఇవ్వడం జరుగుతోంది. వారు అడిగినట్లు, ఒకటే రేషన్ కార్డు ఒక పెన్షన్ కాబట్టి, వితంతువులకుగానీ వికలాంగులకు గానీ పెన్షన్ రావడం లేదని చెబుతున్నారు. అది కాదు అధ్యక్షా, ఎందుకంటే, కేవలం వృద్ధాప్య పెన్షన్ ఒక్కటి మాత్రమే రాదు. కానీ, వితంతువు, వికలాంగులైన వారు ఆ కుటుంబంలో ఉన్నట్లయితే వారికి పెన్షన్ ఇవ్వడం జరుగుతోంది. ఈరోజు వచ్చిన అప్లికేషన్లన్నీ కూడా 28 ఫిబ్రవరి వరకు అప్‌లోడ్ చేయమని అన్ని జిల్లాలకు సంబంధించిన కలెక్టర్లకు, పీడీలకు చెప్పడం జరిగింది. ఆ విధంగా అప్‌లోడ్ చేసిన తరువాత, ఆరు దశల ద్వారా అప్లికేషన్లన్నింటినీ ఫార్వర్డ్ చేసిన అనంతరం రాష్ట్ర ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకొని తొందరలోనే వారికి పెన్షన్లను మంజూరు చేసే విధంగా ప్రయత్నం చేయడం జరుగుతుంది.

శ్రీ బొమ్మిడి నారాయణరావు (పశ్చిమ గోదావరి ) ః అధ్యక్షా, రచ్చబండ నిర్వహణకు ఇంత ఖర్చవుతుందనే ఒక అంచనా ప్రభుత్వానికి ఉన్నదా? రేపు రానున్న బడ్జెట్‌లో ఎంత మొత్తాన్ని ఆ కార్యక్రమానికి కేటాయించదలచారు? ఎంత ఖర్చు పెట్టదలచుకున్నారు? ఈ రచ్చబండ కార్యక్రమం ప్రతి నెల నిర్వహిస్తారా? మూడు నెలకు, ఆరు నెలలకు ఒకసారి నిర్వహిస్తారా? లేక ఇదే ఆఖరి రచ్చబండ కార్యక్రమమా? మొన్న ఆఖరి రచ్చబండ కొన్ని చోట్ల రొచ్చుబండగా మిగిలింది, కొన్ని చోట్ల జరగకుండా ఆగిపోయింది. అటువంటి చోట్ల మరలా తిరిగి ఆ కార్యక్రమాన్ని నిర్వహిస్తారా?

శ్రీమతి పుల్లా పద్మావతి ( వరంగల్ ) ః అధ్యక్షా, డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డిగారు చనిపోయిన తరువాత అప్పటి నుంచి ఇప్పటి వరకు ప్రభుత్వం ఎన్ని రేషన్ కార్డులను, ఎన్ని పెన్షన్లను మంజూరు చేయడం జరిగింది? ఇంత వరకు ఒక్కటి కూడా మంజూరు చేయలేదు. ఎందుకు అడుగుతున్నానంటే వీళ్లు తీసుకున్న సమయం ఇప్పటికే చాలా ఎక్కువైపోయింది. ప్రభుత్వాన్ని అధికారులు తప్పుత్రోవ పట్టిస్తూ సమస్యలను ఇంకా జటిలం

చేస్తున్నారు. ఇప్పుడు ప్రశ్న ఏమంటే అధ్యక్షా, ఒక్కొక్క ఇంట్లో తమ్ముడికి పెన్షన్ వస్తోంది, అన్నకు రావడం లేదు. అంటే రేషన్ కార్డుల్లో వయస్సు తప్పుగా నమోదు కావడం వంటి కొన్ని సమస్యల వలన, ఇబ్బందులున్నాయి. వాటిని త్వరితగతిన తీర్చాల్సిన అవసరం ఉంది. కానీ ఇంకా సమయం తీసుకుంటూ పోవడం వలన, ఎమ్మెల్యేలు ఎక్కడికి వెళ్లినా ఫేస్ చేయలేని పరిస్థితులు ఈ సమస్య విషయంలో ఉన్నది. చాలా మంది వృద్ధులకు, వికలాంగులకు పెన్షన్లు రావాల్సి ఉంది. మేము ఒక్కటే తమరి ద్వారా డిమాండ్ చేస్తున్నాము. అతి త్వరలో మంజూరు చేయాలి. తొందరగా ఈ ప్రక్రియను పూర్తి చేయకపోతే, చాలా మంది వికలాంగులు, వితంతువులు ఇబ్బందులు పడతారు. మరొకటి అధ్యక్షా, గతంలో కలెక్టర్ల దగ్గర ఒక విధానం ఉండేది. చనిపోయిన వారిని గుర్తించి, అర్హులైన లబ్దిదారులకు వెంటనే కలెక్టర్ల స్థాయిలో డెసిషన్ తీసుకొని పెన్షన్ మంజూరు చేసే అవకాశం ఉండేది. ఇప్పుడు, ఆ అవకాశం కూడా లేదు. ఆ విధానాన్ని కొనసాగించే అవకాశం ఉందేమో చూడాలని తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ కె.ఆర్.ఆమోస్ : అధ్యక్షా, బ్యాంకులతో టై అప్ అన్నప్పుడు ఈ పథకాల క్రింద బ్యాంకులు ఎంత విడుదల చేసిందనేది నా ప్రశ్న. ప్రభుత్వం ఇంత పెద్ద మొత్తం ఖర్చు పెట్టినందుకు చాలా సంతోషం. ఇన్ని లక్షల మంది లబ్దిదారులకు సహకరించాలనే ఉద్దేశ్యంతో బ్యాంకు లింకేజీలు పెట్టుకున్నప్పుడు, బ్యాంకులు ఎంత సొమ్మును విడుదల చేసిందనేది పాయింట్. బ్యాంకులు ఎంత విడుదల చేసిందనే విషయంపై క్లారిటీ వస్తేనే నిజాలు బయటకు వస్తాయి. అసలు మనకు బ్యాంకులు సహకరిస్తున్నాయా? లేదా? ఎస్సీలకు ఉద్దేశించిన పథకాలు అమలవుతున్నాయా, లేదా అనే విషయం తెలుస్తుంది.

శ్రీ పితాని సత్యనారాయణ : అధ్యక్షా, బ్యాంకుల లింకేజ్‌తోనే ఈ అప్పులనేవి ఇవ్వబడుతున్నాయి. ఎస్సీ ఫైనాన్స్ కార్పోరేషన్ ద్వారా బ్యాంక్ లింకేజీ చేసిన తరువాత ఈ పథకంలో 3,54,938 మందిని లబ్ధిదారులుగా గుర్తించి సబ్సిడీని డైరక్ట్‌గా లబ్ధిదారులకు అందించడం జరిగిందని క్లారిటీగా చెప్పడం జరిగింది.

**STRIKE PERIOD OF SINGARENI COLLERIES SCHOOL STAFF**

LCQ No. 15 (5045) SRI B. MOHAN REDDY,

Will the Chief Minister be pleased to state:

a) Whether it is a fact that the orders issued by the Government to treat the period of strike from 7.2.2002 to 27.2.2002 as eligible leave for the staff of Singareni Collieries School on 1.10.2004 have not been implemented so far; and

b) If so, the action taken against the concerned?

MINISTER FOR INFORMATION & TECHNOLOGY (SRI PONNALA LAKSHMAIAH) – DEPUTIZING FOR THE CHIEF MINISTER:

a) The directions issued by Govt. of Andhra Pradesh on 1.10.2004 was subsequently reviewed and decided not to implement.

b) Does not arise.

శ్రీ బి. మోహన్ రెడ్డి : అధ్యక్షా, ఈరోజు మాతృ భాషా దినోత్సవం కాబట్టి మంత్రిగారిని తెలుగులో జవాబు చెప్పమనండి.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : ఈ రోజు వరకే కాకుండా ప్రతి రోజూ తెలుగులో మాట్లాడాలి.

శ్రీ బొమ్మిడి నారాయణరావు : అధ్యక్షా, ఈరోజు మాతృ భాషా దినోత్సవం కాబట్టి దయచేసి అందరూ తెలుగులో మాట్లాడాలని కోరుతున్నాను.

(నవ్వులు)

శ్రీ పొన్నాల లక్ష్మయ్య (జనగాం ) : అధ్యక్షా, ప్రతి రోజూ తెలుగులో మాట్లాడమన్నందుకు చాలా సంతోషం. ఈ రోజు మాతృ భాషా దినోత్సవం కాబట్టి తెలుగులో మాట్లాడాలని అనే దాని కంటే, వీలైనంతవరకు ప్రతిరోజు కూడా తెలుగులో మాట్లాడాలనే ఉద్దేశ్యం ఉంటే మంచిది.

శ్రీ చేరుపల్లి సీతారాములు : అధ్యక్షా, వీలైనంత మేరకు తెలుగులో మాట్లాడదాం అంటే అది అన్యాయం అవుతుంది కాబట్టి వీలైనంత మేరకు ఇంగ్లీషులో మాట్లాడి మిగతాది తెలుగులో మాట్లాడాలని మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ బి. మోహన్ రెడ్డి : అధ్యక్షా,సింగరేణి కాలరీస్‌లో పాఠశాలల సిబ్బంది 7.02.2002 నుండి 27.02.2002 తేదీ వరకు సమ్మె చేశారు. వారు సమ్మె చేసిన కాలానికి సంబంధించి అప్పటి ముఖ్యమంత్రికి రిప్రజంటేషన్ చేస్తే వాళ్లకున్న లీవ్ అర్హతను బట్టి లీవ్‌ను వాడుకోవచ్చని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం జరిగినా, ఆ ఉత్తర్వులు అమలు కావడం లేదని అడిగితే ఉత్పన్నం కాదని మంత్రి గారు సమాధానం చెబుతున్నారు. దివంగత డా. వై.యస్. రాజశేఖర రెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఉన్నపుడు టీచర్లు నవంబర్

మాసంలో 13 రోజులు సమ్మె చేస్తే ఆ సమయాన్ని ఆన్ డ్యూటీగా పరిగణిస్తున్నట్లు ఉత్తర్వులు ఇచ్చారు. ఆ విధంగా వీరికి ఆన్ డ్యూటీ ఇవ్వమని అడగడం లేదు. వాళ్లకున్న సెలవులను పెట్టుకోవడానికి అనుమతిస్తూ ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వులను అమలు చేయమని అడుగుతున్నాం. దీనికి ఇబ్బంది ఏముంటుంది? కుదరదనుకుంటే సింగరేణి కాలరీస్ పాఠశాలలను కూడా ప్రభుత్వ పాఠశాలలో కలిపి వేయండి. వర్కర్ల సర్వీసు రూల్సు, టీచర్ల సర్వీసు రూల్సు వేరు, వేరుగా ఉంటాయి. పంచాయతీ రాజ్ టీచర్లకు సర్వీస్ రూల్స్ ఏవైతే ఉన్నాయో, వాటి ప్రకారమే ఏయిడెడ్, అన్-ఎయిడెడ్, మున్సిపాలిటీ, సింగరేణి పాఠశాలల టీచర్లకు వర్తింప చేయడం, రెగ్యులరైజ్ చేయడం, ప్రమోషన్లు ఇవ్వడం వంటివి జరుగుతూ ఉంటాయి. సమ్మె కాలానికి అర్హత ఉన్న సెలవుల నుండి వాడుకోవచ్చని ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వులను అమలు పరచమని అడుగుతున్నాను.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : అధ్యక్షా, గౌరవ సభ్యులు అడుగుతున్న అంశం ఒప్పందంలో భాగంగా లేని అంశమని తెలియజేస్తున్నాను. అయినప్పటికీ, వారు సమ్మెను విరమించుకునే ముందు జరిగిన ఒప్పందం వివరాలను కూడా తెలుసుకోవాల్సిన అవసరం ఉంది. Strike Period is already regularized and the Leave with loss of pay, will not break the service. ఈ మూడు పాయింట్లను జాగ్రత్తగా గమనించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ బి. మోహన్ రెడ్డి : అధ్యక్షా, మంత్రి గారిని నేను అడిగిన దానికి సూటిగా జవాబు చెప్పమనండి. ఒప్పందం వివరాలను తరువాత తీసుకువస్తాం. అగ్రిమెంట్ ప్రకారం సెలవులను వాడుకోవచ్చని ప్రభుత్వం ఇచ్చిన జీవోను అమలు చేయమని కోరుతున్నాను.

మిస్టర్ ఛైర్మన్ : మోహన్ రెడ్డి గారూ, మంత్రి గారి దగ్గర నుండి ముందు రిప్లయ్ రానివ్వండి.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : అధ్యక్షా, నేను చెప్పేది పూర్తిగా విన్న తరువాత మోహన్ రెడ్డి గారు ఇంకా ఏదైనా అడిగిన పరవా లేదు. సింగరేణి కాలరీస్ యాజమాన్యం పరిధి లోపల ఈ విద్యా సంస్థలు, కళాశాలలు పని చేస్తున్నాయి. ప్రభుత్వ నియమ, నిబంధనలకు అనుగుణంగా కాకుండా ఇంకా ఈ పాఠశాలలలో పని చేసే టీచర్లకు ఎక్కువ ప్రయోజనాలు కల్పించాలనే ఉద్దేశ్యంతో ఒప్పందం ప్రాతిపదికగా నాలుగు అంశాలపై నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఒకటి, వైద్య సౌకర్యం, రెండు, నెలకు ఒక ఎల్.పీ.జీ సిలెండర్ ఉచితంగా ఇవ్వడానికి, మూడు, నివాసానికి గాను అత్యంత తక్కువ ధరలకు మిగతా వాళ్లకు ఇచ్చినట్లుగా సింగరేణి కాలరీస్ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు కూడా ఇళ్ల స్థలాలను ఇవ్వాలని ఉంది.

11.20am

దాంతో పాటు విద్యుత్ ఛార్జీలు, నీటి సరఫరా విషయంలో రాయితీలు అదనంగా ఉన్నాయనే విషయాన్ని గుర్తించవలసిన అవసరం ఉన్నది. సింగరేణి కాలరీస్ విషయంలో 86 వేలమంది పనిచేస్తుంటే ఒక రోజు ఆబ్సెంట్ అయితే రెండు రోజుల వేతనాన్ని ఇవ్వకుండా ఇచ్చే సంస్థలు ఉన్నా గానీ ఇక్కడ మేము ఒక రోజు అబ్సెంట్‌కు ఒక రోజు మాత్రమే లాస్ ఆఫ్ పే అని చెప్పి, సర్వీసు విషయంలో బ్రేక్ లేకుండా, రెగ్యులరైజేషన్ విషయంలో కూడా ఇబ్బంది లేకుండా ఇచ్చేందుకు ఒప్పందానికి కృషి చేశాము. లీవు శాంక్షన్ చేయడానికి అంతకుముందు ఉన్న సంవత్సరాలలో వచ్చిన స్ట్రైక్‌లవలన వచ్చిన పనిదినాలు ఏవైతే ఉన్నాయో,

వాటితోపాటు ఇప్పటివరకూ వస్తున్న స్ట్రైక్‌లు, పనిదినాలకు కూడా ఒక ప్రిసిడెంట్ ఏర్పడుతుందనే విషయాన్ని గమనించవలసిందిగా నేను కోరుతున్నాను. వాళ్ల మీద ఏదో దురుద్దేశం కాదు. సింగరేణీ కాలరీస్‌లో పనిచేస్తున్న వారికి అదనపు ప్రయోజనాలకు కలుగజేస్తున్న నేపథ్యంలో, ఇది సాధ్యం కాదని సింగరేణి కాలరీస్ వారు తీసుకువచ్చిన నేపథ్యంలో, ఈ ఉత్తర్వులను తిరిగి తీసుకోవడం జరిగినదనే విషయాన్ని సభ దృష్టికి తీసుకువస్తున్నాను.

శ్రీ బి. మోహన్ రెడ్డి : అధ్యక్షా, నేను అడిగింది స్కూల్ టీచర్ల గురించి, మంత్రిగారు చెప్పేది కళాశాల లెక్చరర్ల గురించి చెబుతున్నారు.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య: కళాశాల ఉపాధ్యాయులైనా, విద్యాలయాల ఉపాధ్యాయులైనా సింగరేణి కాలరీస్ యాజమాన్య పరిధిలో తీసుకోబడిన ఉపాధ్యాయుల వేతనం గురించి నేను చెబుతున్నాను.

శ్రీ బి. మోహన్ రెడ్డి: సింగరేణిలో పనిచేస్తున్న టీచర్లకు ఎలిజిబులిటీ లీవు ఉన్నది. దానికి మీరు ఆర్డర్స్ ఇచ్చారా? లేదా? అనేది నేను అడుగుతున్నాను.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : రాష్ట్ర ప్రభుత్వం తరఫున 2004వ సంవత్సరంలో ఒక లేఖ సింగరేణీ కాలరీస్ యాజమాన్యానికి అందచేయడం జరిగింది. ఈ విషయమై పరిశీలించి ఇవ్వాలని ధృవీకరించింది. కానీ, దీని లోతుపాతులను విని, సరిదిద్దడానికి, ఇటువంటివి ఉత్పన్నం కాకుండా ఉండడానికి, వేరే సమస్యలు తలెత్తకుండా ఉండడానికి, స్ట్రైక్‌లు వంటివి కలగకుండా ఉండడానికి సుప్రీంకోర్టు జడ్జిమెంట్‌ను ఉదహరిస్తూ, రాష్ట్రప్రభుత్వానికి ఇది చేయడానికి అవకాశం లేదనే విషయాన్ని సింగరేణి యాజమాన్యం ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చిన నేపథ్యంలో 2006లో ఇది ఉపసంహరించబడిందనే విషయాన్ని నేను మనవిచేస్తున్నాను.

MR.CHAIRMAN:

LCQ No.( 5087)17 is deemed to have been answered.

**ENVIRONMENT POLLUTION IN CHOWTUPPAL MANDAL**

Sri Kapilavai Dileep Kumar,

Will the Minister for Forests, Environment, Science & Technology be pleased to state:

a) Whether it is a fact that Divis Pharma Laboratories is causing environment pollution in Chowtuppal Mandal, Nalgonda district which lead to agitation of local people recently; and

b) The measures being taken to protect the people and cattle from such pollution and action being taken against such companies?

MINISTER FOR FORESTS, SCIENCE & TECHNOLOGY (ENV) DEPARTMENT
(SRI VIJAYA RAMA RAJU)

a) no sir,

b) Does not arise.

శ్రీ బి. మోహన్ రెడ్డి : సమీక్షించడానికి ఇదేమన్నా ప్రాజెక్టా లేక ఆయకట్టా సార్? వారికి అర్హత లీవు ఉన్నది. సంపాదించుకున్న లీవు ఇవ్వడానికి ముఖ్యమంత్రిగారు అర్డరు ఇచ్చారు. దానిని మళ్లా సమీక్షించడమేమిటి? మేమేమన్నా అదనపు సౌకర్యాలు అడిగామా? నీరు, కరెంటుకు ఇచ్చామని చెబుతున్నారు. అర్హత ఉన్న సెలవు పెట్టుకోవడానికి ఉత్తర్వులు ఇచ్చారా? లేదా? ఇస్తే ఎందుకు అమలు పరచడం లేదు? అమలు పరిస్తే చాలా సంతోషం . స్ట్రైక్ పీరియడ్‌లో ఆన్‌డ్యూటీ అని ముఖ్యమంత్రే ఇచ్చారు.

(అంతరాయం)

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : దీనికి సంబంధించి నేను సమాధానం చెప్పాను. ఇంతకు మించి చెప్పడానికి ఏమీ లేదు.

శ్రీ బి. మోహన్ రెడ్డి : మళ్లా ఒకసారి చెప్పండి సార్.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : ఆ లేఖ ఉపసంహరించబడిన విషయాన్ని తెలియచేస్తున్నాను.

## CONSTRUCTION OF MID MANERU AND DUMMUGUDEM PROJECTS

LCQ No. (5159)18

Sri Pongulati Sudhakar Reddy,

Will the Minister for Major and Medium Irrigation be pleased to state:

a) The estimated cost for the construction of the Mid-Manaru and Dummugudem Projects; and

b) The present stage of these two projects?

MINISTER FOR IRRIGATION & CAD (PW.MAJ.IRR.III) DEPARTMENT
(SRI P. SUDARSHAN REDDY)

a) The estimated cost of Mid-Manair Project and Jyothi Rao Phule Dummugudem Nagarjunasagar Srujala Sravanthi Project is Rs.406.48 Crore and Rs.19,521 Crore respectively.

b) In the Mid-Manair Project, the progress achieved so far is 23.05% and in Dummugudem Project, the work of survey, investigation and preparation of design is under progress.

శ్రీ పొంగులేటి సుధాకర రెడ్డి (ఖమ్మం ) ః అధ్యక్షా, ఈ మిడ్ మానేరు రిజర్వాయర్, శ్రీరాంసాగర్ కాలువకు గుండె లాంటి పథకం. రూ.340 కోట్ల అంచనా వ్యయంతో 2009 సంవత్సరం సెప్టెంబరు నాటికి పూర్తి కావలసిన ప్రాజెక్టు కేవలం 23.5 శాతం మాత్రమే మంత్రిగారు ప్రోగ్రెస్ ఉందని చెబుతున్నారు. నాకు తెలిసిన సమాచారం ప్రకారం సెక్షన్ 61 ప్రకారం కాంట్రాక్టరుపై చర్య తీసుకోవలసి ఉన్నది. సెక్షన్ 60సి ప్రకారం వాళ్లకి ప్రీ క్లోజర్ అవకాశమిస్తూ మళ్లీ ఫ్రెష్ టెండర్లను పిలుస్తున్నట్లుగా మాకు తెలిసింది. దీంట్లో డిపార్ట్‌మెంట్ నిర్లక్ష్యం ఏమిటి? కాంట్రాక్టర్ యొక్క లోపభూయిష్టమైన విధానం ఏమిటి? ఈ విషయంలో ఎటువంటి చర్యలు తీసుకున్నారు? అగ్రిమెంట్‌లో లేకుండా 4లైన్ బ్రిడ్జ్‌కి రూ. 80 కోట్లు ఎక్సెస్ ఎందుకు చేయవలసి వచ్చింది? అఫీషియల్ పర్పస్‌కి రూ. 20 కోట్లు ఎందుకు ఖర్చు చేయవలసి వచ్చింది? అసలు కోటి రూపాయల పైన అంటేనే టెండరు పిలవాలి. రూ. 80 కోట్లు 4 లైన్ బ్రిడ్జ్ కొరకు ఒక హెడ్, రూ. 20 కోట్లు అఫీషియల్ పర్పస్‌కి ఇటీవల కాలంలో వచ్చింది. ఇది మిడ్ మానేరుకు సంబంధించింది. ఇకపోతే జ్యోతిరావు పూలే సుజల స్రవంతి ప్రాజెక్టు, ఇది దుమ్ముగూడెం నాగార్జున సాగర్ టెయిల్ పాండుగా పిలివబడే ఈ ప్రాజెక్టు మీద అనేక విషయాలపై అభ్యంతరాలను ప్రజా ప్రతినిధులు వ్రాస్తే ఇటీవల ప్రభుత్వం డిటైల్డ్‌గా పరిశీలించి టెక్నికల్‌గా ఫీజిబులిటీ ఉందని రిపోర్టు ఇచ్చింది. అలాంటి ఫీజిబులిటీ ఉన్నప్పుడు, ఖమ్మం, నల్గొండ జిల్లా ప్రాంతంలో కూడా ప్రజా ప్రతినిధులు ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చిన నేపధ్యంలో మీరు మా అనుమానాలు నివృత్తి చేయడానికి గాను వివరించడానికి స్పెషల్ మీటింగ్ పెడతారా? ఎప్పుడు పెడతారు? నేను పిఏసిలో మెంబరుగా ఉన్నాను,అనేక అంశాలు నా దృష్టికి రావడం జరిగింది. అసలు అగ్రిమెంట్‌లో లేనటువంటివి విషయాలు కూడా యాడ్ చేసినట్లు మాకు తెలిసింది. అటువంటి వాటిపై ఏమి చర్యలు తీసుకోబోతున్నారు? దీనిపై ప్రభుత్వానికి ఉన్న మెకానిజమ్ ఏమిటి? మిడ్ మానేరులో ఇంత డీవియేషన్ ఎందుకు వచ్చింది? రూల్ ఎందుకు అతిక్రమించారు ? బ్లాక్ లిస్ట్‌లో పెట్టవలసిన సంస్థను ఎందుకు పెట్టలేదు ? జ్యోతిరావు పూల్ దుమ్ముగూడెం ప్రాజెక్టుకు సంబంధించి ప్రజా ప్రతినిధులతో సమావేశం పెడతారా? అలాగే డీవియేషన్ జరిగిన విషయంలో అంచనాలను మించి ఇంటర్నల్‌గా కుమ్మక్కయిన వారిపై ప్రభుత్వం ఏమిచర్యలు తీసుకోబోతున్నారని తమ ద్వారా మంత్రిగారిని అడుగుతున్నారు.

శ్రీ పి. సుదర్శన్ రెడ్డి (బోధన్ ) ః మిడ్ చీమానేరు ప్రాజెక్టు 1997 లో రూ.406 కోట్ల 48 లక్షలకు టెండరు పిలవడం జరిగింది. దానిని కాంట్రాక్టరు రూ. 339.39 కోట్లకు టెండర్లు ఇచ్చారు. ఆ వర్కు కేవలం రూ.77.58 లక్షలకు గాను 23శాతం అయినది. దీనిని దృష్టిలో పెట్టుకొని కాంట్రాక్టరు పనిచేయడం లేదనే ఉద్దేశంతో క్లాజ్ సిలో క్లోజ్ చేయడం జరిగింది. క్లాజ్ సిలో క్లోజ్ చేస్తే రికవరీ ఏదైనా ఉంటే నామ్స్ ప్రకారం కాంట్రాక్టరు పైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

ఉ. 11.30

అదేవిధంగా, మిడ్ మానేర్ ప్రాజెక్టు గురించి సభ్యులు శ్రీ సుధాకర్ రెడ్డి చెప్పినట్లుగా, ఇది చాలా ఇంపార్టెంట్ ప్రాజెక్టు. ఫ్లడ్ కెనాల్‌కు సంబంధించి కేవలం ఒక నెల రోజులు లేక 10, 15 రోజుల వరకు వచ్చే నీటిని నిల్వ చేసుకోవడానికి ఈ ప్రాజెక్టును చేపట్టడం జరిగింది. ప్రస్తుతం వీటికి సంబంధించిన టెండర్లు ఏ స్థితిలో ఉన్నాయో, వాటికి సంబంధించిన అంశాలు సి.ఇ.ల దగ్గర ఉన్న వాటిని త్వరలోనే పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటాము. అదేవిధంగా గౌరవ సభ్యులు బ్రిడ్జిల గురించి అడిగారు, అక్కడ ఒక బ్రిడ్జి పోయిందని పేపర్లో

చూడడం జరిగింది. తప్పనిసరిగా అక్కడ ఒక బ్రిడ్జిని గానీ, బిల్డింగ్ వర్క్స్‌ను గానీ ఈ ప్రాజెక్టులో పెట్టకుండా, వాటికి సంబంధించి అధికారులకు తగిన ఆదేశాలు ఇస్తాము. అంతేగాకుండా, ఎక్సెస్‌కు సంబంధించిన వివరాలను సభ్యులు అడిగారు, 2005-06లో టెండర్లను పిలిచినప్పుడు ప్రాజెక్టు కాస్ట్ ఎంతైతే ఉందో, ఎస్కలేషియన్ కాస్ట్ పెరిగిందన్నారు, వాటికి సంబంధించి కూడా పరిశీలిస్తాము. ఈ విషయంలో ఇంకా ఏమైనా సందేహాలు సభ్యులకు ఉన్నట్లయితే, వారు మా ఆఫీసుకు వస్తే, వాటి గురించి పరిశీలించడం జరుగుతుంది. అదేవిధంగా దుమ్ముగూడెం ప్రాజెక్టు 2003-04 నుంచి జరుగుతున్నది. అది త్వరితగతిన పూర్తి అయ్యే విధంగా తగిన చర్యలు చేపడతాము. ప్రాజెక్టుకు సంబంధించి ఆ ప్రాంతంలో ఉన్న రెండు, మూడు జిల్లాల ప్రజాప్రతినిధులు, ముఖ్యమంత్రిగారికి, మాకు రిప్రజెంట్ చేస్తున్నారు. మా దృష్టిలో ఆ ప్రాజెక్టు బాగుందని అనుకుంటున్నాను. ఆ ప్రాంతంలో ఉన్నటువంటి ప్రజాప్రతినిధులతో ఒక మీటింగ్ పెట్టి, ఆ ప్రాజెక్టుకు సంబంధించిన అంశాల గురించి పరిశీలిస్తాము.

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి : ఈ ప్రాజెక్టుకు సంబంధించి మాకుకొన్ని అనుమానాలున్నాయి. ఎప్పటిలోగా ఆ ప్రాంత ప్రజాప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేస్తారు, అంతేగాకుండా, దుమ్ముగూడెం టేల్ పాండ్ మీద మాకు కొన్ని అనుమానాలున్నాయి. వీటిల్లో కొన్ని ఫీజిబులిటీ లేవనే అభిప్రాయాలు ఉన్నాయి. ఫీజిబులిటీ ఉంటే ముందు మమ్మల్ని కన్విన్స్ చేస్తే, మేము ప్రజలను కన్విన్స్ చేస్తాము. మీరే ఒప్పుకుంటున్నారు, ఫోర్ లైన్ బ్రిడ్జ్, రూ.80 కోట్లు, రూ.20 కోట్లు అఫీషియల్ పర్పస్‌కు. అంటే, దాదాపు రూ.100 కోట్లు ఎటువంటి టెండర్లు లేకుండా ఆఫీసర్లు ఎందుకు చేశారు, అలాంటి సాహసం ఎందుకు వచ్చింది? అలాంటి పరిస్థితులు ఎందుకు వచ్చాయి? ఒక వేళ చేస్తే, వారి మీద ఏం చర్యలు తీసుకున్నారు? రూ.390 కోట్లు ఉన్న ప్రాజెక్టు రూ.690 కోట్లు వరకు ఎందుకు వెడుతుంది? డీవియేషన్ ఉంటే ఒక రూ.100 కోట్లు ఉంటుంది. ఈ ప్రశ్నను వేయడానికి కారణం పి.ఏ.సీ. ద్వారా అనేక అంశాలను మా దృష్టికి వచ్చాయి. ఉన్నాయి. తప్పకుండా, మేము మళ్లీ సభకు వస్తాము, ఆఫీసులకు వెళ్ళి కూడా పరిశీలిస్తాము. గౌరవ మంత్రిగారిని కోరేదేమిటంటే, అంచనాలకు మించి వాళ్లల్లో వాళ్లు లోపాయకారీగా ఎందుకు టెండరు నోటీసు లేకుండా, మధ్యలో ఎందుకు అడిషన్ చేశారు, చేస్తే ఆ ఆఫీసర్ మీద ఏమి చర్యలు తీసుకున్నారు? వాటి మీద action taken report ఏది? దీని మీద ఫలానా వ్యక్తి మీద డీవియేషన్ జరిగిందని, ఈ ప్రకారం యాక్షన్ తీసుకున్నామని, వారి ద్వారా ఇంత రికవరీ చేశామని, ఇది ప్రభుత్వం యొక్క సొమ్మును కాపాడామని మీ ద్వారా గౌరవ మంత్రిగారి ద్వారా నేను ఆశించే జవాబు అధ్యక్షా. It is in the interest of the public.

శ్రీ పి. సుదర్శన్ రెడ్డి : అధ్యక్షా, ఇది ఎస్టిమేషన్ లెవెల్‌నో ఉంది. ఇది ఇంకా సి.ఇ.ల వద్దే ఉంది, వారి ఇన్‌స్పెక్షన్ అయిన తరువాత, మా దగ్గరకు వస్తుంది. గౌరవ సభ్యులు చేసిన సూచనలను దృష్టిలో పెట్టుకుని ఎక్కడా ఒక్క రూపాయి ఎక్సెస్ రానివ్వకుండా, నార్మ్స్ ప్రకారం అన్నీ చేస్తాము...

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి : అధ్యక్షా, ఇదంతా అవసరం లేదు, ఒక వేళ డీవియేషన్స్ ఉంటే, డీటైల్డ్ ఎంక్వైరీ చేయిస్తామని మంత్రిగారిని చెప్పమనండి. మీరు సమగ్ర దర్యాప్తు చేసి, ఇందులో కారకులు ఎవరో, వారి మీద చర్యలు తీసుకుంటారేమో గౌరవ మంత్రిగారిని చెప్పవలసిందిగా మీ ద్వారా మేము వారిని అడుగుతున్నాము.

శ్రీ పి. సుదర్శన్ రెడ్డి : అధ్యక్షా, తప్పనిసరిగా డీటైల్డ్ ఎంక్వైరీ చేయించి, తగిన చర్యలు తీసుకుంటాము.

MR. CHAIRMAN: At the request of the Member, L.C.Q. No. 5087 (19) is postponed.

<u>గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలలు</u>

ప్రశ్న నెం. (5144)20

డా. రాయపాటి శ్రీనివాస్,
కె.ఎస్. లక్ష్మణరావు,

గౌరవనీయులైన గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) సాధారణంగా రాష్ట్రంలో, ముఖ్యంగా గుంటూరు జిల్లాలో ఉన్న గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలల సంఖ్య ఎంత ;
ఆ) గుంటూరు జిల్లాలో గిరిజన జనాభా ఎక్కువగా ఉన్న ప్రాంతాలలో గిరిజన సంక్షేమ పాఠశాలలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ఉద్దేశిస్తున్నదా?

గౌరవనీయులైన గిరిజన సంక్షేమ శాఖ మంత్రి (శ్రీ పి. బాలరాజు)

అ) రాష్ట్రంలో గురుకులం క్రింద 77 గిరిజన సంక్షేమ నైవాసిక పాఠసాలలు పనిచేస్తున్నాయి. అందులో గుంటూరు జిల్లా, నాగార్జున సాగర్‌లో ఒక (1) గిరిజన సంక్షేమ నైవాసిక పాఠసాల పని చేస్తున్నది.
ఆ) ప్రస్తుతం అట్టి ప్రతిపాదన ఏదీ లేదు.

శ్రీ కె.ఎస్. లక్ష్మణ రావు (కృష్ణా, గుంటూరు) : అధ్యక్షా, రాష్ట్రంలో 77 గిరిజన పాఠశాలల్లో గుంటూరు జిల్లాలో ఒకటే ఉన్నది. అది కూడా చెంచుల కోసం. మేము అడిగేది 10 మండలాలలో ట్రైబల్స్ ఎక్కువగా ఉన్నారు కాబట్టి, ఆ ప్రాంతంలో ఒక గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలను పెట్టవలసిందిగా మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ పి. బాలరాజు (పాడేరు) : అధ్యక్షా, రాష్ట్రం మొత్తంలో ఉన్నటువంటి 77 గిరిజన గురుకుల పాఠశాలల్లో అక్కడ ఉన్నటువంటి జనాభా ప్రాతిపదిక మీద, అక్కడ ఉన్న అవసరాల మేరకు ఆ రోజున ప్రతిపాదించి ప్రారంభించడం జరిగింది. ఇప్పుడు పెరిగిన అవసరాల దృష్ట్యా మరికొన్ని పాఠశాలలను నెలకొల్పాలని శాఖా పరంగా ఆలోచన చేస్తున్నాము. వచ్చే విద్యాసంవత్సరంలో పాఠశాలలు, కళాశాలలను కూడా ప్రతిపాదించే విధంగా తగిన చర్యలు తీసుకుంటామని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

MR. CHAIRMAN: Now, the House is adjourned for 20 minutes for Tea Break.

`

(Then the House adjourned at 11.37 a.m.)

12.20pm

MR. CHAIRMAN: Now, item No. II of the Agenda.

**PAPERS LAID**

1. A copy of the Audit Report of the Andhra Pradesh State Financial Corporation for the year 2009-2010, as required under Section 619-(2) of the Companies Act, 1956.
2. A copy of the 33rd Annual Report of the Andhra Pradesh State Seeds Development Corporation Limited for the year 2009-2010, as required under Section 619-A(2) of the Companies Act, 1956.
3. A copy of the 23rd Annual Report of the Andhra Pradesh Beverages Corporation Limited for the year 2009-2010, as required under Section 619-(3) of the Companies Act, 1956.

MR. CHAIRMAN: Now, I will take up the Petitions.

శ్రీ జి. తిప్పేస్వామిః అధ్యక్షా, అనంతపురం జిల్లాలో ఉద్యానవన శాఖకు సంబంధించి రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వం నుండి నిధులు వచ్చాయి. లబ్ధిదారులకు ఆ మొత్తాన్ని చేరకుండా అక్కడున్న అధికారులు దుర్వినియోగం చేసారు. దానికి సంబంధించి వెంటనే విచారణ జరిపి ప్రజలకు, రైతులకు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని తమ ద్వారా కోరుతున్నాను.

( పిటీషన్‌ను అందచేయడం జరిగింది )

శ్రీ దాడి వీరభద్రరావుః అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్ స్టేట్ అన్‌ఎంప్లాయిడ్ హెల్త్ అసిస్టెన్స్ సొసైటీ ఒక పిటీషన్‌ను సమర్పించారు. పిటీషన్ కమిటీకి దానిని రెఫర్ చేయవలసిందిగా కోరుతున్నాను.

( పిటీషన్‌ను అందచేయడం జరిగింది )

శ్రీ టి. భానుప్రసాద్ః అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్ శాసనసభలో డా.జయప్రకాష్ నారాయణగారు చేసిన వ్యాఖ్యలపై ప్రివిలేజ్ కమిటీకి రెఫర్ చేయవలసిందిగా కోరుతూ, దీనిని తమకు పంపిస్తున్నాను.

( పిటీషన్‌ను అందచేయడం జరిగింది )

శ్రీ దాడి వీరభద్రరావుః అధ్యక్షా, జయప్రకాష్ నారాయణగారి మీద ప్రివిలేజ్ మోషన్ పెట్టవలసిన అవసరం ఉందని అనుకోవడం లేదు. గౌరవ సభ్యులు ఎందుకు పెడుతున్నారో? అసలు జరిగిన సంఘటన జరిగిపోయింది. గవర్నర్‌గారి మీద ఒక శాసనసభ్యులు ఆరోపణ చేసారు. బాస్టర్డ్స్అన్నారనీ, ఇంకేదో తిట్లు

తిట్టారని అన్నారు. సభలో అందరమూ ఉన్నాము. వారు ఆరోపణ చేసిన ప్రకారంగా గవర్నర్‌గారు ఆ మాట అనలేదు. గౌరవ సభ్యులు అక్కడ ఉన్నారు. కాబట్టి దానిని మనం ఎండార్స్ చేయలేము. ఒక కాన్‌స్టూషనల్ అథారిటి మీద అటువంటి ఆరోపణ చేయడం సరైన పద్ధతి కాదు. మన పరిపాలనని డీగ్రేడ్ చేసామనే పరిస్థితి వస్తుంది. జయప్రకాష్ నారాయణ మీద దాడి చేయడం సరైన విధానం కాదని మనం కూడా సభలో చర్చించుకున్నాము. జయప్రకాష్ నారాయణగారు మన సభ్యులు కాదు. ఆ సభకి సంబంధించిన సభ్యులు. వారి గురించి మనం ప్రివిలేజ్ మోషన్ పెట్టవలసిన అవసరం లేదు. జాయింట్ సెషన్ అయినా కూడా ఆ అవసరం లేదు.

శ్రీ కె. యాదవ రెడ్డి: వారి మీద జరిగిన దాడిని అందరం ఖండించాము. సభ్యులను అగౌరవ పరుస్తూ, వారేదో గుండా ఎలిమెంట్స్ అనే పదాలు వాడినట్లుగా రికార్డులలో ఉంది. అలా అంటే వారు ఆ పదాలను విత్‌డ్రా చేసుకోవాలి. లేనట్లయితే ప్రివిలేజ్ కమిటికి రెఫర్ అయినా చేయాలి. అది జాయింట్ సెషన్ కాబట్టి చెప్పడం జరిగింది.

శ్రీ పొంగులేటి సుధాకరరెడ్డి : అధ్యక్షా, పాలడుగు వెంకట్రావుగారి మీద కూడా దాడి జరిగింది. గవర్నర్‌గారి మీదకానీ, ఇతరుల ఎవరి మీద కూడా అటువంటి భౌతిక దాడులను సమర్థించము. కానీ జయప్రకాష్ నారాయణగారితోసహా ఇతర ప్రజా ప్రతినిధుల మీద జరిగిన దాడిని ఎవరూ సమర్థించరు. లెజిస్లేచర్ వ్యవస్థను ఆయన చర్చిల్‌తో పోల్చి, భారతదేశానికి స్వాతంత్ర్యం రావడం చాలా అన్యాయం, కొట్టుకు చస్తారని బానిస బ్రతుకు బ్రతకమని చెబుతున్నారు. ఆ విధంగా మాట్లాడి స్వాతంత్ర్య సమర యోధులను కించపరచారు. కొందరి మీద దాడి జరిగింది. దాడులను ఎవరూ సమర్థించరు. తమరి మీద కూడా దాడి జరిగింది. ఒక రోజు ప్రొసీడింగ్స్‌ని పోస్ట్‌పోన్ చేయవలసి ఉండింది. కాని కాలేదు. వారన్న పదప్రయోగాలకు సిగ్గుతో తలవంచుకుంటున్నాము. అవినీతిపరుల అడ్డాఅనీ, అసాంఘిక శక్తుల అడ్డాఅని ఈ విధంగా ప్రజాప్రతినిధులపై ఆ పదాలను ఉపయోగించడం సరికాదు. ఇది పెద్దల సభ. అందరికి గౌరవం ఉంది. జాయింట్ సెషన్‌లో రాజ్యాంగ ప్రతినిధి స్పీకర్, ఛైర్మన్‌గారి సమక్షంలో జరిగిన తరువాత వారు ప్రాంగణంలో మాట్లాడారు. ప్రజా ప్రతినిధులు అసహ్యించుకునే విధంగా సిగ్గుతో తలవంచుకునే విధంగా అన్నారు. ఆ భాషా ప్రయోగం, వారు ఉపయోగించిన పదజాలం గురించి మాకు ఉన్న హక్కు దృష్ట్యా ప్రివిలేజ్ కమిటీకి రెఫర్ చేయమన్నారు. ఎవరినీ కొట్టడానికి వీలు లేదు. దానికి సంబంధించి ఎవరికయినా, ఎల్‌ఓపికి, ఎవరికి అభ్యంతరం లేదు. వారి మీద దాడిని సమర్థించడం లేదు. పెద్దాయన పాలడుగు వెంకట్రావుగారి మీద కూడా దాడి జరిగింది. వారు మాట్లాడిన మాటలకు, ఆ పద ప్రయోగాలను గురించి అంటున్నాము. వారు ఆ పదాలను విత్‌డ్రా అయినా చేసుకోవాలి, లేదంటే ఏదయినా చర్య తీసుకోవాలనే మా ప్రయత్నం.

శ్రీ దాడి వీరభద్రరావు: అధ్యక్షా, ఇది ప్రివిలేజ్ మోషన్‌కి అట్రాక్ట్ కాదు. సభ్యుల విధి నిర్వహణలో ఏదేని భంగం కలిగితే అది ప్రివిలేజ్ మోషన్ ఇవ్వడానికి అట్రాక్ట్ అవుతుంది. సభ్యుల గౌరవానికి భంగం కలగడం అంటే శాసన సభ్యులు, శాసన మండలి సభ్యులు బయట రకరకాలుగా మాట్లాడుతూ ఉంటారు. దానికి అంతం ఉండదు. అలా ప్రతి వారు మాట్లాడితే వాటన్నింటిని మీద ప్రివిలేజ్ మోషన్ పెడితే అది సరి కాదు. ప్రతి విషయాన్ని ఇష్యూ చేసి ఎక్కడ పడితే అక్కడ చేయడం సిస్టం కాదు. జయప్రకాష్ నారాయణ్‌గారు ఒక ఇన్సిడెంట్‌ని దృష్టిలో పెట్టుకొని నష్టపోయారు, ఆయన దెబ్బ తిన్నారు కాబట్టి ఆయన అన్నారు. దానికి తప్పు ఏమిటి? గాంధీ గారు తెచ్చిన ప్రజాస్వామ్యం ఈ విధంగా అయిందని, అనేకసార్లు మనం అనుకొన్నాము.

దానికి ప్రివిలేజ్ మోషన్ పెట్టాలా? స్వాతంత్ర్యం వచ్చింది. మనం రౌడీలుగా,గుండాలుగా ఉండరాదనే పదాలు రాష్ట్ర ప్రజలు చెబుతున్నారు. అది మనందరం సిగ్గుపడే విధమని అందరికి తెలుసు. ఇంకా దానిని రచ్చ చేయడం ఎందుకు? దయచేసి తెంగాణా ప్రాంతమనీ, ఆంధ్ర ప్రాంతమని రాజకీయాలు ఇక్కడ రానివ్వవద్దు. ఇంతవరకూ పెద్దల సభలో అటువంటివి రాలేదు. అటువంటి విబేధాలు ఇక్కడ లేవు. అటువంటి విబేధాలు రాకుండా చేయాలని కోరుతున్నాను. అటువంటివాటిని ప్రోత్సహించవద్దని, వాటిని కంట్రోల్ చేయాలని కోరుతున్నాను.

MR. CHAIRMAN: Right Sir, I will examine this.

శ్రీ దాడి వీరభద్రరావుః అధ్యక్షా, హరీష్‌రావుగారి మీద ప్రివిలేజ్ మోషన్ పెట్టమనండి. ఆంధ్ర, తెలంగాణా ఫీలింగ్స్ లేకుండా పెట్టమనండి హరీష్‌రావుగారు గవర్నర్‌గారి మీద చేసిన స్టేట్‌మెంట్ మీద ప్రివిలేజ్ మోషన్ పెట్టమనండి . జయప్రకాష్‌గారి మీద ప్రివిలేజ్ మోషన్ పెట్టమంటున్నారు. తెలంగాణా వారి మీద పెట్టరా? గవర్నర్‌గారిని తన్నారు.....

( అంతరాయం )

అంతకన్నా ఏమిటి? మిస్‌హ్యాండిలింగ్ చేయడానికి ప్రయత్నించారు..

(అంతరాయం )

దయచేసి వారు ఇచ్చిన దానిని అలా చేయవద్దు. ఈ విబేధాలు లేకుండా చేయాలి.

MR.CHAIRMAN: Please kindly take your seats. Have my word, I got the papers. I will go through it and take a decision.

శ్రీ టి. శ్రీనివాసులుః అధ్యక్షా, రెండు నిమిషాలు ఇవ్వండి..

మిస్టర్ ఛైర్మన్ః తమరు పెద్దలు. ఇది పెద్దల సభ. That is not a House of Legislature where there are no elders. Those who speak, those who preach and practice hatred and violence are not elders. This is enough and understood my point. గవర్నర్‌గారిని రిసీవ్ చేసుకొన్న వారిలో నేను, డెప్యూటీ స్పీకర్, సెక్రరీ, లెజిస్లేచర్ అందరూ ఉన్నారు. వారు నోరు విప్పి చెప్పింది లేదు. Through out speech, he was calm and quite till he leave.

మ. 12.30

ఏదైతే న్యూస్ అయిటమ్ వచ్చిందో అది false. That was fabricated, baselss and truthless. ఒక్క పదం కూడా వారి నోటి నుండి రాలేదు.

(అంతరాయం)

శ్రీ పాలడుగు వెంకట్రావ్ : వారిపై ఏదైనా యాక్షన్ తీసుకోవాలి. (మైక్ లేకుండా ప్రస్తావించారు)

మిస్టర్ ఛైర్మన్ : పాలడుగువెంకట్రావు గారు కూడా అక్కడ ఉన్నారు. He was also hit. Deputy Chairman గారు he was also hit. ఆయన నాతో అన్నారు. 'నేను విక్టిమ్‌ని.0 నేను ఇంతవరకు నోరు తెరవలేదని' అన్నారు. వెంకట్రావు గారు కూడా వారి గురించి చెప్పలేదు. He said in so many words. గాయమైన తరువాత నాకు బ్లీడింగ్ వస్తుంటే, ఇంకా ఇక్కడే కూర్చున్నారేం, ఆసుపత్రికి వెళ్లండని రిమైండ్ చేసిందే వారు.

(అంతరాయం)

శ్రీ కె.యాదవ రెడ్డి : మీడియా పాయింట్‌లో జయప్రకాష్‌నారాయణ్‌గారు మాట్లాడారు.

మిస్టర్ ఛైర్మన్ : I got the papers. అది కూడా వచ్చింది, కాబట్టి, I will examine it and take a decision. Leave it here. Now, item No. III of the Agenda i.e. Discussion on Motion of Thanks on Governor's Address.

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి : అధ్యక్షా, మీద్వారా తెలియజేసేదేమంటే, రాజ్యాంగ ప్రతినిధి ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని రిప్రజంట్ చేస్తూ, వారు ఉభయ సభలను ఉద్దేశించి ప్రసంగించిన వ్యవహారంలో తెలంగాణా ప్రాంతంలో ప్రజల ఆకాంక్ష, ప్రజా ఉద్యమం, సహాయ నిరాకరణ జరుగుతున్న నేపథ్యంలో వారు వారి ప్రసంగంలో కనీసం కేంద్ర ప్రభుత్వ నిర్ణయానికైనా కట్టుబడి ఉంటామన్న ఒక్క మాటనైనా ఎక్కడా ప్రస్తావించకపోవడం బాధాకరం. వారు ప్రసంగించేప్పుడు నేను సభలో లేను.

MR.CHAIRMAN : Sudhakar Reddy Garu, there is a procedure. I got the name and you can also take part.

(అంతరాయం)

శ్రీ కె. యాదవరెడ్డి : ఇటువంటి పరిస్థితుల్లో మేము ఒప్పుకోం.

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి : ఇంత పెద్ద వ్యవహారం జరుగుతున్నప్పుడు, హోం శాఖ మంత్రి నుండి డిసెంబర్ 9వ తేదీన ప్రకటన వచ్చిన తరువాత, చాలా రెస్పాన్సిబుల్ ప్రజా ప్రతినిధిగా మీ దృష్టికి తెచ్చేదేమంటే, తెలంగాణా విషయంలో కేంద్ర ప్రభుత్వం ఎక్సర్‌సైజ్ చేస్తున్న నేపథ్యంలో, శ్రీకృష్ణ కమిటీ నివేదికను ఇచ్చిన తరువాత, చిన్న పదాన్ని కూడా గవర్నర్ గారి ప్రసంగంలో చెప్పకపోవడం చాలా దురదృష్టకరమని చెపుతున్నాను. మా బాధను మీతో చెపుతున్నాము. గవర్నర్ గార్ని కించపరచడం కాదు. ఆయన రాజ్యాంగ ప్రతినిధే. మేము కూడా కొద్దో గొప్పో రాజ్యాంగం గురించి తెలిసిన వ్యక్తులం. గవర్నర్ గార్ని గౌరవిస్తాం. కానీ, వారి ప్రసంగంలో ఇంత పెద్ద కనీసం ఒక్క మాట కూడా ప్రస్తావించక పోవడం శోచనీయం. ఎంతో మంది విద్యార్థులు త్యాగం చేశారు. పది జిల్లాల ప్రజల ఆకాంక్షను ఆయన చెప్పకపోవడం దురదృష్టకరం.

(అంతరాయం)

MR. CHAIRMAN : Nothing will go on record. అసలు డిస్కషనే దానిపైన. ఆయనను మాట్లాడనివ్వండి.

(అంతరాయం)

శ్రీ కె. యాదవరెడ్డి : ఆ అంశం గవర్నర్‌గారి ప్రసంగంలో చేర్చలేదు. ఇక ఈ డిస్కషన్ ఎందుకు. ఇంత పెద్దఎత్తున ఉద్యమం జరుగుతుంటే చీమ కుట్టినట్లుగా కూడా లేదు. దాని గురించి ఇక్కడ చర్చించవద్దా? అమెండ్‌మెంట్స్ తీసుకు వచ్చి ప్రసంగంలో ఇన్‌కార్పొరేట్ చేయండి. తెలంగాణా అంశం లేని చర్చ ఎందుకు ? నాలుగు కోట్ల ప్రజల ఆకాంక్షను ప్రసంగంలో పొందుపరచకపోతే ఎట్లా? ఏ రకంగా చర్చిస్తాం.

మిస్టర్ ఛైర్మన్ : యాదవరెడ్డి గారు, మీరు దయచేసి కూర్చోండి.

శ్రీ కె.యాదవరెడ్డి : తెలంగాణా అంశాన్ని పొందుపరుస్తారా? లేదా? చెప్పండి. అప్పటి వరకు చర్చించేదే లేదు.

శ్రీ నారదాసు లక్షణ్ రావు : 54 సంవత్సరాల పోరాటాన్ని గవర్నర్‌గారి ప్రసంగంలో ప్రస్తావించలేదు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణా ఇస్తామని హామీ ఇచ్చింది.

(అంతరాయం)

మిస్టర్ ఛైర్మన్ : సుధాకర్‌రెడ్డి గారు, మీకు అవకాశం ఇస్తాను, మాట్లాడవచ్చని చెప్పాను. దేనికైనా ఒక పద్ధతి ఉంటుంది కదా. మీరు మాట్లాడండి ఎవరికీ అభ్యంతరం లేదు.

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి : ఇప్పటికైనా గవర్నర్‌గారి ప్రసంగంలో తెలంగాణా అంశాన్ని చేర్చే అవకాశం ఉందా? లేదా? ప్రజల ఆకాంక్షనే మేం వెళ్లబుచ్చుతున్నాం.

(అంతరాయం)

శ్రీ కె.యాదవరెడ్డి : తెలంగాణా అంశాన్ని ఇన్‌కార్పొరేట్ చేసే అవకాశం ఉంటే చేయండి. ఇన్‌కార్పొరేట్ చేయకపోతే ఇంక చర్చించేదేమి ఉంటుంది. We will protest Sir.

మిస్టర్ ఛైర్మన్ : ప్రొటెస్ట్ చేస్తే ఫర్వాలేదు.

శ్రీ బి. మోహనరెడ్డి : అధ్యక్షా, మీకు చాలా అనుభవం ఉంది కదా. ఇప్పుడు తెలంగాణా అంశం ఉంది.

మిస్టర్ ఛైర్మన్ : మోహన్‌రెడ్డి గారూ, నేను చాలా సంవత్సరాల నుండి పని చేశాను. గవర్నర్ గారి ప్రసంగం సభ ముందు రావడం, దానిపై చర్చ జరగడం, తీర్మానంపై ధన్యవాదాలు తెలియజేస్తూ పంపడం

జరుగుతుంది. కానీ గవర్నర్ అడ్రెస్ అన్నది prepared both by the Government and by the Cabinet.

(అంతరాయం)

శ్రీ టి. భాను ప్రసాదరావు : మా జిల్లాల ప్రజల ఆకాంక్షను ....

(అంతరాయం)

శ్రీ కె. రోశయ్య ( నామినేటెడ్ ) : అధ్యక్షా, గవర్నర్ గారు ప్రసంగం చేయడం అయిపోయింది. ప్రింటెడ్ స్పీచ్ కాపీలు మన దగ్గర ఉన్నాయి. దీంట్లో ఉన్న అంశాలు ఏమిటి? ఏవేవి ప్రస్తావన చేయాల్సి ఉండేది. ఏవి ప్రస్తావన చేయలేదు. వేటికి ప్రాధన్యత ఉంది, వేటికి ప్రాధాన్యత లేదు. ఇంకా ప్రజల అవసరాలు ఎట్లా ఉంటాయి? ఏమిటి? అనేది during the course of discussion గౌరవ సభ్యులంతా వారి వారి అభిప్రాయాలు చెప్పవచ్చు. ఇప్పుడైనా గవర్నర్ గారి ప్రసంగంలో చేర్చండని మన మిత్రులు ఎవరో అన్నారు. నాకు తెలిసినంత వరకు మనకున్న ప్రొసీజర్ ప్రకారంగా, గవర్నర్ గారి ప్రసంగం డెలివరీ అయిన తరువాత, ఆయనకు ధన్యవాదాలు చెప్పడమో, లేక ధన్యవాదాలు చెప్పే సందర్భంలో అమెండ్‌మెంట్ చేయడానికి అవకాశం ఉంటుంది. కానీ, ఆ స్పీచ్‌లో ఇప్పుడు చేర్చడం కానీ, డిలీట్ చేయడం కానీ ఉంటుందని నేను అనుకోను.

(అంతరాయం)

డిస్కషన్ తరువాత రిజొల్యూషన్ చేసేప్పుడు మీరు వారిని అభినందిస్తారా? లేక అభిశంసిస్తారా? లేదు ఒక మాట ఏదైనా చెపుతారా? అన్నది ఆ టైమ్‌లో వస్తుంది. ఇప్పుడు, డిస్కషన్ జరుగుతున్న సమయంలో ఇది చేర్చండి అంటే, నాకు తెలిసినంత వరకు చేర్చడానికి గానీ, డిలీట్ చేయడానికి గానీ, అవకాశం ఉండదు. మన సభను సజావుగా జరుపుకొనే ప్రయత్నం చేద్దాం. ఈ సభలో చర్చించుకోడానికి ఛైర్మన్ గారు సమయాన్ని ఇస్తారు. గౌరవ సభ్యులంతా సమయాన్ని తీసుకొని వారి అభిప్రాయాలను క్షుణ్ణంగా ఏ ఏ అంశాలు ప్రస్తావించాలని ఆశిస్తున్నారో వాటిని ప్రస్తావించి వాటి పరిష్కార మార్గాలు అన్నీ చెప్పవచ్చు. During the course of the discussion ఇవన్నీ రికార్డ్ అవుతాయి. ఈ రికార్డెడ్ స్పీచ్‌ని గవర్నర్‌గారు చూసుకొంటారు. ఛైర్మన్ గారు చెప్పినట్లు speech will be prepared by the Government. ప్రభుత్వం ప్రతి incidentని చెప్పడం కాకపోయినా, ప్రధానమైన incidentsని సందర్భాన్ని మెన్షన్ చేసి ఉండాలి.

12.40

అది ఎవరికైనా సరే, ప్రత్యేకమైన తెలంగాణ డిమాండు ఇంత తీవ్రంగా ఉంటే దాని గురించి మెన్షన్ చేయలేదని గానీ, లేక స్కాలర్‌షిప్స్‌గానీ, ఇంకేమైనా ఇలాంటి అంశాలు ఉంటే మనం మాట్లాడే సందర్భంలో మాట్లాడొచ్చు, చెప్పొచ్చు, గవర్నమెంటు నోటీసుకు తీసుకువెళ్లొచ్చు. అంతేగానీ, ఈ దశలో అంటే ప్రారంభంలోనే డిస్కషన్‌లో ఈ ఎడ్రస్‌లో ఇప్పుడు చేర్చండి, ఈ ఎడ్రస్‌లో దీనిని తీసేయండని మనం చెప్పేదానికి గానీ, చేసేదానికిగానీ ఆస్కారం ఉంటుందని నేను అనుకోను. దయచేసి మన ప్రోసీడింగ్స్‌ను జరుపుకుందాం. మీరు అర్థవంతమైన సలహాలను ఎన్ని ఇచ్చినా అవన్నీ గవర్నమెంటు పరిశీలన చేయాలి. తప్పకుండా the Government will take note of all the views expressed here.

మిస్టర్ ఛైర్మన్ ః రాజేంద్ర ప్రసాద్ గారూ మాట్లాడండి......

(అంతరాయం)

శ్రీ పొంగులేటి సుధాకర్‌రెడ్డి ః ఇన్ని వేల మందితో ఇంత జరుగుతుంటే దానికి సంబంధించిన మెన్షన్ కూడా లేదనేదే మా బాధ.

మిస్టర్ ఛైర్మన్ ః కంటిన్యూగా ఇంటరప్షన్ అంటే ఎట్లా? అసలు ఇంటరప్షన్స్‌కే అవకాశం లేదు. అయినా అది మీ ఫీలింగ్. I know your feeling that is why I wanted to accommodate your feelings here on record.

శ్రీ కె.యాదవ రెడ్డి ః అధ్యక్షా, ఇది గవర్నమెంటు ప్రిపేర్ చేసిన స్పీచ్ కాబట్టి, గవర్నమెంటు తరఫున తెలంగాణ విషయంలో క్యాటగారికల్ అష్యూరెన్స్ ఏమైనా చేస్తారా అనేది చెప్పడంలో తప్పేముంది అధ్యక్షా?

డా.కె.రోశయ్య ః చేర్చడం ఉండదు.

శ్రీ కె.యాదవ రెడ్డి ః చేర్చకుంటే మరి అది ఎట్లా అవుతుంది సార్? చేర్చే అవకాశం లేకపోతే మాత్రం we will protest.

Mr. CHAIRMAN: That is why time was allowed to give our amendment. అమెండ్‌మెంట్ చేయడానికి ఏదైనా ఉంటే సభ ముందుకు తీసుకు రావాలి, సమయం ఇవ్వాలి.

శ్రీ కె.యాదవ రెడ్డి ః చర్చ జరిగినంత వరకు పెట్టవచ్చు కదా! సార్ అమెంట్‌మెంటు ముందే మీరు కంప్లీట్ చేసి, తరువాత సెషన్ అయిన తరువాత ఎట్లా చేస్తారు సార్?

మిస్టర్ ఛైర్మన్ ః హౌస్ అడ్రస్ అయిన తరువాత, హౌస్‌లో జాయింట్ సెషన్ అయిన తరువాత హౌసులో ప్రకటించి బిల్లులో మరలా కూడా అడ్రస్ ఇక్కడ సర్క్యులేట్ అయిన తరువాత మనం ఒక టైమిచ్చి, announcement came from Chair. ఇంత సమయం లోపల అమెండ్‌మెంట్స్ ఇవ్వొచ్చని చెప్పిన తరువాత ఆ సమయం లోపల వచ్చేవిధంగా చూస్తాం. ఆ సమయం ప్రకారం అమెండ్‌మెంటు ఆరోజున ఇవ్వకుండా ఇప్పుడిస్తామంటే రూల్ అలౌ చేస్తుందా?

శ్రీ టి.భానుప్రసాదరావు ః అధ్యక్షా, రోశయ్యగారు మాట్లాడుతూ ప్రధానమైన అంశాలను మాత్రమే చేరుస్తారని చెప్పారు. అంటే ఇది ప్రధానమైన అంశం కాదా అధ్యక్షా? ఒకవేళ ప్రభుత్వం గుర్తించడం లేదని చెప్పదల్చుకున్నట్లయితే చెప్పనివ్వండి మాకేమి అభ్యంతరం లేదు.

డా.కె.రోశయ్య ః ఈ రకమైన పెడర్థాలను తీస్తే నా లాంటి వాడు ఇక్కడ కూర్చొని మాట్లాడటం కూడా అనవసరం. అధ్యక్షా, నేను మౌనంగా కూర్చున్నాను. మీరే ఒక్క మాటలో మీ అభిప్రాయం చెప్పమన్నారు.

శ్రీ కె.యాదవ రెడ్డి : మిమ్మల్ని ఏమి అనడం లేదు సార్, ప్రభుత్వాన్ని అడుగుతున్నాము.

డా.కె.రోశయ్య : దయచేసి వారేమన్నారో వినండి. రోశయ్య గారు ఏమన్నారు – ప్రధానమైన అంశాలను చేర్చాలన్నారు – ఇది ప్రధానమైన అంశం అవునా కాదా తేల్చమంటాడేమిటీ.. నాకేమి సంబంధమండీ?

శ్రీ కె.యాదవ రెడ్డి : ఇది ప్రభుత్వం తేల్చాల్సింది సార్.

డా.కె.రోశయ్య : దయచేసి సభాగౌరవాన్ని కాపాడుకుందాం. ఇది పద్ధతి కాదు. హుందాగా చర్చలు జరుపుకుందాం. ఎవరికుండే అభిప్రాయాలు, భావ ప్రకటన స్వేచ్ఛ వారికి ఉంటుంది. అలాంటివి ప్రతి ఒక్కరికీ ఉంటాయి. నిబంధనల ప్రకారంగా, ఎవరి భావాలను ఏ రూపంలోనైనా సభ ముందుకు తీసుకురావడానికిగానీ, మెన్షన్ చేయడానికి గానీ, హైలైట్ చేయడానికిగానీ అవకాశం ఉంటుంది. ఆ అవకాశాలను వాడుకుందామన్నాను. కానీ, ఈ సమస్య ప్రధానమైనది కాదని గానీ, మరొక అంశం ప్రధానమని గానీ నేను చెప్పలేదు. ప్రొసీజరల్‌గా గవర్నర్‌గారి ప్రసంగం ముగిసిన తరువాత ఈ దశలో దాని పైన అమెండ్‌మెంటు పెట్టడం గానీ, తీసేయడం గానీ సాధ్యంకాదు. At the end మనం ధన్యవాదాలు తెలిపే తీర్మానంలో మీ అభిప్రాయాలేమైనా ఉంటే చెప్పొచ్చనే మాటే మనవి చేశాను.

శ్రీ కె.యాదవ రెడ్డి (రంగారెడ్డి) : నేను అదే అన్నాను సార్. మీరు చెప్పిన దానితో మేము పూర్తిగా ఏకీభవిస్తున్నాం. దీనిలో ఒకటే అంశం. ప్రభుత్వం తయారు చేసిన రిపోర్ట్ ఇది. వారి దృష్టికి అప్పుడు తేకపోతే ఇప్పుడైనా చేర్చే అవకాశముందా? Let the Government come out with the categorical statement. మాకు మాత్రం చాలా ముఖ్యమైన అంశం సార్. తెలంగాణ ఇష్యూ ఇంత.. ఈ స్టేజ్‌లో ఉన్నప్పుడు కూడా దానిని లెక్కచేయకుండా ఇంత చులకన భావంతో, దానిని ఇగ్నోర్ చేసే పరిస్థితులుంటే మాత్రం we will not go into the part of it, we will protest Sir. Let the Government take a decision on it.

శ్రీ పాలడుగు వెంకటరావు : అధ్యక్షా, ఇప్పుడు సభ్యులు శ్రీ కె.యాదవ రెడ్డి గారు, సుధాకర్‌రెడ్డిగారు వ్యక్తం చేసిన ఆవేదన, ఇది అందరి సభ్యుల్లో కూడా ఉంది, బయట కూడా ఉంది, అందులో అనుమానం లేదు. ఇది గవర్నమెంటు రిపోర్టులో గవర్నర్‌గారి ద్వారా రాలేదు అనేటువంటి మాట. దీనికి కావాలంటే రేపు మళ్లీ సభలో చర్చ అయిన తరువాత మీరు అమెండ్‌మెంటు మూవ్ చేయవచ్చు, దానికి గవర్నమెంటు ఒప్పుకుంటుందా లేదా అనేది అప్పుడు డిసైడ్ అవుతుంది. Time is there కాబట్టి, ఇప్పుడు మనం పార్టిసిపేట్ చేయాల్సిన అవసరం లేదు. దానిని గవర్నమెంటుకు వదిలేద్దాం. Whether Government will come forward positively or not..... అది రేపు గవర్నమెంటు ఏమి చెప్పాలనేది ముఖ్యమంత్రిగారి సమాధానంలో వారు చెప్పడానికి అవకాశం ఉంటుంది.

శ్రీ దాడి వీరభద్రరావు : అధ్యక్షా, క్రొత్త సాంప్రదాయాలు కనిపిస్తున్నాయి. గౌరవ సభ్యులు ఆవేశంతో మాట్లాడుతున్నారు. ఏమంటే, ఒక్కసారి ఈ చర్చ ప్రారంభమైన తరువాత రూల్స్ ప్రకారం ఏ విధమైన ఇంటరప్షన్స్ ఉండటానికి వీల్లేదు. స్టాట్యూటరీ రూల్స్ ప్రకారంగా చర్చను కొనసాగించాలి. కావాలంటే ఇంటర్వీన్ అవ్వొచ్చు తప్ప, దీనిని అభ్యంతర పెట్టే పరిస్థితులు ఏ నాడు రాలేదు. దానికి రూల్స్‌లో కూడా అవకాశం లేదు. రెండవది, ఇది గవర్నమెంటు ప్రిపేర్ చేసిన ప్రసంగం. పెద్దలు రోశయ్యగారు చెప్పినట్లుగా దానిని క్యాబినెట్లో

పెడతారు, క్యాబినెట్ ఆమోదిస్తుంది. క్యాబినెట్ ఆమోదం పొందిన తరువాత మాత్రమే గవర్నర్‌గారు చదువుతారు. ఇదేదో గవర్నర్‌గారు సొంతగా రాసుకొని వచ్చి చదివిన ప్రసంగమని చాలా మంది అనుకోవచ్చు. అందుకే, ఆయన మీద ధ్వజమెత్తడం జరుగుతుంది. అదేమి కాదు. ఇది గవర్నమెంటు తాలుకు అంశం. ~~ఈ~~ స్టేజ్‌లో అమెండ్ చేయడమనేదిగానీ, డిలీట్ చేయడంగానీ, యాడ్ చేయడం గానీ సాధ్యం కాదని గౌరవ సభ్యులకు కూడా తెలుసు. కాని ఫేస్ సేవింగ్ కోసం వాళ్లేదో మాట్లాడుతున్నారు.

SRI K.YADAVA REDDY: What is face saving? నేను గవర్నమెంటు కాదు, నాకు ఫేస్ సేవింగ్ ఏముంది? నా ప్రజల మనోభావాలను నేను రిప్రజెంట్ చేస్తే అది నా ఫేస్ సేవింగా? అంటే మీరు దానిని అపోజ్ చేస్తారా చెప్పండి.

(అంతరాయం)

శ్రీ దాడి వీరభద్రరావు : మేము అపోజ్ చేయలేదు. ఫేస్ సేవింగ్ అంటే తెలంగాణ ప్రాంతం తాలుకు సెంటిమెంట్స్‌ను దృష్టిలో పెట్టుకొని ఫేస్ సేవింగ్ కోసం వారు చేశారంటున్నారు తప్ప, గవర్నమెంటులో మీరు ఉన్నారని నేను అనడం లేదు.

శ్రీ టి. భానుప్రసాద రావు : ఫేస్ సేవింగ్ కొరకు మాట్లాడారు – అనే పదాలను విత్‌డ్రా చేసుకోవాలి. మేం ఫేస్ సేవింగు కోసం మాట్లాడలేదు.

శ్రీ దాడి వీరభద్రరావు : అ పదమేమి un Parliamentary word కాదు. రేపు అమెండ్‌మెంటు పెడతారు. మేము కూడా కొన్ని అమెండ్‌మెంట్సు సూచిస్తాము. అందరు వచ్చి వ్యతిరేకంగా ఓట్ చేయమనండి.

మిస్టర్ ఛైర్మన్ : వీరభద్రరావుగారూ, మీరు కూడా అమెండ్‌మెంటు అంటారు...... అమెండ్‌మెంటుకు సంబంధించి నేను చదివాను కదా, by so and so......

శ్రీ దాడి వీరభద్రరావు : సమయం లేదు సార్.

మిస్టర్ ఛైర్మన్ : ఎప్పుడైనా ఇవ్వొచ్చా?

శ్రీ దాడి వీరభద్రరావు : ఎప్పుడైనా ఇవ్వడానికి లేదు సార్. మీరు అనౌన్స్ చేయాలి.

CHAIRMAN: Announcement will fix the date and time. అ లోపు ఇవ్వాలని చెప్పాము. ఎవరైనా ఇస్తే ఆఫీసులో తీసుకోలేదా! మేం తీసుకోలేదా! మీరు ఎందుకు ఇవ్వలేదు? నేను మిమ్మల్నే అడుగుతున్నాను.

శ్రీ దాడి వీరభద్రరావు : లేదు సార్. మేము ఇవ్వలేదు సార్.

మిస్టర్ ఛైర్మన్ : సభ్యులు శ్రీ చెరుపల్లి సీతారాములుగారు ఇచ్చిన అమెండ్‌మెంటు, ఇంకెవరివి ఉన్నాయో, ఎవరైతే సమయంలో లోపల ఇచ్చారో, అవన్నీ ఉన్నాయి.

శ్రీ దాడి వీరభద్రరావు : అమెండ్‌మెంటు ఇవ్వడానికి కూడా ఇప్పుడు మాకు సమయం లేదు సార్.

మిస్టర్ ఛైర్మన్ : ఆల్‌రెడీ, 15 అమెండ్‌మెంట్స్ ఉన్నాయి. Any one of you have gone through the 15 amendments. ఆ అమెండ్‌మెంట్స్‌లో ఇది ఉందో లేదో చూడవచ్చు కదా!

శ్రీ దాడి వీరభద్రరావు : అమెండ్‌మెంట్స్ ఇచ్చే ఉద్దేశం మాకేమి లేదు సార్. దీని మీద చర్చ జరిగితే మేము చెప్పే భావాలేవో మేము చెబుతాం.

శ్రీ కె.యాదవ రెడ్డి : సార్, ఒక్కటి వినండి సార్..

(అంతరాయం)

మిస్టర్ ఛైర్మన్ : ఇప్పుడు ఎవరైతే మాట్లాడారో, వారి నుండి అమెండ్‌మెంట్స్ ఏమి రాలేదు కదా?

శ్రీ కె.యాదవ రెడ్డి : మేము ఈ అంశాన్ని ఒక ప్రత్యేక పరిస్థితుల్లో లేవనెత్తడం జరిగింది. ఆ రోజు డెడ్‌లైన్ ఇచ్చిన రోజు వరకు మా మెంబర్లలో చాలా మందిమి ఢిల్లీలో ఉన్నాము. కాబట్టి మేము ఛైయిర్‌ని అడుగుతున్నాము. ఒకవేళ అమెండ్‌మెంటు అనేది చర్చ జరుగుతున్నంత కాలం చివరి రోజు వరకు అమెండ్‌మెంట్స్ తీసుకునే దానికి ఏమైనా రూలింగ్ ఇచ్చి, మా భావాలను వ్యక్తం చేయడానికి ఏమైనా అవకాశమిస్తారా? అందుకొరకే మేం గవర్నమెంట్ తరఫు నుంచి స్టేట్‌మెంటు ఇవ్వమని అడుగుతున్నాం. కాబట్టి, దానికి మీరే అవకాశం ఇవ్వాలి. మీరు అవకాశమిస్తే Government will come out with discussion, you should come to our rescue.

మ.12.50

శ్రీ బి. మోహన్ రెడ్డి : అధ్యక్షా, ఇప్పుడు సమైక్య రాష్ట్రంలో ఆంధ్రాలో ఉన్న ప్రశాంతత తెలంగాణ ప్రాంతంలో ఉన్నదా చెప్పండి. మేము ఎలాంటి సమస్యలను ఎదుర్కొంటున్నామో ప్రభుత్వంలో ఉన్న వారికి తెలియదా? 10 జిల్లాలలో ఎక్కడికి పోయినా ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కావాలని ప్రజలు కోరుకుంటున్నారు. మీరు సభలో ఉండి ఏమి చేస్తున్నారని అడుగుతున్నారు. మేము ఏమి చెప్పాలో మీరే చెప్పండి.

మిస్టర్ ఛైర్మన్ : రూల్ ప్రకారం టైం లోపల వచ్చిన అమెండ్‌మెంట్లు 15 కాబట్టి వాటిపై మాట్లాడాలని అన్నాను. వాటిల్లో లేకపోయినా అబ్జక్షన్లపై కూడా మాట్లాడవచ్చు. ఇప్పుడు మీరు మాట్లాడినట్లు కూడా మాట్లాడవచ్చు. You have freedom of expression and freedom of movement. No body can restrain your freedom of movement and freedom of expression of your opinion. In respect of the current subject I will give my Ruling.

శ్రీ బి. మోహన్ రెడ్డి : అధ్యక్షా, తెలంగాణ ప్రాంతంలో 17వ తేదీ నుండి ఉద్యోగుల సహాయ నిరాకరణ జరుగుతోంది. తెలంగాణకు ఆదాయం రావడం లేదు.

మిస్టర్ ఛైర్మన్ : టైం లోపల ఇచ్చిన అమెండ్‌మెంట్లను తీయమని చెప్పాను.

శ్రీ బి. మోహన్ రెడ్డి : అధ్యక్షా, నేను కాదనడం లేదు. అవన్నీ సాంకేతిక అంశాలు. ప్రజలకు కావలసింది.. తెలంగాణ ఇస్తారా లేదా? అనేది మాత్రమే. ఇప్పుడు దాని గురించి ఏమి చెప్తారో చెప్పండి.

మిస్టర్ ఛైర్మన్ : మోహన్ రెడ్డి గారూ, మీరు ఇప్పుడే కదా రెయిజ్ చేసింది. I will give my ruling.

శ్రీ టి. భాను ప్రసాదరావు : అధ్యక్షా, ఏ రూలింగ్ అయినా సభలో చర్చ ప్రారంభించక ముందే చెప్పండి.

మిస్టర్ ఛైర్మన్ : భాను ప్రసాద్ గారూ, ఇప్పుడే అడిగి, ఇప్పుడే దీని మీద రూలింగ్ ఇవ్వమంటే భావ్యం కాదు.

(అంతరాయం)

శ్రీ టి. భాను ప్రసాదరావు : అధ్యక్షా, ప్రభుత్వం ఏమి చేయదలచుకుందో చెప్పమనండి.

శ్రీ కె. యాదవ రెడ్డి : అధ్యక్షా, Let them reject. గవర్నరు ప్రసంగాన్ని ప్రభుత్వం తయారు చేసిందే కదా. ప్రభుత్వం దృష్టిలో తెలంగాణ సమస్య లేనట్లు లెక్క.. కాబట్టి, వారి దృష్టికి తీసుకురావడం జరిగింది. మాకు అమెండ్‌మెంట్ ఇవ్వడం కోసమైనా అనుమతి ఇవ్వండి. మీరు అనుమతి ఇస్తే అమెండ్‌మెంట్ ఇస్తాం.

శ్రీ పితాని సత్యనారాయణ : అధ్యక్షా, తెలంగాణ అంశం సెన్సిటివ్ ఇష్యూ కనుక దీనిని కేంద్ర ప్రభుత్వానికి అప్పగించడం జరిగింది. అందువల్ల, గవర్నరు ప్రసంగంలో తెలంగాణ సమస్యను ఇంక్లూడ్ చేసి ఉండకపోవచ్చనే ఉద్దేశ్యంతో నేను ఉన్నాను. ఇటువంటి సెన్సిటివ్ ఇష్యూను కేంద్ర ప్రభుత్వం దగ్గర పెట్టాం. కేంద్ర ప్రభుత్వం తీసుకునే నిర్ణయానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉంటుందని కూడా చెప్పడం జరిగింది.

శ్రీ టి.భాను ప్రసాదరావు : అధ్యక్షా, అదే విషయాన్ని గవర్నరు గారి ప్రసంగంలో మెన్షన్ చేస్తే సరిపోయేది కదా.

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి : ఇంతకన్నా అన్యాయం ఏముంటుంది?

శ్రీ పితాని సత్యనారాయణ : అధ్యక్షా, మరొకసారి అమెండ్‌మెంట్ చేర్చడమనేది, రాజ్యాంగాన్ని అతిక్రమించినట్లు అవుతుంది. గవర్నరు ప్రసంగంపై చర్చను ప్రారంభిస్తే, చర్చలో సభ్యులు తమ అభిప్రాయాలు చెప్పవచ్చు. మరొకసారి చేర్చడమంటే.. కానిస్టిట్యూషనల్ ఆబ్లిగేషన్ అవుతుంది. గవర్నరు గారి ప్రసంగంపై ధన్యవాదాలు తెలిపే సమయంలో గౌరవ సభ్యులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేయవచ్చని చెప్పండి.

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి : అధ్యక్షా, కేంద్ర ప్రభుత్వ నిర్ణయానికి కట్టుబడి ఉంటామని గవర్నరు ప్రసంగంలో గవర్నరూ చెప్పలేదు, ప్రభుత్వమూ చెప్పలేదు. తెలంగాణ అంశాన్ని గవర్నరు ప్రసంగంలో ఎందుకు చేర్చలేదు?

శ్రీ వై.యస్. వివేకానందరెడ్డి (కడప ) : అధ్యక్షా, పెద్దలు రోశయ్య గారు సూచించనట్లు, గవర్నరు ప్రసంగంపై ధన్యవాదాలు తెలిపే చర్చను కొనసాగించండి. గౌరవ సభ్యులు తమ ఉద్దేశ్యాలను, అభిప్రాయాలను ధన్యవాదాలు తెలిపే చర్చలోనే వారు చెప్పవచ్చు. అన్ని విషయాలను రికార్డు చేసుకోవడం జరుగుతుంది. ముఖ్యమంత్రి గారు ఫైనల్‌గా దీనిపై సమాధానం ఇచ్చే సమయంలో సభ్యులు వెలిబుచ్చిన అభిప్రాయాలపై ప్రభుత్వం యొక్క ఉద్దేశ్యాన్ని స్పష్టంగా తెలియజేస్తారు. ఇటువంటి సెన్సిటివ్ ఇష్యూను గవర్నరు గారి ప్రసంగంలో ఎందుకు పొందుపరచలేదనే విషయంపై ముఖ్యమంత్రి గారు స్పష్టంగా తమ సమాధానంలో తెలియజేస్తారు కాబట్టి చర్చను కొనసాగించవలసిందిగా గౌరవ సభ్యులందరినీ కోరుతున్నాను.

శ్రీ కె. యాదవరెడ్డి : అధ్యక్షా, బాధాకరమైన అంశమని ఒక ప్రక్క మంత్రి గారే చెబుతున్నారు. ఇంత బాధాకరమైన విషయంపై ఒక మాట కూడా గవర్నరు గారి ప్రసంగంలో లేకుండా ఉండడమనేది బాధాకరమైన విషయం. వేల మంది ప్రజలు జైళ్లకు పోతున్నారు. వారి ప్రాణాలను తీస్తున్నారు. ఇంతా జరుగుతున్నా, దీనికి ధన్యవాదాలు ఎలా చెబుతాము?

శ్రీ వై.యస్. వివేకానందరెడ్డి : అధ్యక్షా, బాధాకరం అని చెప్ప లేదు. సెన్సిటివ్ ఇష్యూ అని చెబుతున్నాం.

శ్రీ దానం నాగేందర్ ( ఖైరతాబాద్ ) : అధ్యక్షా, ముఖ్యమంత్రి గారు గవర్నరు ప్రసంగంపై తీర్మానం పెట్టినప్పుడు అమెండ్‌మెంట్ చేసుకోవడానికి అవకాశం ఉంటే అప్పుడు చెప్పుకోవచ్చు. ఒకవేళ దీనిపై సభ్యులు ధన్యవాదాలు తెలుపకపోయినా, ఏమైనా అభ్యంతరాలు ఉంటే వెలిబుచ్చవచ్చు. ఏమైనా అభ్యంతరాలు ఉంటే సభ్యులు తమ ప్రసంగాలలో చెప్పవచ్చు. ధన్యవాదాలు చెప్పమని అడగడం లేదు. వారి అభ్యంతరాలను రిప్లయ్ సమయంలో వ్యక్తం చేయవచ్చు. It is the right of the every member. At this stage, I don't think it is possible. ఈ స్టేజీలో అమెండ్‌మెంట్ తీసుకురావడమంటే రూల్సు ఒప్పుకోవు. ఇది మరల కాన్‌స్టిట్యూషనల్ ఆబ్లిగేషన్ అవుతుంది. మరొక విషయం, సభ్యులు అభిప్రాయాలు చెప్పే సమయంలో వాళ్ల యొక్క ఆతృతను వ్యక్తం చేయడంలో ఇక్కడున్న వారెవరికి అభ్యంతరం లేదు. ఇది వాళ్ల ప్రాథమిక హక్కు అని చెప్పుకోవచ్చు. ప్రభుత్వ పరంగా ఏదైనా చెపితే వారి అభిప్రాయాలను వ్యతిరేకిస్తున్నామనే భావన, ఆలోచన రాకూడదని నేను కోరుకుంటున్నాను.

శ్రీ కె. యాదవ రెడ్డి : అధ్యక్షా, వ్యతిరేకిస్తున్నారనే అభిప్రాయం రాకుండా అంటే.. మా అభిప్రాయాలను గౌరవించి ఈ ప్రస్తావనను తీసుకువచ్చి ప్రభుత్వం తరపున ఏదైనా స్టేట్‌మెంట్ ఇస్తే తప్పు లేదు. ఒక రకంగా ఒప్పుకోవడం లేదు. మరల మేము దానికి వ్యతిరేకం కాదంటారు. ఇది ఎట్లా సబబు అవుతుంది?

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి : అధ్యక్షా, గౌరవ మంత్రి గారు మాట్లాడుతూ, వారికున్న డెలికసీ, ఇక్కడున్న పరిస్థితులు చెప్పారు. దీని పేరే.. గవర్నరు ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే చర్చ. నైతికంగా,

గవర్నరు ప్రసంగానికి ధన్యవాదాలు తెలపడమనేది ఓ.కె. ఇది పెద్దల సభ. గవర్నరు ఇన్‌స్టిట్యూషన్ ఇది. ఒక వైపు ప్రజా ఉద్యమం జరుగుతోంది. అమెండ్‌మెంట్ టైం లోపు ఇవ్వలేదు అంటున్నారు కాబట్టి, ఇప్పుడు ఉన్న పరిధిలో ఈ అంశానికి ఏ విధంగా అటెండ్ అవుతారో తెలియజేయవలసిందని కోరుతున్నాను. ఇంతకు ముందు రోశయ్య గారు, వివేకనందరెడ్డి గారు, నాగేందర్ గారు చెప్పినట్లు, మాట్లాడేటప్పుడు అభ్యంతరం చెప్పండి అని అంటున్నారు. కాని, రిప్లయ్ సమయంలో చెప్పండని అంటున్నారు. అసలు మాట్లాడానికి ముందు మేమందరం చెప్పేది ఏమిటంటే.. నైతికంగా కనీసం ఒక వాక్యాన్ని కూడా చేర్చలేదు. ముఖ్యమంత్రి గారు ప్రకటనలో చెబుతారని ఇప్పుడు వివేకానందరెడ్డి గారు అంటున్నారు. ఈ అంశం కేంద్ర ప్రభుత్వం ముందు ఉందని శ్రీ పితాని సత్యనారాయణ గారు అన్నారు. తెలంగాణ అంశంపై కేంద్ర ప్రభుత్వం నిర్ణయానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉంటుందనే మాట చెప్పవచ్చు కదా. కనీసం అది కూడా మెన్షన్ చేయలేదనేది మా బాధ. అంతకు మించి వేరేమి లేదు. డీవియేట్ కావాలని లేదు. ఫేస్ సేవింగ్ కోసం అంత కంటే మాట్లాడేది లేదు. ప్రజల ఆకాంక్షలను నెరవేర్చలేనప్పుడు, we are unfit as public representatives. Under any circumstances, we are bound to represent the matter in a dignified manner and in a constructive manner within the purview of the Indian Constitution. ప్రజల ఆకాంక్షల మేరకు చైర్ దయచేసి అర్థం చేసుకొని, ఏ సమయంలోనైనా మా రెస్క్యూ వస్తుందని భావిస్తూ, ప్రజలు ఆందోళనలు చేస్తున్న సందర్భంలో ఏ పద్ధతిలో చెబుతారో చెప్పమనండి. నాగేంద్ర గారు చెప్పిన దానితో కూడా నేనేమి విభేదించడం లేదు. ఆయన ప్రభుత్వ కంప్లైన్‌తో చెప్పారు కాని. ఇప్పుడున్న పరిస్థితులలో, రూలు ఏదైనా కాని, దీనిని ఏ రకంగా అయినా ప్రభుత్వంతో చెప్పిస్తారా, మీరేమైనా రూలింగ్ ఇస్తారా? ఏదో ఒకటి చెప్పమని కోరుతున్నాను.

శ్రీ వి. భూపాల్ రెడ్డి : అధ్యక్షా, గవర్నరు ప్రసంగాన్ని మంత్రివర్గ సమావేశంలో చర్చించిన తరువాత మంత్రి వర్గ ఆమోదం పొందిన తరువాత మాత్రమే గవర్నరు గారు ప్రసంగించారని ప్రభుత్వం చెబుతోంది. అంటే.. తెలంగాణ విషయంపై తెలంగాణ మంత్రులకు అప్పుడు జ్ఞప్తికి రాలేదా అని అడుగుతున్నాను. ప్రజల వద్ద ఇంత పెద్ద ఇష్యూ ఉన్నప్పుడు మంత్రి వర్గ సమావేశంలో తెలంగాణ మంత్రులు ప్రశ్నించాలి కదా. ఎందుకు ప్రశ్నించలేదనే మాట కూడా వస్తుంది కదా. సీమాంధ్ర సభ్యులు మీ మంత్రులు ఎందుకు పిన్ పాయింట్ చేయలేదని అడుగుతున్నారు. మీ మంత్రులు ఇంతకు ముందు ఎందుకు ప్రశ్నించలేదని అడుగుతున్నారు.

(అంతరాయం)

B. CHANGAL RAIDU: As per the constitutional procedure, Address will be prepared by the Government and the presentation will be done by the Governor as such it is the bounden duty of all of us to honour the Indian Constitution.

(నవ్వులు )

శ్రీ కె.ఆర్. ఆమోస్ : అధ్యక్షా, తెలంగాణ అంశాన్ని గవర్నరు ప్రసంగం పెట్టలేదనేది ఈ చర్చల సారంశం. ఇప్పుడు అమెండ్‌మెంట్ చేయగలమా? లేదా? అనేది వేరే ప్రశ్న. 10 జిల్లాలలో తెలంగాణ ప్రజల ఆకాంక్షకు అనుకూలంగా ఇంత పెద్ద ఎత్తున సహాయనిరాకరణ జరుగుతూ ఉంటే.. తెలంగాణ అంశంపై ఇంత మూవ్‌మెంట్ జరుగుతున్న సందర్భంలో, శ్రీకృష్ణ కమిటీ నివేదిక ఇచ్చిన తరువాత కూడా దాని గురించి ఒక్క మాట కూడా చెప్పకుండా ఇగ్నోర్ చేయడమనేది తెలంగాణ ప్రజలందరినీ ఇగ్నోర్ చేసినట్లు భావిస్తున్నాం

కాబట్టి దీని మీద మా ప్రొటెస్ట్. ఇగ్నోర్ చేశారనే విషయంపై మేము మాట్లాడుతున్నాం తప్ప, దీనిని ఏదో కించపరచడానికి కాదు. తెలంగాణ ప్రజలను డెలిబరేట్‌గా ఈ ప్రభుత్వం ఇగ్నోర్ చేసింది. తెలంగాణ ప్రజల సమస్యలను పట్టించుకోలేదు. ఇంతమంది ఆత్మహత్యలు చేసుకుంటున్నా ప్రభుత్వం తగిన జాగ్రత్తలు తీసుకోలేదు. దాని సంగతి గురించి ఎవరూ పట్టించుకోలేదనే విషయం తప్ప మరొకటి కాదు. కాబట్టి, మీ నిర్ణయం ఏదైనా సావకాశంగా ఆలోచించి రూలింగ్ ఇవ్వమని కోరుతున్నాను.

1.00pm

శ్రీ కొంపల్లి యాదవ రెడ్డి : అధ్యక్షా, మీ ప్రతిపాదనను నేను సమర్ధిస్తూ, ఈ చర్చ సందర్భంగా సభ్యులమంతా మెన్షన్ చేస్తున్నాము. మా ప్రతిపాదనలకు, మేము మాట్లాడే విషయాలపై స్పందించి దానికి అనుగుణంగా ఆలోచించమని కోరుతున్నాము.

శ్రీ దానం నాగేందర్: సార్, సుధాకర్ రెడ్డి గారు ఒక విలువైన పాయింట్ రెయిజ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకున్నా దానికి కట్టుబడి ఉంటామని కేటగిరికల్‌గా చాలాసార్లు ఎప్పుడో చెప్పాము. ఆన్ రికార్డ్ కూడా ఉన్నది. కావాలంటే చూడండి. చాలాసార్లు చెప్పడం జరిగింది.

(అంతరాయం )

ఈ దశలో అమెండ్‌మెంట్ తీసుకు వచ్చేందుకు పాజిబులిటీలేదని చెప్పాము. మీరు అడ్వాన్స్‌గా నోటీసు ఇచ్చి ఉంటే మీకు హక్కు ఉండేది. మీరు ఇవ్వలేదు కాబట్టి ఈ దశలో పాజిబులిటీకాదని చెబుతున్నాము.

శ్రీ పొంగులేటి సుధాకర రెడ్డి : అధ్యక్షా, పది జిల్లాలలోని ప్రజల అంకాక్ష , ఇంత పెద్ద ఉద్యమం జరుగుతున్నప్పుడు గవర్నర్ గారి ప్రసంగంలో ఎందుకు ఉటంకించలేదు ? అదొక్కటే మా కన్‌సర్న్.

శ్రీ బూదాటి రాధాకృష్ణయ్య : ఇది చాలా సున్నితమైన అంశం. గవర్నర్ గారి ప్రసంగంలో సమైక్యాంధ్రా, తెలంగాణా అంశాలపై ఏదీ మెన్షన్ చెయ్యలేదు.

(అంతరాయం)

MR. CHAIRMAN: I have been repeatedly telling to you.

(సభ్యులు శ్రీ బి. వెంకటేశ్వర్లు, శ్రీ ఏ. నర్సారెడ్డి తదితరులు తమతమ స్థానాలలో లేచి నిలబడ్డారు)
(శ్రీ ఏ. నర్సారెడ్డి అంతా కలిసి మ్యాచ్ ఫిక్సింగ్ చేస్తున్నారు అనసాగారు.)

(అంతరాయం)

మిస్టర్ ఛైర్మన్ ః దయచేసి కూర్చోండి.

శ్రీ బి. మోహన్‌రెడ్డి ః ఇది కేంద్ర ప్రభుత్వం నిర్ణయిస్తుందని చెప్పారు. ఆ వాక్యమే చెబితే అయిపోతుంది కదా.

MR. CHAIRMAN : Mr. Narsa Reddy, I want to remind you this. Do you know what I have announced in the House. మీరు ఇప్పుడు వచ్చారు. I am to announce to the House that the amendments to the motion of thanks addressed by the Governor will be received by the Secretary to State Legislature up to 2.00 p.m. on 18-02-2011. We have received 16 amendments. Mr. Narsa Reddy, Mr. Raji Reddy and Mr. Sudhakar Reddy are not given. Now, you have given fresh proposal. This kind of interruption is the rarest of the rare cases on the floor of the august House. ఇలాంటిది ఎప్పుడూ జరగలేదు. ఇప్పుడే రూలింగ్ ఇవ్వమంటే ఎలా? I have to go through many rules.

(గౌరవ సభ్యులు శ్రీ ఏ. నర్సారెడ్డి వైపు నుండి అంతరాయం)

MR. CHAIRMAN: Mr. Narsa Reddy it is too much on your part. I am explaining నేను కూడా రూల్సు అన్నీ చదివాను. This is a rarest of the rare case. I shall come with my ruling soon. We have to see how best we can accommodate and how best we can amend. The Government view ఏమిటనేది చూడాలి. Almost all 45 minutes we have discussed on this subject. Out of way I have accommodated your views and feelings. So that we can go with the debate and solution will be found.

శ్రీ బి. వెంకటేశ్వర్లు (హైదరాబాద్ ) ః అందుకే ఇప్పటివరకూ కూర్చున్నాము. ఇంతకు ముందు భానుప్రసాద్ గారు మాట్లాడినా, యాదవరెడ్డి గారు మాట్లాడినా ఒక్కటే. ఎందుకు తెలంగాణా అంశాన్ని గవర్నర్ ప్రసంగంలో ఈ ప్రభుత్వం పొందుపరచలేదనేది మా బాధ . ఇప్పుడైనా అమెండ్‌మెంట్ తీసుకువచ్చి ఈ అంశాన్ని చేర్చాలని విజ్ఞప్తి చేస్తున్నాము. ముఖ్యమంత్రిగారు కూడా సభలో ఉన్నారు కాబట్టి వారి ముందుకూడా చెప్పుకునే భాగ్యం కలిగింది మాకు.

డా. కె. నాగేశ్వర్ ( మహబూబ్‌నగర్,రంగారెడ్డి , హైదరాబాద్ ) ః అధ్యక్షా, మీకు తెలియనిది కాదు. రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వ నిర్ణయానికి కట్టుబడి ఉంటుంది అని మంత్రిగారు చెబుతున్నారు. భారత రాజ్యాంగం యొక్క ఆర్టికల్ 3 ప్రకారం రాష్ట్ర శాసనసభ అభిప్రాయంతో సంబంధం లేదని చెబుతున్నది. రాజ్యాంగం ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉండడం ఉండకపోవడం ఉంటుందా? భారత రాజ్యాంగ ఆర్టికల్ 3 ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం ఉన్నా లేకపోయినా, రాష్ట్ర ప్రభుత్వం అభిప్రాయం చెప్పకపోయినా కేంద్రం తన నిర్ణయం తాను తీసుకోవచ్చు. ఇది రాజ్యాంగం చెబుతోంది, మనమేమో ఇక్కడ కట్టుబడి ఉన్నామని మాట్లాడుతున్నాము. తెలంగాణా అంశం చేర్చలేదని చెబుతున్నారు, చేర్చవలసింది ఎవరు? ప్రభుత్వమే. ప్రభుత్వం ఎవరి మద్దతుతో నడుస్తున్నది? ఈ సమస్యపైన కేంద్రం తక్షణం తన నిర్ణయం ప్రకటించి, నాన్చుడు ధోరణి వదలాలి. నాన్చుడు అనే పదం వాడితే ప్రభుత్వానికి ఇబ్బంది ఉండొచ్చు. కాబట్టి కేంద్ర ప్రభుత్వం తక్షణం ఒక నిర్ణయం తీసుకోవాలనే తీర్మానం చేద్దాము. ఈ చర్చతో ఇక్కడ మనం

విభేదించుకోవడం, ప్రాంతాలవారీగా, పార్టీల వారీగా మనం విభజించబడడంకన్నా, అధికారికంగా నేను రాష్ట్ర ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను. శాసన మండలి ఒక తీర్మానం చేద్దాము. ఇది ఒక సున్నితమైన సమస్య. ఇది రాష్ట్ర ప్రగతికి, అభివృద్ధికి, ప్రజా సంక్షేమానికి ప్రజల మధ్య ఉన్న సమైక్యతపై ప్రభావం చూపుతుంది కనక ఈ అంశానికి అత్యధిక ప్రాధాన్యతనిచ్చి కేంద్ర ప్రభుత్వం తొందరగా తేల్చాలని శాసన మండలి ఏకగ్రీవంగా తీర్మానం చేద్దాము.

(సభ్యుల హర్షధ్వానాలు)

శ్రీ దానం నాగేందర్ః అధ్యక్షా, నాగేశ్వర్ గారు చెప్పిన దానిని నేను విభేదించడం లేదు గానీ ఇది చాలా సున్నితమైన అంశం కాబట్టి డిసెంబరు 9 నాడు చిదంబరం గారు ప్రకటన ఇచ్చిన తరువాత, రోశయ్య గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఆల్ పార్టీ మీటింగ్ పెట్టుకొని శాసన సభలో తీర్మానం పెట్టాలని నిర్ణయించిన తరువాత, అన్ని పార్టీలు ఒప్పుకున్న తరువాత, తీర్మానం చేద్దామని ప్రయత్నం చేసినప్పుడు విభేదించింది ఎవరు సార్? ఆ రోజు విభేదించిన వాళ్లు ఈ రోజు దెయ్యాలు వేదాలు వల్లించినట్లు మాట్లాడడం చాలా దురదృష్టకరం.

(అంతరాయం)

మ. 1.10

ఆ రోజు హౌజ్‌లో విభేదించినప్పుడు చాలా స్ట్రాటజిక్‌గా మీరు గేమ్ ప్లాన్ చేసుకుని, ఆ రోజు తెలుగుదేశంలో ఉన్నటువంటి తెలంగాణా వాళ్ళను బయటకు పంపించి, ఆంధ్రా వాళ్ళను సభలో ఉంచుకుని, తీర్మానం ప్రవేశ పెట్టకుండా అడ్డుపడి, ఈ రోజు తీర్మానం పెట్టమనడం సమంజసం కాదు అధ్యక్షా. అందుకనే ఇలా మేము చెప్పడం జరిగింది. మేము ప్రభుత్వ పరంగా, కాంగ్రెస్ ప్రభుత్వానికి సంబంధించిన వారం కావున ఎప్పుడూ కూడా కేంద్ర ప్రభుత్వ నిర్ణయానికి కట్టుబడి ఉంటామని చెపుతున్నాను....

(అంతరాయం)

( సర్వశ్రీ పోట్ల నాగేశ్వరరావు, మల్లుల లక్షీ నారాయణ, అరికెల నర్సారెడ్డి, పట్నం నరేందర్ రెడ్డి, బలసాని లక్ష్మీ నారాయణ, బి. వెంకటేశ్వర్లు తదితరులు తమ స్థానాలలో నిలబడి అంతరాయం కలిగించసాగారు.)

శ్రీ బాలసాని లక్ష్మీ నారాయణ ః మీకు దమ్ముంటే ఇప్పుడు బిల్లు పెట్టండి...

(అంతరాయం)

శ్రీ దానం నాగేందర్ ః ఆ రోజు తీర్మానం పెట్టి ఉంటే, ఈ రోజు ఈ సమస్య వచ్చి ఉండేది కాదు. ఆ రోజు కనుక మీరు ఈ తీర్మానానికి సపోర్టు చేసి ఉంటే, మీరు అవకాశం ఇచ్చి ఉంటే, ఈ రోజున ఈ పరిస్థితి వచ్చేది కాదు. మీరు తప్పు మా మీద నెట్టడానికి ప్రయత్నం చేయడం దురదృష్టకరం.

(అంతరాయం)

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి ః మేము చేసేది చేస్తాము, ముందు చంద్రబాబు నాయుడుతో తీర్మానం పెట్టించండి. రెండు కాళ్ల సిద్ధాంతాన్ని ప్రక్కన పెట్టండి...

శ్రీ బాలసాని లక్ష్మీ నారాయణ ః ముందు బిల్లు పెట్టండి...

(అంతరాయం)

శ్రీ దాడి వీరభద్రరావు ః సార్, మంత్రిగారే దీన్ని వెనక్కి తీసుకు వచ్చి, కాంట్రవర్షియల్ చేయడం అనేది దురదృష్టకరం. ఎందుకంటే, ఇది టెక్నికల్ పాయింట్ మీద అడిగారు... సార్, ఇప్పుడు ప్రత్యేక తెలంగాణ మీద చర్చ పెట్టలేదు. దీని మీద చర్చ జరిగిపోయే పరిస్థితి రావడం చాలా దురదృష్టకరం. వాళ్లు అమెండ్‌మెంట్ అడిగారు, ఇప్పుడు ఒకటే పాయింట్ సార్...

శ్రీ బాలసాని లక్ష్మీ నారాయణ ః సుధాకర్ రెడ్డి గారు మీరు ఈ విధంగా మాట్లాడడం చాలా దురదృష్టకరం.

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి ః ఎవరిదయ్యా దురదృష్టం...

శ్రీ బాలసాని లక్ష్మీ నారాయణ ః తెలంగాణా గురించి దురదృష్టం అంటే ఎట్లా?

(అంతరాయం)

శ్రీ దాడి వీరభద్ర రావు ః సార్, చర్చ జరుగుతోందన్నాము...

మిస్టర్ ఛైర్మన్ ః వీరభద్రరావు గారూ, ఏదైనా ఉంటే, ముఖ్యమంత్రి గారు రిప్లైలో చెపుతారు.

శ్రీ దాడి వీరభద్ర రావు ః సార్, 18 వ తారీఖున మధ్యాహ్నం రెండు గంటలవరకు అమెండ్‌మెంట్స్ ఏమైనా ఉంటే, మూవ్ చేయమని మీరు నోటీసు ఇచ్చారు. అంతవరకు వచ్చిన వాటిని మీరు పరిశీలించి, రేపు వాటికి ఓటింగ్ పెట్టడం జరుగుతుంది. ఇప్పుడు దీనిని అమెండ్ చేయడానికి మళ్ళీ అవకాశం ఉంటుందా, లేదా అని అడిగితే, దానికి మీరు ఇంతకు ముందే క్లారిఫికేషన్ ఇచ్చారు. దానికి అవకాశం లేదని చెప్పడం జరిగింది.

మిస్టర్ ఛైర్మన్ ః రూల్ ప్రకారం లేదండీ, there is no provision.

శ్రీ దాడి వీరభద్ర రావు ః సార్, అయితే చర్చను ప్రారంభించవలసిందిగా కోరుతున్నాను.

SRI KOMPALLI YADAVA REDDY : Sir, is it your ruling ? సర్, మీరు రూలింగ్ ఇచ్చారా అని అడుగుతున్నాను.

Mr. CHAIRMAN : I am reading the provisions of the rules book.

శ్రీ కొంపల్లి యాదవ రెడ్డి : సార్, మేము ఇప్పుడు స్పెషల్‌గా రిక్వెస్ట్ చేశాము. Every thing goes according to the rules. ఇందులో మేమేమీ మిమ్మల్ని ఫర్‌దర్‌గా ఇన్‌సిస్ట్ చెయ్యము. మా ఆవేదన అంతా ఒక్కటే, దానిలో ఇంత పెద్ద అంశం మిస్సయిపోయింది. కనీసం దాని గురించి చెపుతామని, ప్రభుత్వం నుంచి క్యాటగిరికల్‌గా ఒక స్టేట్‌మెంట్ అన్నా ఇవ్వమనండి.

శ్రీ వై.ఎస్. వివేకానంద రెడ్డి : సార్, ఈ చర్చలో గౌరవ సభ్యులందరూ పాల్గొని, వాళ్ళ అభిప్రాయాలను నిష్కర్షగా చెప్పనివ్వండి. వారు చెప్పిన అభిప్రాయాలను తప్పకుండా ప్రభుత్వం కన్సిడర్ చేసి, సి.ఎం. గారు ఇచ్చే రిప్లైలో తప్పకుండా ప్రభుత్వ విధానాన్ని స్పష్టం చేయడం జరుగుతుంది.

(సభ్యుల హర్షధ్వానాలు)

శ్రీ వై.వి.బి. రాజేంద్ర ప్రసాద్ : అధ్యక్షా, గవర్నరుగారి ప్రసంగానికి కృతజ్ఞతలు తెలిపే చర్చలో అవకాశం కల్పించినందుకు ప్రథమంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. గవర్నరుగారు చేసినటువంటి ఈ యొక్క ఉపన్యాసంలో 32 పేజీలను సవివరంగా పరిశీలించడం జరిగింది. ఏదైనా ఒక శాఖ గురించి, వాటి విధానాలను పరిశీలించినట్లయితే, శ్రీశ్రీ గారి కొటేషన్ ఒకటి గుర్తు వచ్చింది. "ఏ చరిత్ర చూసినా, ఏ మున్నది గర్వకారణం, నరజాతి చరిత్ర సమస్తం పరపీడన పరాయణత్వం" అని చెప్పారు.

మిస్టర్ ఛైర్మన్ : ప్రస్తుతం శ్రీశ్రీ వారి శతజయంతి ఉత్సవాలు.

శ్రీ వై.వి.బి. రాజేంద్ర ప్రసాద్ : అవును అధ్యక్షా. ఇందులో కనుక పరిశీలించినట్లయితే, "ఏ శాఖ చరిత్ర చూసినా, ఏమున్నది గర్వ కారణం, తెలుగు జాతి బ్రతుకులు సమస్తం అవినీతి పరాయణత్వం" అన్నట్లుగా కన్పిస్తోంది. ఒక్కసారి అన్నింటి గురించి మాట్లాడదామని కొంచెం లోతుగా వెళ్ళి పరిశీలించినట్లయితే, ఇందులో కేంద్ర ప్రభుత్వ పథకాలు, వాటి నిధుల గురించే ఎక్కువగా వివరించడం జరిగింది. వాటినే తన స్వంత పథకాలుగా రాష్ట్ర ప్రభుత్వం చెప్పుకుంటున్నట్లుగా కనిపించిందే తప్ప, ఇంకా తన స్వంత పథకాలు ఏం చేస్తున్నారు, ఎలా చేస్తున్నారు అనేది కనిపించలేదు. ఇంకా లోతుగా వెడితే అందులో చాలావరకు అసత్యాలతో, అర్థ సత్యాలతో, అభూతకల్పనలతో కూడినట్లుగా ఉన్నది. ఎందుకు నేను ఆ రకంగా చెప్పానంటే, ఇందులో ఒక చిన్న విషయం అధ్యక్షా, మంత్రి దానం నాగేందర్‌గారు పెదవి విరుస్తున్నారు. పాపం దానం నాగేందర్ గారు వీటిని ప్రిపేర్ చేసేటప్పుడు ఈ రాష్ట్ర ప్రభుత్వం ప్రైమరీ, సెకండరీ, హెల్త్ విషయంలో ఎన్నో జాగ్రత్తలు తీసుకుని రాష్ట్రం అంతా ప్రైమరీ, సెకండరీ హెల్త్ నెట్‌వర్క్‌ని సంపూర్ణంగా విస్తరించింది అని చెప్పడం జరిగింది.

(అంతరాయం)

శ్రీ దానం నాగేందర్ : రాజేంద్ర ప్రసాద్ గారికి నేను శాఖ మారిన విషయం తెలియదు కాబోలు. రాజేంద్ర ప్రసాద్ గారు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు అన్నీ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టినట్లుగా చిత్రీకరిస్తున్నారు అని చెప్పారు. బహుశా మీరు కళ్లు ఉండి, చూడలేక పోతున్నారో, చెవులు ఉండి వినలేక పోతున్నారో కానీ, రాష్ట్రంలో ప్రవేశ పెట్టిన పావలా వడ్డీ ఋణం కానీ, రెండు రూపాయలకు కిలో బియ్యం గానీ, శాచ్యురేషన్ పద్ధతిలో ఇచ్చే పింఛన్లు కానీ, ఆరోగ్య శ్రీ ఇవన్నీ మీకు కనిపించకపోతే ఎలా? ఎన్.ఆర్.ఇ.జి.ఎస్ కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టేది. అందులో కూడా మా ప్రభుత్వమే ఉంది కాబట్టి, మేము చెప్పుకుంటాము. ఇది మా రైట్, మీరు ఇలా మాట్లాడితే ఎలా?

శ్రీ బొమ్మిడి నారాయణ రావు: గౌరవ ముఖ్య మంత్రిగారు మాట్లాడే మాటలన్నీ మీరు మాట్లాడితే ఎలా?

శ్రీ వై.వి.బి. రాజేంద్ర ప్రసాద్ : సరే, మంత్రి గారికి మేం సవివరంగా, ఉదాహరణలతో సహా అన్నీ చెబుతాము.

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి : కొంచెం వాస్తవాలు చెప్పండి.

శ్రీ వై.వి.బి. రాజేంద్ర ప్రసాద్ : అన్నీ చెబుతాము. ఎవరికి కళ్లు ఉన్నాయో, ఎవరికి చెవులు లేవో, ప్రజలందరికీ స్పష్టంగా తెలుస్తోంది. రాష్ట్రమంతటా ప్రైమరీ, సెకండరీ హెల్త్ నెట్‌వర్క్ విస్తరించింది అని చెప్పి గవర్నరుగారి ప్రసంగంలో పేర్కొన్నారు. ఇది అచ్చు తప్పు అని నేను అనుకుంటున్నాను. 'విస్తరించింది' అనేది 'విస్మరించింది' అని వ్రాయబోయి, అచ్చు తప్పులో 'విస్తరించింది' అని వ్రాసినట్లున్నారు. ఎందుకంటే ప్రైవేటు హాస్పటల్స్‌ను, కార్పొరేట్ హాస్పటల్స్‌ను ప్రోత్సహించే పథకంలో భాగంగా ఈ ఆరోగ్యశ్రీ వచ్చిన తరువాత కొంతమంది ప్రజలకు అది ఉపయోగపడుతోందేమో కానీ, సామాన్య, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు ఆదుకునేందుకు పి.హెచ్.సి. కానివ్వండి, ఏరియా ఆసుపత్రి కానీ, ప్రభుత్వ ఆసుపత్రులను గానీ నిర్వీర్యం చేయడం జరిగింది. ఆ రకంగా సెకండరీ, ఈ యొక్క ప్రైమరీ హెల్త్ సెంటర్లను మీరు నిర్వీర్యం చేస్తూ, వాటిని ఎలా విస్తరించామని చెపుతారు? అదే విధంగా మన హైదరాబాదులో అత్యంత ప్రభావవంతమైన, అధునాతనమైన వైద్య సౌకర్యాలు ప్రైవేటు రంగంలో ఉన్నాయి. అంతర్జాతీయ స్థాయిలో హైదరాబాదు మెడికల్ టూరిస్ట్ హబ్‌గా రూపొందుతోంది. ప్రైవేటు రంగం గురించి మంత్రులు జబ్బలు కొట్టుకుంటున్నారు. మన ప్రభుత్వరంగంలో ఉన్నటువంటి అత్యంత చారిత్రాత్మకమైన, ప్రతిష్టాత్మకమైనటువంటి నిమ్స్ ఆసుపత్రి ఏమైంది? ఉస్మానియా ఆసుపత్రిని ఎక్కడ పెట్టారు?

# 1.20pm

ఇఎన్‌టి., నిలోఫర్ పరిస్థితి ఏమిటి? అవన్నీ ఈ హబ్‌లో ఉన్నాయా? వాటిని పరిగణనలోకి తీసుకొన్నారా? ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రతిష్టాత్మకమైన నిమ్స్ ఆసుపత్రిని మూతపెట్టి ప్రైవేట్ ఆసుపత్రిని ఇంటర్నేషనల్ హబ్‌లుగా మార్చారు. జబ్బలు కొట్టుకుంటున్నారు. వాటిని పరిగణనలోకి తీసుకుంటున్నారా? ప్రైవేట్‌వారి కాంట్రాక్టర్లపరమైనాయని అంటున్నాను. మరొక ముఖ్యమైన విషయం. గవర్నర్‌గారు మాట్లాడుతూ, మా ప్రభుత్వం మచిలీపట్టణం ఓడరేవులో చురుకుగా పనులు చేస్తోందని చెప్పారు. ఈ విషయాన్ని ఒక్కసారి ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకురాదలచాను. నేను ఛాలెంజ్ చేస్తున్నాను. మచిలీపట్టణం ఓడరేవులో ఒక్క

రాయికానీ, ఇటుకకాని తీసి ఓడరేవుని ప్రారంభించారా? 6,500 ఎకరాలను కేటాయిస్తామన్నారు. కనీసం ఒక్క ఎకరం కూడా కేటాయించారాఅని అడుగుతున్నాను. ఓడ రేవు పనులను వెంటనే ప్రారంభించాలని చెబుతూ, మా పార్లమెంట్ సభ్యులు కె. నారాయణరావుగారి ఆధ్వర్యంలో ప్రజా ఉద్యమాలు నడుస్తున్నాయి. ఈనాడు 69వ రోజు రిలే నిరాహార దీక్ష జరుగుతోంది. నేను ఆ జిల్లా వాసిగా చెబుతున్నాను. కృష్ణా జిల్లా నుండి రిప్రజెంట్ చేస్తున్నాను కాబట్టి చెబుతున్నాను. నిజంగా గవర్నర్‌గారి ఉపన్యాసంలో ఈ విధంగా చెప్పడం జరిగింది. ఓడరేవుల అభివృద్ధి పనులు చురుకుగా సాగుతున్నాయంటే చాలా ఆశ్చర్యం అయింది. ఇంతటి అసత్యాన్ని ఈ విధంగా మెన్షన్ చేయడం చాలా ఘోరమైన విషయం. ప్రతిపక్ష పార్టీ సభ్యుడిగా చెప్పడం లేదు. అధికార పార్టీ కాంగ్రెస్ శాసనసభ్యులు పేర్ని నాని గారు స్వయంగా ఈ ఉద్యమంలో పాల్గొంటున్నారు. నిరాహారదీక్షలో కూర్చుంటున్నారు. దీనికి ప్రభుత్వం ఏమి చెబుతుంది? మచిలీపట్టణ ఓడరేవు పనులను వెంటనే ప్రారంభిస్తారా, ప్రారంభించరా? దీనికి సంబంధించి ఒక్క ఎకరం కూడా కేటాయించకుండా ఒక్క ఇటుక రాయి కూడా వేయకుండా చురుకుగా పనులు సాగుతున్నాయని గవర్నర్‌గారి ప్రసంగంలో ఏ విధంగా చెబుతారు? ఓడ రేవు పనులు ఈ విధంగా ఉన్నాయి.

విద్యుత్ రంగం గురించి చెబుతూ, మా ప్రభుత్వం 7 గంటలు రైతులకు నిరంతరం, నాణ్యమైన, నమ్మకమైన విద్యుత్ సరఫరాను చేస్తున్నామని చెప్పారు.

(అంతరాయం )

నేను ఏమీ అనడం లేదు. 7 గంటల విద్యుత్‌ని నిరంతరంగా నాణ్యమైన సరఫరా చేస్తున్నామని చెప్పారు. ఏ గ్రామానికయినా వెళదాము. ఏ రైతుని అయినా అడుగుదాము. ఈ విషయాన్ని నిరూపిస్తే ఏమి చెప్పినా దానికి నేను కట్టుబడి ఉంటాను. అలా కాకుండా ఈ విధంగా అసత్యాలతో కూడిన విధంగా, దారుణంగా వ్రాయడం చాలా అన్యాయం. నా రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం 5 లక్షల మంది క్రీడాకారులను ఈ రాష్ట్రంలో తయారుచేస్తోందని చెప్పారు. ప్రతి సంవత్సరం అంటే 7 X 5=35 లక్షల మందిని ఈ రాష్ట్ర ప్రభుత్వం తయారుచేస్తోందని చెబుతున్నారు. సానియా మీర్జా, క్రికెటర్ అజారుదీన్ మొదలైన వారిని లెక్కలో తీసుకున్నారా? చూపించమనండి. 1 సంవత్సరానికి 50,000 మందిని తయారుచేసారా, 5,000 మందిని అయినా తయారుచేసారా, కనీసం 500 మంది క్రీడాకారులను అయినా తయారుచేసామని చూపించమనండి. వారు చూపిస్తే దానికి నేను కట్టుబడి ఉంటాను.

శ్రీ డి. నాగేందర్ ః అధ్యక్షా, చిన్న క్లారిఫికేషన్. వారు అసత్యాలు మాట్లాడుతూ ఉంటే, మేము ప్రేక్షక పాత్ర వహించాలా? రాజేంద్రప్రసాద్‌గారు రెండు విషయాలు చెప్పారు. ఆ రెండు విషయాలు నేను క్లారిఫై చేయదలచాను. వారు సభను తప్పుదోవ పట్టించడం సరైనది కాదు. అసత్యాలు చెప్పరాదు.

శ్రీ దాడి వీరభద్రరావుః మంత్రులు మధ్యలో ఇంటర్‌ఫేర్ కావచ్చు, కానీ ఇంటరప్ట్ చేయరాదు. సభను జరగకుండా చేస్తే ఎలా? మంచి శోభ వచ్చే విధంగా ఇంటర్‌వీన్ అయితే మేము అప్రిషియేట్ చేస్తాము.

శ్రీ డి. నాగేందర్ః అధ్యక్షా, ఇంటరప్ట్ చేయడం నా ఉద్దేశ్యం కాదు. వారు ఏమి చెబుతున్నారో అది అందరూ వింటున్నారు. దాడి వీరభద్రరావుగారు సీనియర్ సభ్యులు. మంత్రిగా కూడా పని చేసారు. రెండు విషయాల మీద నేను క్లారిఫై చేయదలచాను. కావాలంటే రికార్డులు చూడమనండి. నేను చెప్పేదానిలో అసత్యం ఉంటే అన్‌కండీషనల్‌గా అపాలజి చెబుతాను. 7 గంటల విద్యుత్ సరఫరా చేస్తున్నారు, ఏదేని గ్రామానికి

వెళ్లిచూద్దామని సభ్యులు ఇందాక అన్నారు. వారి ప్రభుత్వ హయాంలో 9 సంవత్సరాలు, ఆల్టర్నేటివ్‌గా రెండు గంటలు డబ్బులు తీసుకొని విద్యుత్‌ని ఇచ్చారు. మేము డబ్బులు తీసుకోకుండా ఆల్టర్నేటివ్‌గా 7 గంటలు ఇస్తున్నాము. ఇక రెండవ విషయం, క్రీడాకారుల విషయం. రాష్ట్రంలో ఒక క్రీడాకారుడే ముఖ్యమంత్రిగా అయ్యారు. ఆఫ్రో ఏషియన్ గేమ్స్ అయినప్పుడు ఇతర రాష్ట్రాల నుండి క్రీడాకారులను తీసుకువచ్చారు. ఆ క్రెడిట్ రావడానికి వారి ప్రభుత్వ హయాంలో ప్రయత్నం చేసారు. అది సిగ్గుచేటుకాదా? మేము క్రీడాకారులను ప్రోత్సహించడానికి ప్రయత్నం చేస్తున్నాము. వారు చెప్పిన విషయాలను క్రిటిసైజ్ చేయడం లేదు. ఒక్కసారి రికార్డులను పరిశీలించాలని కోరుతున్నాను. నేను ఆఫ్రో ఏషియన్ ఆటల సందర్భంలో అక్కడ సభ్యుడిగా వ్యవహరించాను కాబట్టి చెబుతున్నాను.

శ్రీ వై.వి.బి.రాజేంద్రప్రసాద్ః అధ్యక్షా, వాస్తవంగా ఒక గొప్ప క్రీడాకారుడిని రాష్ట్ర ముఖ్యమంత్రిగా మనం పెట్టుకోవడం జరిగింది. అది క్రీడా రంగానికే గర్వ కారణం. వారు బాగా క్రీడాకారులని అంటే వీరంతా ముఖ్యమంత్రినే ఆడిస్తున్నారు. వారితో ఆడుకొంటున్నారు. నేను ఎవరినీ విమర్శించడం లేదు. ప్రతిపక్ష

(అంతరాయం )

సభ్యుడిగా ఉంటూ నన్ను పొగడమంటారా? కిరణ్‌కుమార్‌గారిని పొగుదామంటే వారి వెనకున్న జూపూడి అన్న ఒప్పుకోరు, వరంగల్ సోదరీమణి ఒప్పుకోరు. కాబట్టి నాన్ కాంట్రావర్షియల్‌గా ఉండే రోశయ్యగారిని పొగడమంటే పొగడుతాను. ఆయన చాలా అనుభవజ్ఞులు. ఒడ్డూ,పొడుగూ ఉంటారు. చొక్కా తీసివేస్తే మహాత్మాగాంధిలాగా, సూటు వేసుకుంటే ఒబామాలాగా వారి పర్సినాలిటీ ఉంటుంది. మొత్తం బట్టలు తీసివేస్తే యోగి వేమనలాగా ఉంటారు. వారు అంత తత్త్వం తెలిసిన వ్యక్తి.

( కాంగ్రెస్ పార్టీ నుండి తీవ్ర అభ్యంతరాలు)

శ్రీఎన్. కిరణ్‌కుమార్ రెడ్డి (పీలేరు) ః అధ్యక్షా, ఇది బాగా లేదు. వారు మాట్లాడిన పదాలను విత్‌డ్రా చేసుకోవాలి. ఒక సీనియర్ సభ్యుల గురించి ఆ విధంగా మాట్లాడడం తప్పు. సబ్జెక్ట్ గురించి మాట్లాడమనండి. వారు ఏమైనా పొగిడితే బాగుంటుంది, అందులో ఏమీ లేదు. రోశయ్యగారు అన్ని పొగడ్తలకు అర్హులు. కానీ సర్‌క్యాస్టిక్‌గా మాట్లాడడం మంచిది కాదు. ఒక సీనియర్ సభ్యులను, గౌరవించదగిన వ్యక్తికి సంబంధించి అలా మాట్లాడడం మంచిది కాదని నా రిక్వెస్ట్.

MR. CHAIRMAN: It has not gone on record. I have expunged the same from records.

శ్రీ వై.వి.బి. రాజేంద్రప్రసాద్ః నేను కావాలని అనలేదు. దురుద్దేశంతో అనలేదు. యోగి వేమన అంతటి గొప్ప వ్యక్తి ఆయన అని వారితో పోల్చాను. ఎవరిని కించపరచాలని కాదు. ఆ విధంగా అనుకొంటే ఆ మాటలను విత్‌డ్రా చేసుకుంటున్నాను. వారంటే నాకు గౌరవం ఉంది. వారు గొప్ప వ్యక్తి.

MR. CHAIRMAN: He has already withdrawn those words.

శ్రీ వై.వి.బి. రాజేంద్రప్రసాద్ః ఆయన అంటే మాకు గౌరవం ఉంది. ఇక సాగునీటి రంగం గురించి మాట్లాడతాను. ఈ సంవత్సరంలో 22.94 లక్షల ఎకరాలకు నూతనంగా సాగునీటిని

1.30PM

ఇప్పటివరకు ఇచ్చామని చెప్పారు. అలాగే 3లక్షల87వేల ఎకరాలను స్థిరీకరణ చేశామని గవర్నర్‌గారు అన్నారు. ఇదే గవర్నర్ గారు 15.2.2010న ప్రసంగిస్తూ, 19 లక్షల96 వేల ఎకరాలకు నూతన ఆయకట్టుని సృష్టించామని అన్నారు. అలాగే, మూడు లక్షల 8వేల ఎకరాలను స్థిరీకరించామని అన్నారు. అంటే, కేవలం ఒక్క సంవత్సర కాలంలో మూడు లక్షల ఎకరాలను స్థిరీకరించామని చెపుతున్నారు. గత సంవత్సర కాలంగా రాష్ట్ర ప్రభుత్వం పరిస్థితులు బాగా లేవని, పనులు ఆగిపోయాయని కాంట్రాక్టర్లు సంబంధిత మంత్రి గారి దగ్గరకు వచ్చి మొరపెట్టుకొన్నారు. పనులు ఆగిపోతే, ఈ సంవత్సర కాలంలో మూడు లక్షల ఎకరాలకు కొత్తగా పనులు ఎక్కడ ఇచ్చారు? ఆ వివరాలను స్పష్టం చేయాల్సిందిగా కోరుతున్నాను. ఏ జిల్లాలో, ఏ గ్రామంలో, ఏ మండలంలో నూతనంగా ఇచ్చారో చూపించమనండి అధ్యక్షా. ఎక్కడ స్థిరీకరించారో చెప్పమనండి. గవర్నర్ గారు 26.1.2010న మాట్లాడుతూ, 17లక్షల74వేల ఎకరాలకు నూతన ఆయకట్టుని సృష్టించామని అన్నారు. అదే గవర్నర్ గారు 15.2.2010న అంటే 20 రోజులకే 2లక్షల22వేలకు నూతన ఆయకట్టుని పెంచామని అన్నారు. రోశయ్య గారు ముఖ్యమంత్రి గా ఉన్నప్పుడు, 22.5.2010న మాట్లాడుతూ, కేవలం ఐదు రోజుల్లోనే 19లక్షల26వేలకు నూతన ఆయకట్టు సృష్టించామని చెప్పారు. అంటే, కేవలం ఐదు రోజుల్లో 70 వేల ఎకరాలను తగ్గిం చేశారు. ఒక బాధ్యాతాయుతమైన శాసనసభను, శాసన మండలిని ఉద్దేశిస్తూ, గవర్నర్‌గారు మాట్లాడుతుంటే, ఈ రాష్ట్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వాధికారులు ఇంత అడ్డదిడ్డంగా, అడ్డగోలుగా లక్షలాది ఎకరాలకు సాగునీరు ఇచ్చామని ఒకసారి, ఇవ్వలేదని మరోసారి, స్థిరీకరించామని ఒక సారి, స్థిరీకరించలేదని మరోసారి హెచ్చుతగ్గులు చూపిస్తూ చెప్పారంటే, ఇంతకంటే దారుణం, అన్యాయం మరొకటి ఉండదు. బాధ్యతాయుతమైన ప్రజా ప్రభుత్వానికి సారధ్యం వహిస్తున్న మంత్రులు, ముఖ్యమంత్రి బాధ్యతగా సరైన సమాచారాన్ని సభ్యులకు తెలియజేయాలి. ఇదేదో బహిరంగ సభల్లో చెప్పినట్లు కాదు. ఉభయ సభల్లో అథెంటిక్‌గా వాస్తవాలను తెలియజేయాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందని తెలియజేస్తున్నాను. స్టాటిస్టికల్ అబ్‌స్ట్రాక్ట్ 2009లో ఇచ్చిన పేజీ నెం. 164 ప్రకారం 2000-01కి సాగునీటి విస్తీర్ణం 16లక్షల49వేల387లుగా ఉందని చెప్పారు. 2008-09కి 16,69,447 హెక్టార్స్‌కి ఇచ్చామని అన్నారు. అంటే, 20వేల హెక్టార్స్ పెరిగినట్లు చూపించారు. అంటే 50 వేల ఎకరాలు. అంటే మీరిచ్చిన మరో గవర్నమెంట్ రికార్డ్‌లో 164 పేజీలో స్టాటిస్టికల్ అబ్‌స్ట్రాక్ట్ 2009లో చాలా స్పష్టంగా ఈ పది సంవత్సరాల్లో కేవలం 50 వేల ఎకరాలకే సాగునీరు అందించారని మరో ప్రక్క చెపుతున్నారు. 20వేల హెక్టార్స్ అంటే 50 వేల ఎకరాలకు, రూ.50వేల కోట్లను 'జలయజ్ఞం' కార్యక్రమం ద్వారా ఖర్చు చేసి, ఒక్కో ఎకరానికి ఒక కోటి రూపాయలు చెల్లించి, మీరు 50 వేల ఎకరాలను సాగులోకి తీసుకు వచ్చారా అని ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నాను. జలయజ్ఞంలో ఇటువంటివి చాలా ఉన్నాయి. వాటి జోలికి మీరు వెళ్లలేదు. ఎంత ఖర్చు చేశారో కూడా గవర్నర్‌గారి ప్రసంగంలో చెప్పలేదు. కాబట్టి నేనూ ఆ విషయాల్లోకి వెళ్లడం లేదు. 'దీపం' పథకం ప్రారంభం నుండి 36లక్షల29వేల కనెక్షన్స్ ఇచ్చినట్లు చెప్పారు. మీరు అధికారంలోకి వచ్చిన తరువాత ఎన్ని కనెక్షన్స్ ఇచ్చారు? మా తెలుగుదేశం ప్రభుత్వం నారా చంద్రబాబునాయుడు గారి ఆధ్వర్యంలో ఇచ్చిన కనెక్షన్స్‌ని కూడా మీ ఖాతాలో వేసుకొని చెపితే ఎట్లా ? ఈ రకంగా చేయడం చాలా అన్యాయంగా ఉంది.

గవర్నర్‌గారి ప్రసంగంలో మరో చోట ఈ విధంగా ఉంనది. 'పిల్లలను జాతీయ సంపద' గా భావించి, మారుమూల ప్రాంతాల్లో కూడా పిల్లల నివాసాలకు అత్యంత సమీపంలో వారికి నాణ్యమైన విద్యను అందించడానికి సమర్ధవంతంగా నా ప్రభుత్వం కృషి చేస్తోందని చెప్పారు. మరి ఎన్ని స్కూల్స్ మూసేశారో మా సహచర సభ్యులు మోహన్‌రెడ్డి గారే చెప్పాలి. ఈ ఒక్క సంవత్సరంలోనే పది వేల స్కూళ్లను మూసేశారు. మరి,

మీరు మూరు మూల ప్రాంతాల్లో పిల్లల నివాసాల దగ్గర పాఠశాలలను పెడతామని ఎట్లా చెపుతారు? నూతనంగా ఉపాధ్యాయులను రిక్రూట్ చేసే డి.ఎస్.సి. ఏమైంది?

ఫీజ్ రీఇంబర్స్‌మెంట్ కార్యక్రమం నేడు అత్యంత ఇబ్బందికరంగా ఉంది. మీరు ఫీజ్ రీ ఇంబర్స్‌మెంట్ పై చర్చకు అనుమతి ఇచ్చారు. కాబట్టి, నేను ఆ విషయంలోకి ఇప్పుడు వెళ్లను. ఈ రాష్ట్ర ప్రభుత్వం దగ్గర డబ్బు లేదని ముఖ్యమంత్రిగారు, మంత్రులు రోజువారీ చర్చల సందర్భంగా చెప్పుకొంటున్నారు. తలలు తాకట్టు పెడతామని అంటున్నారు. మంత్రులు తలలు తాకట్టు పెట్టడం లేదు. మీరు ఎస్.సి. ఎస్.టి. బి.సి. హాస్టళ్లను తాకట్టు పెడుతున్నారు. మీ తలలు తాకట్టు పెడతామని చెప్పి, బడుగు, బలహీన వర్గాల వారి పిల్లల తలలను తాకట్టు పెట్టడం న్యాయమా? మీ దగ్గర నిధులు లేకపోతే 'రచ్చబండ' కార్యక్రమానికి రూ.2500 కోట్లు ఎక్కడ నుండి తీసుకువచ్చి ఖర్చు పెట్టారు?

(అంతరాయం)

ఈ రోజున ప్రజలను బిచ్చగాళ్ల క్రింద లెక్కకట్టి వారికి పెన్షన్స్, రెషన్ కార్డులు, పావలా వడ్డీ అవీ, ఇవీ ఇచ్చేకన్నా పిల్లల్ని చదివించండి.

(అంతరాయం)

శ్రీ బూదాటి రాధాకృష్ణయ్య : పెన్షన్స్ తీసుకొనేవారు బిచ్చగాళ్లా? అలా మాట్లాడడం సరికాదు.

(అంతరాయం)

శ్రీ వై.వి.బి. రాజేంద్రప్రసాద్: పిల్లలు వారి కాళ్లపై వారు నిలబడితే, ఈ సమాజానికి, ఈ రాష్ట్రానికి, ఈ దేశానికి ఉపయోగకరంగా ఉంటుంది. తలలు తాకట్టు పెడతామని చెప్పారు. ఈ విషయంలో మీరు చెప్పండి.

(అంతరాయం)

ఫీజ్ రీఇంబర్స్‌మెంట్ విషయంలో ప్రభుత్వానికి ఏమి కంపల్షన్స్ ఉన్నాయో, వారికి ఏమి ఇబ్బందులు ఉన్నాయో మాకు తెలియదు. ముఖ్యమంత్రి గార్కి ఒక చిన్న సలహా చెపుతాను. ఒక్క ఎమ్.ఆర్. ఏమ్.జి.ఎఫ్‌లలోనే మీరు కఠిన చర్యలు తీసుకోండి, ఎమ్.ఆర్. కంపెనీ నుండి వారు దోచేసిన పది వేల కోట్ల రూపాయలను వెనక్కు రప్పించండి. ఈ విషయంలో మీ మంత్రి డి.ఎల్. రవీంద్రారెడ్డి గారు, మంత్రి శంకర్రావు గారు చాలా గట్టిగా ఉన్నారు. ముఖ్యమంత్రి గారూ, మీరు కూడా గట్టిగా ఉండి, ఆ పదివేల కోట్ల రూపాయలను వెనక్కు తెప్పించి, రాష్ట్ర ఖజానాకు జమ చేయిస్తే, ఈ రాష్ట్రంలో ఉన్న 25లక్షల మంది ఎస్.సి., ఎస్.టి., బడుగు, బలహీన వర్గాలకు చెందినటువంటి పేద పిల్లలకు నాలుగు సంవత్సరాలపాటు ఎటువంటి ఇబ్బంది లేకుండా చదువు చెప్పించవచ్చు. ముఖ్యమంత్రి గారు ఈ విషయంలో సీరియస్‌గా ఆలోచించి పరిశీలించాలని కోరుతున్నాను. ఇన్ని అసత్యాలు, ఇన్ని అభూతకల్పనలతో ఇవన్నీ గవర్నర్‌గారి ప్రసంగంలోపెట్టే సరికి పెద్ద మనిషి, ఆయన మనస్సు ఎంత బాధపడి ఉంటుందో. ఈ ప్రభుత్వం 'నాతో ఇన్ని విధాలా అబద్దాలు అడిస్తారా?' అని అనుకొని ఉంటారు. పాప

పరిహారార్థం ఆయన ఆ రాత్రి ఉపవాసం కూడా ఉండి ఉంటారని అనుకొంటున్నాను. ఎందుకంటే, గవర్నర్ గారు మాట్లాడితే సాంక్టిటీ ఉంటుంది. కాబట్టి, గవర్నర్‌గారిని ఆరకంగా పెద్ద మనిషిని చేయాలని తెలియజేస్తున్నాను. గవర్నర్‌గారు గత సంవత్సరం ప్రస్తావించిన ముఖ్యమైన అంశాలను ఈ సంవత్సరం అసలు ప్రస్తావించలేదు. మచ్చుకు కొన్ని మీ దృష్టికి తెస్తాను. 'ప్రాణహిత-చేవెళ్ల, పోలవరం, కాంతనపల్లి, దుమ్ముగూడెం సాగునీటి ప్రాజెక్టులను జాతీయ ప్రాజెక్టులుగా చేపట్టాలన్న రాష్ట్ర ప్రభుత్వ అభ్యర్థనను కేంద్ర ప్రభుత్వం చురుగ్గా పరిశీలిస్తుందన్న విషయం సభ్యులకు ఆనందాన్ని కలిస్తుందని భావిస్తున్నాను. కనీసం రెండు ప్రాజెక్టులకు సంబంధించి త్వరలో నిర్ణయాన్ని ప్రకటించడం జరుగుతుందని' చెప్పారు. అవి ఏమైనాయి? ఈనాటి ప్రసంగంలో వాటి గురించి ఎక్కడా ప్రస్తావించలేదు. పోలవరం జాతీయ ప్రాజెక్టుగా చేస్తామన్నారు. అది ఏమైంది. దీని గురించి రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు మర్చే పోయిందని అడుగుతున్నాను. అలాగే అత్యంత ముఖ్యమైంది 'ప్రతి ఒక్కరి కన్నీటిని తుడిచివేయాలని కంకణం కట్టుకున్న అత్యంత అరుదైన రాజకీయ నాయకుడిగా, పేదలపాలిట పెన్నిధిగా అవతరించిన, అత్యంత ప్రజాదరణ పొందిన, శక్తివంతమైన మన నాయకులలో ఒకరైన డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి గారి అకాల మరణంతో మరొక భారీ విషాద సంఘటనను మనం ఎదుర్కోవలసి వచ్చింది. ఆయన తన అయిదు సంవత్సరాల పదవీ కాలంలో అధిక స్థూల రాష్ట్ర దేశీయ ఉత్పత్తిలో వృద్ధి రేట్లను సాధించడం ద్వారా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఆర్థిక సమృద్ధి అత్యధిక స్థాయిలకు చేరుకోగలిగేలా కృషి చేశారు. అన్ని ప్రాంతాలకూ ఆర్థికాభివృద్ధి ఫలాలు సమపాళ్లలో అందేలా చూడడమే ఆయన సాధించిన ఘన విజయం. ఇందుకోసం రాష్ట్రంలో అనేకానేక సంక్షేమ కార్యక్రమాలను సంతృప్తికరంగా అమలు పరచేందుకు కృషి చేశారు. వ్యవసాయంలోనూ తత్సంబంధిత కార్యకలపాలలో దివంగత డా. రాజశేఖరరెడ్డి గారు అందించిన అసాధారణ సేవలు నిరుపమానమైనవి. ఆయన చేసిన అవిరళమైన, అలుపెరుగని కృషి అత్యధిక ప్రయోజనకరమైన ఫలితాలను ఇచ్చింది. ఆయన అందించిన ఇతోధిక సేవలకు రాష్ట్ర ప్రజలు ఎంతో కృతజ్ఞతతో ఉండి, ఆయన నెన్నటికీ మరువలేరు. ఎన్ని అవాంతరాలు వచ్చినప్పటికీ, కీ.శే. డా. రాజశేఖరరెడ్డి గారు చేపట్టిన అన్ని సంక్షేమ కార్యక్రమాలను కొనసాగించడానికే నా ప్రభుత్వం కట్టుబడి ఉంది' అని చెప్పారు. హమ్మ.. ఇది అధ్యక్షా, రెండు పేజీలు రాజశేఖరరెడ్డి గారి గురించి ఆయన దేవుడు అని చెప్పుకోడానికి , వారి నాయకుడు... నాకు దాహం కూడా వేస్తోంది. కాసిని మంచినీళ్లు ఇవ్వు నాయనా. ఎంతో దారుణంగా.....

(అంతరాయం)

చెపుతున్నానండి. మీరు వ్రాసిందే చెపుతుంటే.

1.40 p.m

అధ్యక్షా, ఇంత ఘనంగా ఇంత గొప్పగా చెప్పుకున్న వై.ఎస్.రాజశేఖరరెడ్డిగారి గురించి, ఇంకా అనేక పేజీలలో అనేకం చెప్పాం. పాపం వీళ్లు విని తట్టుకోలేకపోతున్నట్లున్నారు.

ఛైర్మన్ : గవర్నర్ ప్రసంగం ముందు పెట్టారు. లోపల పేజీలు రాసుకొని చెబుతున్నాడు.

శ్రీ వై.వి.బాబు రాజేంద్రప్రసాద్ : లేదు సార్, ఇవన్నీ ఉన్నాయి. గత సంవత్సరానిదే తెప్పించి చూడండి. ఇన్ని పేజీలు చెబితే, మరి ఈ సంవత్సరం గవర్నర్‌గారి ప్రసంగంలో పాపం మీ వై.ఎస్ గారిని ఎక్కడా తలచుకోలేదేంటండీ? మీరు ఆయన అడుగు జాడల్లో ... చివరిలో చెప్పారు కీర్తి శేషులు

డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డిగారి నాయకత్వంలో గత అయిదు సంవత్సరాలలో చేపట్టిన అన్ని సంక్షేమ కార్యక్రమాలను కొనసాగించడానికే నా ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు. అంటే ప్రభుత్వం ఆయన యొక్క పథకాలకి ఆయన యొక్క ఆదర్శాలకు కట్టుబడి లేదా! మరి ఎందుకు మీరు దీనిలో ప్రస్తావించలేదు? అంటే మంత్రులు డి.ఎల్ రవీంద్రారెడ్డిగారో, శంకరరావుగారో చెప్పినట్లు, అది అవినీతి ప్రభుత్వం, అక్రమాలకు పాల్పడ్డారు కాబట్టి, వాటిని, ఆ వారసత్వాన్ని మేం కొనసాగించడం లేదని చెప్పి, మీ ప్రభుత్వం ఒప్పుకుంటోందా! ఏ విషయాన్ని స్పష్టంగా ముఖ్యమంత్రిగారు వారి యొక్క రిప్లైలో తెలియజేస్తే బాగుంటుందని తెలియజేస్తూ, అదేవిధంగా జలయజ్ఞం పైన రూ.41 వేల కోట్ల మొత్తాన్ని ఖర్చుపెట్టడం జరిగిందని గత సంవత్సరం 19 పేజీల్లో చెప్పారు. ఈ సంవత్సరానికి వచ్చే సరికి ఎన్ని వేల కోట్లు ఖర్చు పెట్టింది ఎక్కడా మెన్షన్ చేయలేదు. అంటే పాపం, వాస్తవాలు ముఖ్యమంత్రిగారికి, మంత్రులకు కూడా తెలిసినట్లుగా ఉంది. జలయజ్ఞం ధనయజ్ఞం అయిపోయింది, అవినీతిమయమైపోయింది. ఇక దాని గురించి ఎందుకు మనం చెప్పుకొని అల్లరవడమని వాళ్లు కూడా దాని గురించి ఎక్కడా ప్రస్తావించినట్లు లేరు. అందుకని దాని జోలికి నేను వెళ్లడం లేదు.

( అంతరాయం )

మీకేమి ఇబ్బంది పెట్టడం లేదు, కంగారు పడవద్దు చీఫ్ విప్‌గారూ. అదేవిధంగా పాత ఉపన్యాసంలో 33వ పేజీకి వస్తే, గనులు, భూగర్భశాఖ నిఘా యంత్రాంగాన్ని పటిష్టపరచడం ద్వారా దాదాపు రూ.5 వేల కోట్ల పెట్టుబడితో ఖనిజ ప్రాజెక్టులను ప్రారంభించడం ద్వారా గనుల త్రవ్వకం క్రిందకు ఖనిజ .. అని చెప్పి దాని గురించి చాలా.. ఒక పేజీ అంతా వివరించారు. ఇందులోకి వచ్చేసరికి ఎక్కడ దాని గురించి మెన్షన్ చేయలేదు. అంటే ఉన్నవన్నీ త్రవ్వేసుకొని వెళ్లిపోయారు. ఇక ఖనిజ సంపద గురించి మాట్లాడటానికి ఏమి మిగలలేదు.

Dr. J. Geetha Reddy (zaheerabad) ః Chairman Garu, one clarification Sir, This discussion is on this Budget Session or we are talking about previous Budget Session. మీరు క్లారిఫికేషన్ ఇవ్వండి సార్. Why he is going on talking about the previous Budget. అట్లా అయిదు సంవత్సరాల బడ్జెట్‌ను తీసుకురావచ్చు. This year's Governor's address His Excellency Sri E.S.L. Narshiman ప్రీవియస్ గవర్నర్ గురించి, ప్రీవియస్ గవర్నర్స్ అడ్రస్ గురించి మాట్లాడుతున్నామా! అలా మనం ప్రతి సంవత్సరం మాట్లాడినట్లు అయిదు సంవత్సరాల గురించి మీరు మాట్లాడవచ్చు.

శ్రీ వై.వి.బాబు రాజేంద్రప్రసాద్ ః మంత్రిగారూ.. కృతజ్ఞతలండీ. అంటే నేను గత ఏడు సంవత్సరాలుగా కాంగ్రెస్ ప్రభుత్వమే నడుస్తుందనుకున్నాను. పోనీ కనీసం గత రెండు సంవత్సరాలుగా, ఈ అయిదు సంవత్సరాల టర్మ్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం, కాంగ్రెస్ అధిష్టానం, కాంగ్రెస్ మంత్రులు వీళ్లే కొనసాగుతున్నారనుకొంటున్నాం. గత సంవత్సరం ఈ ఉపన్యాసం ఇచ్చేసరికి వేరే పార్టీ ఏమైనా అధికారంలో ఉందేమో నాకర్థం కాలేదు. అంటే మీరు నాయకుడ్ని మార్చుకున్నారు, విధానాలు మార్చుకున్నారుగానీ, అదే ప్రభుత్వం, అదే గవర్నర్, అదే విధానం, ఒక గవర్నమెంటు అనేది ఒక కంటిన్యువస్ ప్రోసెస్ అనుకొంటున్నాం తప్పితే, మీరు సంవత్సరం సంవత్సరానికి ఇలా మారిపోతారు, మార్చేసుకుంటామంటే, అందువలననే వెనకాల మావాళ్లు ఆ రకంగా గొడవ చేసేది. అదేవిధంగా, 35వ పేజీలో శాట్యురేషన్ విధానం పై మొదటి మూడు సంవత్సరాలలో త్రాగునీటి ప్రాజెక్టులు, అంతర్గత రోడ్లు, డ్రైనేజీలు, విద్యుదీకరణ, పారిశుధ్య కార్యక్రమాలను ఇందిరమ్మ పథకం ద్వారా పూర్తి చేసేందుకు ప్రత్యేక శ్రద్ధ వహించడమవుతుందని అన్నారు. ఈ యొక్క

సంవత్సర కాలంలో మీరు ఈ అంశాలలో ఏమి చేశారనేది ఒక్కసారి ఆత్మ విమర్శ చేసుకోవాలి. ఇదే కాదు అధ్యక్షా, పంచాయితీరాజ్ గురించి కూడా ఎక్కడా ఇందులో గవర్నర్‌గారు పేర్కొనడం జరగలేదు. అదే పట్టణాభివృద్ధి గురించి, ఫ్లై-ఓవర్ల గురించి వీటన్నింటి గురించి మూడు నాలుగు పేజీలు సవివరంగా వివరించారు. ఈ రాష్ట్రంలోగానీ, ఈ దేశంలోగానీ, 78 శాతం భూభాగానికి, 72 శాతం గ్రామీణ ప్రజానీకానికి ప్రాతినిధ్యం వహిస్తున్న పంచాయితీరాజ్ సంస్థల గురించి ఇంత విస్మరిస్తే ఎట్లా అధ్యక్షా.

మన మంత్రులుగానీ, ఎమ్మెల్యేలుగానీ, ఎమ్మెల్సీలుగానీ, చివరికి ముఖ్యమంత్రిగారు కూడా గ్రామం నుంచే వచ్చారు. మన పల్లెల్ని మన గ్రామాలను, మన గ్రామీణాభివృద్ధిని విస్మరిస్తే ఎట్లా అని సవినయంగా మీకు మనవిచేస్తూ, అందుకనే శ్రీ దేవులపల్లి కృష్ణశాస్త్రిగారు చెప్పడం జరిగింది. పల్లె-తల్లి వంటిది, పట్టణం-ప్రేయసి వంటిదని చెప్పాడు. కనుక కన్న తల్లిలాంటి మన జన్మభూమిని, మన గ్రామాలను, మన పల్లెలను మరచిపోవడం చాలా అన్యాయం ముఖ్యమంత్రిగారు దీనిని జాగ్రత్తగా పరిశీలించి ఆలోచించి నిర్ణయం తీసుకోవాల్సిందిగా కోరుతున్నాను. ఈ రకంగా ప్రభుత్వ ప్రాధాన్యాలు మారిపోయాయి. అనేక అర్ధసత్యాలతో, అసత్యాలతో కూడుకొని ఉంది కాబట్టే, గతంలో గవర్నర్‌గారు మాట్లాడుతూ మహాత్మాగాంధీగారి కొటేషన్ ఒకటి చెప్పారు. నేను మీకొక హితోపదేశం చేస్తున్నాను. మీకు సందేహాస్పదంగా ఉన్నప్పుడు లేదా మీ అంతరాత్మ మీతో అతిగా స్పందించినప్పుడు ఈ క్రింది నిదర్శనాన్ని అన్వయించుకోండి. మీరు చేసేటువంటి కార్యక్రమాలు ఆకలితో ఉన్న, ఆధ్యాత్మిక లేమితో ఉన్న లక్షలాది మందికి స్వరాజ్యం చేకూర్చడానికి అది దారి తీస్తుందా? అని మిమ్మల్ని మీరు ప్రశ్నించుకోండి.

అవును మీ సందేహాలు మటుమాయమైనట్లు మీరు స్వయంగా తెలుసుకుంటారని చెప్పి గతంలో గవర్నర్‌గారు చెప్పినవన్నీ ఈ సంవత్సరంలో చెప్పలేదు. అవన్నీ కూడా, దాటవేసేశారని నేను అనుకుంటున్నాను. అదేవిధంగా, ఈరోజున పంచాయితీరాజ్ సంస్థల గురించి ఏ మాత్రం టచ్ చేయకపోగా, ఈరోజున రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 21,808 గ్రామ పంచాయితీల యొక్క నిధుల వినియోగం పైన ఫ్రీజింగ్ పెట్టడం జరిగింది. అలాగే 11 వందల మండల పరిషత్తుల పైన, 22 జిల్లా పరిషత్తుల నిధుల పైన ఫ్రీజింగ్ పెట్టారు. గతంలో 115 మున్సిపాలిటీల మీద కూడా ఫ్రీజింగ్ పెట్టారు. అదేమంటే, రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందుల్లో ఉందంటున్నారు. ఒప్పుకుంటున్నాం, మాకు కూడా అర్థమవుతుంది. మీరు చెట్టుకి ఆకాశానికి నిచ్చెన వేసి ఎగబాకారు. ఏదో గొప్పల కోసం పోయి, ఏవో గొప్ప అంకెల గారడీ చేశారు. ఈ రోజున ఇబ్బందులు పడుతున్నారు. మీ ఇబ్బందులను మీరు పడండి. మీకు ఆర్థిక ఇబ్బందులుంటే, మీ రాష్ట్ర ప్రభుత్వ సొంత నిధుల పైన ఫ్రీజింగ్ పెట్టుకోండి. గ్రామ పంచాయితీలు, మండల పరిషత్తులు, జిల్లా పరిషత్తుల సొంత నిధుల పైన ఫ్రీజింగ్ విధించే అధికారం ఈ రాష్ట్ర ప్రభుత్వానికి ఎక్కడ ఉందని నేను సూటిగా ప్రశ్నిస్తున్నాను. పోనీ ఫ్రీజింగ్ పెట్టారు. మీ ఇబ్బందుల్లో మేం కూడా స్థానిక ప్రభుత్వాలుగా పాల్గొంటాం. కానీ, వారం, పది రోజులు, పదిహేను రోజుల్లో, నెల రోజుల్లో పెట్టాలి. ఖచ్చితంగా గత 18 నెలలుగా ఈ యొక్క ఫ్రీజింగు కొనసాగుతోంది. దీని వలన గ్రామాలలో గ్రామీణాభివృద్ధి కుంటుపడిపోయింది. గ్రామీణ ప్రజలకు కావాల్సిన మౌలికమైన ప్రాథమిక సౌకర్యాలైన త్రాగునీరు, రోడ్లు, డ్రైనేజీ, శానిటేషన్, లైటింగు వంటివి కల్పించలేక సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, జెడ్‌పీటీసీలు ప్రజలతో నిందలు పడుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వమేమో ఆ ఫ్రీజింగును అధికార పూర్వకంగా, లిఖితపూర్వకంగా ఇవ్వలేదు, ఫైనాన్స్ మినిస్టర్ గారిని అడగండి. ఓరల్‌గా నోటిమాటతో చెప్పి, అన్యాయంగా, అక్రమంగా, ఆ యొక్క పంచాయితీరాజ్ సంస్థల యొక్క నిధుల్ని ఆపివేయడం జరిగింది.

దయచేసి వెంటనే, ఆ ఫ్రీజింగును ఎత్తివేయాల్సిందిగా ముఖ్యమంత్రిగారు కూడా ఇక్కడ ఉన్నారు, వెంటనే దీని పైన నిర్ణయం తీసుకోవాల్సిందిగా కోరుతున్నాను.

అదేవిధంగా, విద్యుత్ ఛార్జీల గురించి కూడా గతంలో డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డిగారు హామీనిచ్చారు. అంతకు ముందు ఎన్.టీ.రామారావుగారు ముఖ్యమంత్రిగా ఉండగా గ్రామ పంచాయితీలు కట్టుకోలేవని ఉచిత విద్యుత్ని వీధి దీపాలకు అదేవిధంగా త్రాగునీటి పథకాలకు ఇచ్చారు. ఈరోజున గ్రామాలకు వచ్చి బిల్లులు చెల్లించమని విద్యుత్ అధికారులు ప్రజల పైన పడుతున్నారు. అక్కడ మేం కట్టమని చెబుతున్నారు. దీని వలన చాలా ఇబ్బందులు పడుతున్నారు. చూడమని కోరుతున్నాను.

అదేవిధంగా, త్వరలోనే పంచాయితీలకు, మండల పరిషత్తులకు, జిల్లా పరిషత్తులకు ఎన్నికలు రాబోతున్నాయి. ఈరోజున 50 శాతం మహిళలకి రిజరేషన్లు ఇస్తామని మొన్న రచ్చబండ కార్యక్రమంలో ప్రతి ఒక్కచోట కూడా ముఖ్యమంత్రిగారు చెప్పడం జరిగింది. అధ్యక్షా, ఈ 50 శాతం రిజరేషన్ల పైన ఈ సెషన్లోనే బిల్లు పెడుతున్నారా లేదా? అసలు ఆ ఆలోచన ఉందా లేదా? ఉంటే వెంటనే పెట్టాలి. లేకపోతే మొన్న ఈ మధ్యన బీసీ రిజర్వేషన్ల సాకు చూపెట్టి, ఏ రకంగా మున్సిపాలిటీ ఎన్నికలను ఎగ్గొటారో, అలాగే ఈరోజున ఈ మహిళా రిజర్వేషన్ల సాకు చూపెట్టి, ఈ యొక్క గ్రామ పంచాయితీలకు కూడా ఎన్నికలు జరిపేటటువంటి అవకాశం కనబడటం లేదు కాబట్టి, రాష్ట్ర ప్రభుత్వం ఈ విషయంలో నిజంగా స్థానిక సంస్థల స్వపరిపాలన, మహాత్మాగాంధీగారు చెప్పినటువంటి గ్రామ స్వరాజ్యాన్ని మీరు అమలు చేయదలిస్తే.. ఎందుకంటే నేను పెద్దపెద్ద అంశాలకు వెళ్లడం లేదు. రాజీవ్గాంధీగారు చేసిన 73, 74 రాజ్యాంగ సవరణ చట్టంలోని ఆర్టికల్ 243లోని 11వ షెడ్యూల్డులో పేర్కొన్న 29 అంశాల్ని మీరు బదిలీ చేస్తారా? విధులు, అధికారాలు, ఫండ్స్ ఇస్తారా? అని నేను మిమ్మల్ని అడగడం లేదు. అంత పెద్దపెద్దవి అడగటం లేదు. కనీసం ఎన్నికలు పెడతారా లేదా? ఆ ఉద్దేశం ఆ ఆలోచన మీకు ఉందా లేదా? ఎన్నికలు పెడితే, ఈ సెషన్లోనే, ఇప్పుడే మహిళా బిల్లును 50 పర్సెంటు రిజర్వేషన్రస ఏర్పాటు చేసి, వెంటనే ఎలక్షన్ ప్రాసెస్ మొదలుపెట్టి, గ్రామ పంచాయితీలతోబాటుగా మున్సిపాలిటీలకు కూడా ఎన్నికలు జరపవలసిందిగా కోరుతున్నాను.

ఛైర్మన్ ః కంక్లూడ్ చేయండి.

శ్రీ వై.వి.బాబు రాజేంద్రప్రసాద్ ః అదేవిధంగా, అధ్యక్షా, చెరకుకి రూ.60 కొనుగోలు పన్నుపై రాష్ట్ర ప్రభుత్వం మినహాయింపుని తిరిగి ఇచ్చింది. ఇది ఎప్పటినుంచో ఇస్తున్నారు. మరలా రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్నందుకు సంతోషం. నేను అడిగేది మరొకటి ఉంది అధ్యక్షా.

మ.1.50

అదే విధంగా, మహారాష్ట్ర ప్రభుత్వం చెరకు రైతుకు టన్నుకు రూ.2500లు గత సీజనులో ఇచ్చింది. ఈ సీజనులో రూ.3000ల వరకు ఇస్తుంది. కాని, మన రాష్ట్రంలో ఉన్న చెరకు రైతుల దుస్థితి ఏమిటి? ఈ రోజు చెరకు రైతులకు కృష్ణా జిల్లాలో రూ.1900లను, విశాఖ పట్టణం జిల్లాలో రూ.1500లు, తెలంగాణలోని మెదక్ వంటి జిల్లాలలో రూ.2000లు ఇస్తున్నారు. ఈ వివక్షత ఏమిటని ముఖ్యమంత్రి గారిని, సంబంధిత శాఖా మంత్రులను ఎన్నిసార్లు అడిగినా హైకోర్టులో కేసు ఉందంటారు. భారతదేశ సర్వసత్తాక రాజ్యాంగం క్రింద

పరిపాలించబడుతున్నటువంటి మన దేశంలో, మహారాష్ట్రలోని చెరకు రైతులు ఒక రకంగా ఎందుకు ఎంజాయ్ చేయాలి? అదే ఆంధ్రప్రదేశ్‌లోని చెరకు రైతులు ఎందుకు ఇబ్బంది పడాలి? గత ఐదారు సంవత్సరాలుగా కోర్టులో కేసులుంటే అదే అడ్డు చెబుతున్నారు. ఆ కేసులను ఎత్తి వేయించలేనటువంటి అసమర్థతతో, చేతకాని తనంతో రాష్ట్ర ప్రభుత్వం ఉందా అని అడుగుతున్నాను. అత్యధికంగా వ్యవసాయంపై ఆధారపడేటటువంటి చెరకు రైతులపైన, చెరకు మద్దతు ధర పైన, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులపైన రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఆలోచించాలని కోరుతున్నాను.

అదే విధంగా, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అని కూడా పేరు మార్చారు. ఈ పథకం అమలులో చాలా అవినీతి ఆరోపణలు వచ్చాయి. ఈ పథకం అమలుపై చాలా గొప్ప విషయాలు చెప్పారు. ఈ పథకం అమలు విషయంపై మంత్రులపై అవినీతి ఆరోపణలు వస్తే, కమీషన్లు వేశారు. విచారణ జరిపించారు. ఆ నివేదికలలోని సారాంశం ఏమిటి? దానిపైన ఈ రాష్ట్ర ప్రభుత్వం ఏమి చెబుతుందో తెలియజేయవలసిందిగా కోరుతున్నాను.

చివరిగా, "నా ప్రభుత్వం పారదర్శకతతో, చిత్త శుద్ధితో, నిజాయితీతో, జవాబుదారీ తనానికి కట్టుబడి ఉందని, నా ప్రభుత్వం పేద ప్రజలకు అండగా ఉంటుందని" గవర్నరు గారి ప్రసంగంలో చివరిలో గవర్నరు గారు పేర్కొనడం జరిగింది. అంత నిజాయితీతో, పారదర్శకతతో, చిత్తశుద్ధితో, అకౌంటబిలిటీతో ఉన్నటువంటి ఈ ప్రభుత్వంలో బాధ్యతాయుతమైన మంత్రులు రాష్ట్రంలో గత ప్రభుత్వంలో అధికారంలో ఉన్నటువంటి రాజ్యాంగేతర శక్తులు, రాజ్యాంగ శక్తులు దోచేసినవి వందల, వేల కోట్ల రూపాయలు అని ఆరోపణ చేస్తూ, మీడియా ముందుకు వెళ్లడమే కాకుండా, హైకోర్టుకు, సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తికి లేఖలు వ్రాస్తున్నారు. ఇంత చిత్తశుద్ధితో, అకౌంటబిలిటీతో ఉన్న ప్రభుత్వమైతే సంబంధిత వ్యక్తులపై మీరే చర్యలు తీసుకొని ఉండవచ్చు కదా. ఆ అధికారం, హక్కు మీకు లేదా? అంటే సంబంధిత వ్యక్తులను మీరేమీ చేయలేరా? సాక్షాత్తు మీ ప్రభుత్వంలోని మీ మంత్రులే మా ప్రభుత్వం ఏమి చేయలేదు, మా ముఖ్యమంత్రి గారు ఏమీ చేయలేదు కాబట్టి, రాష్ట్రంలో ఉన్న సామాన్య ప్రజలు వెళ్లే విధంగా మేము కూడా కోర్టులను ఆశ్రయిస్తామని చెప్పి బాధ్యతాయుతమైన పదవిలో ఉన్న మంత్రులే కోర్టులకు వెళ్లి గతంలోని మీ ప్రభుత్వాలమీదనే, మీ ముఖ్యమంత్రుల మీదనే, మీ మంత్రుల మీదనే, మీ రాజ్యాంగేత శక్తుల మీదనే ఆరోపణలు చేసుకొనేటటువంటి హీన, దీన స్థితికి ఈ రాష్ట్ర ప్రభుత్వం పడిపోతే గవర్నరు గారి మనస్సు ఎంత విల, విలలాడి ఉంటుందో తెలుసుకోవచ్చు.

(ప్రతిపక్ష సభ్యుల హర్షధ్వానాలు)

నా ప్రభుత్వం, నా ప్రభుత్వం అని చెప్పుకుంటూ, నా ప్రభుత్వం ఏమీ చేయలేక చిట్టచివరకు రాష్ట్ర హైకోర్టును ఆశ్రయిస్తుందా? జడ్జీలకు ఆకాశరామన్న లేఖలు వ్రాస్తున్నారా? పిటీషన్ల మీద పిటీషన్లు పెడుతున్నారా? అని చెప్పి ఆ గవర్నరు గారి మనస్సు ఎంత బాధ పడి ఉంటుందో అనే విషయాన్ని మీ దృష్టికి తీసుకువస్తున్నాను.

MR. CHAIRMAN: Now, the House is adjourned to meet again on Tuesday, i.e. on 22-02-2011 at 10.00 a.m.

(Then the House adjourned at 1.53 p.m.)